www.jagritiweekly.com

సంపుటి : 77 సంచిక : 44 పుటలు : 52

జాగృతి

కలి 5127-శ్రీ విశ్వావసు భాద్రపద శుద్ధ విదియ

వెల : ₹20/-

25-31 ఆగస్ట్ 2025

మన చరిత్రకు మంచి రోజులు

एन सी ई आर टी
NCERT

జాగృతి చందాను చెల్లించడానికి పక్కనున్న క్యు.ఆర్.కోడ్‌ను మీ మొబైల్‌తో స్కాన్ చేయండి. లేదా http://payit.cc/S18970 అని బ్రౌజర్‌లో టైప్ చేయండి.

భారతీయ సాహితీ ద్రష్ట
భండారు సదాశివరావు స్మారక
కథల పోటీ

జాగృతి వారపత్రిక దీపావళి ప్రత్యేక సంచిక కోసం ప్రఖ్యాత సాహితీవేత్త స్వర్గీయ భండారు సదాశివరావు స్మారక 'కథల పోటీ - 2025' నిర్వహిస్తున్నాం. రచయితలకు ఆహ్వానం..

ప్రథమ బహుమతి : రూ. 12000/-
ద్వితీయ బహుమతి : రూ. 7000/-
తృతీయ బహుమతి : రూ. 5000/-

నిబంధనలు :

1. సమకాలీనం, చారిత్రకం, సైన్స్ ఫిక్షన్ ఇతివృత్తంతో కూడిన కథలను పంపవచ్చు. భారతీయ సామాజిక జీవనమే నేపథ్యంగా ఉండాలి. సాధ్యమైనంత వరకు ఆంగ్ల పదాలను పరిహరించండి.
2. ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు ఎనిమిది కథలకు రూ.1,000 చొప్పున ప్రోత్సాహక బహుమతి, సాధారణ ప్రచురణకు స్వీకరించిన ప్రతి కథకు జాగృతి పారితోషికం ఉంటాయి.
3. కథ నిడివి 1500 పదాలకు మించరాదు. ఒక రచయిత 2 కథలకు మించి పంపరాదు.
4. కథ స్వంతమేనని, అనువాదం, అనుసరణ కాదని, బ్లాగుల్లోనూ, వెబ్ పత్రికల్లోనూ మరెక్కడా ప్రచురితం, ప్రసారం కాలేదని; పరిశీలనలో లేదని విడిగా హామీపత్రం జతచేయాలి. హామీపత్రంలో రచయిత పేరు, చిరునామా, ఇ-మెయిల్ ఐడి, ఫోన్ నంబర్ తప్పక రాయండి. కథ రాసిన పుటలలో ఎక్కడా రచయిత పేరు గానీ, ఇతర వివరాలేవి ఉండరాదు.
5. కథలను తెలుగులో అను లేదా యూనికోడ్ ఫాంట్‌లో డిటిపి చేసి jagriticompetition@gmail.com కు మెయిల్ చేయాలి.
6. పోస్టు లేదా కొరియర్ ద్వారా పంపాలనుకుంటే 'కథల పోటీ' జాగృతి వారపత్రిక, 3-4-228/4/1, జాగృతి భవన్, కాచిగూడ, హైదరాబాద్-500027 కు పంపొచ్చు. జాగృతికి కథల్ని చేర్చే బాధ్యత రచయితలదే.
7. కథల ఎంపికలో ఉత్తర, ప్రత్యుత్తరాలకు తావులేదు. సంపాదకునిదే అంతిమ నిర్ణయం.
8. దీపావళి సంచిక నుంచి ఆరంభించి, వరుసగా ఈ కథలను ప్రచురిస్తాం.

కథలు జాగృతికి చేరడానికి చివరి తేది : 10 సెప్టెంబర్, 2025


ఆ వినాయకుడి ఆశీస్సులతో ..
మీరు చేసే ప్రతీ పని విజయవంతం
కావాలని కోరుకుంటూ ..
హిందూబంధువులందరికి
వినాయక చవితి
శుభాకాంక్షలు
అర్వింద్ ధర్మపురి
(పార్లమెంట్ సభ్యులు, నిజామాబాద్)

Printed & Published by **Nagol Sreenivas Reddy** on behalf of **Jagriti Prakashan Trust** and printed at Kala Jyothi Process Pvt. Ltd, CFC 1&2, Raviryala, Maheswaram, Rangareddy - 501 359. and published at Jagriti Bhavan, 3-4-228/4/1, Lingampalli, Kachiguda, Hyderabad - 500 027.
Editor : Dr. Goparaju Narayana Rao.

సర్క్యులేషన్ వివరాలు, ఫిర్యాదులు, వ్యాపార ప్రకటనల వివరాల కోసం (ఉ॥11 నుండి సా॥ 6 గంటల మధ్య) సంప్రదించండి.

జి.తుకారాం : సర్క్యులేషన్ మేనేజర్
040-27561453 / 9959997013

సంపాదక మండలితో సంప్రదింపుల కోసం (ఉ॥11 నుండి సా॥ 6 గంటల మధ్య)

కె. దుర్గారెడ్డి : అసోసియేట్ ఎడిటర్ -
సబ్ ఎడిటర్ : - 9959991304

డిజైనర్ : చిగుళ్ల కుమార్, ఎడ్ల కృష్ణ

చందాదారులకి గమనిక

చందాలను ఎవ్వరికి వ్యక్తిగతంగా చెల్లించవద్దు. మీ దగ్గరకు వచ్చే బల్క్ మెంబర్లకు (కార్యకర్తలకు) మాత్రమే చెల్లించి రసీదు తీసుకోగలరు. లేదా కింద ఇచ్చిన అకౌంట్ ద్వారా చెల్లించగలరు.

ఫోన్ పే, గూగుల్ పే నుండి చెల్లించడానికి జాగృతి అకౌంట్ "To Bank / UPID" ఆప్షన్ వాడండి.

Link / QR Code ద్వారా మీ చందా చెల్లించినప్పుడు Remarks దగ్గర కట్టించిన కార్యకర్త పేరు ఫోన్ నెం. తప్పకుండా రాయించండి.

విడి ప్రతి రూ.20

5 సం॥ల చందా రూ.4000 సంవత్సర చందా రూ.850

బ్యాంకు ఖాతా వివరాలు

A/c Name & No. Jagriti Prakashan Trust, 920010061405325, Axis Bank, Kothapet Branch.
IFSC : UTIB0002157, PAN : AAATJ3829L

- సర్క్యులేషన్ మేనేజర్, జాగృతి

ఏ స్వతంత్ర దిన వేడుక అయినా, ఎన్నేళ్ల తరువాత జరుగుతున్నదైనా సరే, నిజమైన భారతీయుల గుండెలను ఉప్పొంగేటట్టు చేస్తుంది. ఆగస్ట్ 15 నాటి జెండా వందనమంటే-ఒక మహా పోరాటం ఫలితంగా శతాబ్దాల బానిసత్వం నుంచి విముక్తమై, స్వేచ్ఛను ప్రకటించుకున్న, సార్వభౌమత్వాన్ని సాధించుకున్న మాతృభూమిలో నీవు జన్మించావని గుర్తు చేస్తుంది. ఈ సంవత్సరం జరుపుకున్న 79వ స్వాతంత్ర్య దిన వేడుకకు ఇంకొన్ని అదనపు అలంకారాలు ఉన్నాయి. రక్షణ వ్యవస్థలో భారత్ ఇప్పుడొక అజేయశక్తి అన్న సంగతి ప్రపంచం గ్రహించక తప్పని, అంగీకరించక తప్పని ఆపరేషన్ సిందూర్ ఈ సంవత్సరమే జరిగింది. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ శతాబ్ది కూడా ఈ సంవత్సరమే.

స్వాతంత్ర్యం తరువాత దేశ నిర్మాణం చేసినది ప్రభుత్వం మాత్రమే కాదని, అధికార పగ్గాలు చేపట్టినవారివల్లే అది జరగలేదు. ఎందరో రుషితుల్యులు, శాస్త్రవేత్తలు, ఉపాధ్యాయులు, కర్షకులు, సైనికులు, వ్యక్తుల, సంస్థల వల్ల ఆ నిర్మాణం జరుగుతున్నది. ఇవాళ నేను ఒక సంగతిని సగర్వంగా చెబుతున్నాను అంటూ, ఎర్రకోట నుంచి ఆర్ఎస్ఎస్ పేరు ప్రస్తావించారు ప్రధాని నరేంద్ర మోదీ. ఇది చరిత్రలో తొలిసారే అయినా ఆర్ఎస్ఎస్‌కు సరైన సమయంలో లభించిన సముచిత గౌరవం.

సరిగ్గా వందేళ్ల క్రితం ఇక్కడ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ అనే సంస్థ ఆవిర్భవించిందని చెప్పడానికి నేనెంతో గర్విస్తున్నాను అన్నారు ప్రధాని మోదీ. వందేళ్ల ఆర్ఎస్ఎస్ ప్రస్థానం అంటే మాతృభూమికి వందేళ్ల సేవ అని, అదొక సువర్ణాధ్యాయమని కీర్తించారు. ఆర్ఎస్ఎస్ ప్రపంచంలోనే అతి పెద్ద స్వచ్ఛంద సేవా సంస్థ అని వర్ణించారు. మాతృభూమి సేవలో, వ్యక్తి నిర్మాణమే, జాతి నిర్మాణమన్న ధ్యేయంతో స్వయంసేవకులు తమ జీవితాలను జన్మభూమి సేవకు అర్పించారని, ఆర్ఎస్ఎస్ అంకిత భావానికి వందేళ్ల చరిత్ర ఉందని చెప్పారు. నూరేళ్లుగా మాతృభూమి సేవలో తరించిన స్వయంసేవకులందరిని ఎర్రకోట నుంచి తాను స్మరించుకుంటున్నానని అన్నారు. మోదీ ఆర్ఎస్ఎస్ నుంచి వచ్చినప్పటికి మాతృసంస్థ గురించి ఇంత ఘనంగా చెప్పడం ఇదే తొలిసారి.

శాలివాహన 1947 శ్రీ విశ్వావసు భాద్రపద శుద్ధ విదియ

లోపలి పేజీలలో...



6లో

ముఖపత్ర కథనం

మన చరిత్రకు మంచిరోజులు

కథ
కొండెక్కని దీపాలు
- డా. శ్రీదేవి శ్రీకాంత్

20లో

అందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు

ప్రత్యేక వ్యాసాలు
మరాఠా గడ్డపై అష్ట గణపతి క్షేత్రాలు 24లో
శ్రీ గణనాథం... 26లో

జాగృతి

సంపాదకీయం

ఈ దేశంలో మైనారిటీలను బుజ్జగింపు కోసం కొన్ని పార్టీల మధ్య తీవ్ర పోటీ కొనసాగుతూనే ఉంది. ఇది స్వాతంత్ర్యానికి, సార్వభౌమాధికారానికి కూడా సవాలే. విభజన కాలం నాటి విషాద జ్ఞాపకాలను, రక్తపాతాన్ని గుర్తు చేసుకోవడం కేరళ ప్రభుత్వానికి ఎందుకు కంటగింపుగా ఉంది? ఆ జ్ఞాపకాలు సమాజంలో సంఘర్షణ వాతావరణాన్ని పెంచుతాయని దాని వాదన. ఆగస్ట్ 14న ఆ జ్ఞాపకాలను నెమరు వేసుకోవాలనుకున్న జాతీయ భావాలు కలిగిన విద్యార్థి సంఘాలతో జాతీయతను ద్వేషించే విద్యార్థి మూకలు సంఘర్షించడాన్ని ఏమనాలి? అంటే కాంగ్రెస్, కమ్యూనిస్టులు స్వాతంత్ర్య సమర స్ఫూర్తిని అవమానిస్తున్నాయి.

ఆ ఇద్దరి సందేశాలు

అయితే వీళ్లు విమర్శిస్తున్న ఆర్ఎస్ఎస్ అధినేత స్వాతంత్ర్యం గురించి ఏమన్నారు!

స్వాతంత్ర్యం వచ్చిందని భారతీయులు తృప్తి పడిపోతే సరిపోదని, వచ్చిన స్వాతంత్ర్యాన్ని సజీవంగా ఉంచుకోవడానికి, ప్రపంచానికి సుఖసంపదలను అందించడానికి కూడా త్యాగాలు చేయవలసి ఉంటుందని సర్‌సంఘచాలక్ డాక్టర్ మోహన్‌జీ భాగవత్ అన్నారు. ఉత్కళ్ బిపన్న సాహిత్య సమితి ప్రాంగణంలో సరసంఘ చాలక్ త్రివర్ణ పతాకం ఎగురవేసి వందనం చేశారు. భారత్ ఒక ప్రత్యేక దేశమని, ప్రపంచంలో శాంతి, సుఖ సంతోషాలను నింపడమే ధ్యేయంగా ఉన్న దేశమని అన్నారు. మనం స్వాతంత్ర్యం తెచ్చుకున్నామంటే దేశంలో ప్రతి ఒక్కరికి భద్రత, శాంతి, సుఖసంతోషాలు, గౌరవం అందించడానికేనని చెప్పారు. భువనేశ్వర్‌లోని ఆర్ఎస్ఎస్ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన చెప్పిన ఈ మాటలు విశిష్టమైనవి. స్వాతంత్ర్యం తేవడానికి మన ముందు తరాల వారు ఎనలేని త్యాగాలు చేశారు. స్వాతంత్ర్య పరిరక్షణ అనేది మన మతం, మేధాశక్తితో జరగాలని అన్నారు. దానిని సజీవంగా ఉంచుకోవడానికి ఈ తరాలు త్యాగాలు చేయక తప్పదని అన్నారు. మన పూర్వికులలో మూడు తరాలవారు చేసిన త్యాగాల ఫలితమే మనం అనుభవిస్తున్న స్వాతంత్ర్యమని గుర్తు చేశారు. 2000 ఏళ్లుగా సమాధానం దొరక్క ప్రపంచం బాధపడుతున్న అనేక సమస్యలకు భారత్ పరిష్కారం చూపాలని అన్నారు. స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తినీ, ఆ యోధులను గౌరవించడం అంటే ఇది.

ప్రధాని మోదీ ఎర్రకోట ప్రసంగంలో ఆర్ఎస్ఎస్ పేరు ప్రస్తావించడం కాంగ్రెస్, కమ్యూనిస్టులు సహా చాలా పార్టీలకు రుచించడం లేదు. చిత్రం ఏమిటంటే, సీపీఎం ప్రధాన కార్యదర్శి ఎంఏ బేబీ కూడా, ప్రధాని ఎర్రకోట నుంచి ఆర్ఎస్ఎస్ పేరు ప్రస్తావించడం ద్వారా స్వాతంత్ర్య సమర యోధులని, వారు సాగించిన పోరాటాన్ని కించపరిచారని అనడం. ఆగస్ట్ 14 విభజన నాటి విషాదాల స్మరణ దినాన్ని పాటిస్తున్న వారి మీద దాడులకు దిగిన కేరళ సీపీఎం దాష్టీకం ఈయనకు తెలియదు కాబోలు. నెహ్రూ కుటుంబంతోనే స్వాతంత్ర్యం వచ్చేసిందన్న నమ్మకంతో ఉండే కాంగ్రెస్ ప్రతినిధి కూడా, వలస వ్యతిరేక పోరాటంతో సంబంధం లేని ఆర్ఎస్ఎస్ అంటూ నోరు పారేసుకోవడం వికృతం కాదా! ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్న మాణిక్యం టాగూర్, జైరామ్ రమేశ్ వంటి వారికి లోక్‌సభ విపక్ష నేత రాహుల్, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అసలు ఎర్రకోట వేదుకల వైపే చూడలేదన్న సంగతి తెలియదు కాబోలు. ఇంకా ఎంఐఎం నేత అసదుద్దీన్ ఒవైసీ వంటివారూ ఇలాగే వాగినా ఆ మాటలకు విలువేం లేదు. స్వరాజ్యం గురించి ఒక మంచి మాట చెప్పాలంటే గుండెలలో దేశభక్తి ఉండాలి. దేశంలో దానిని లేకుండా చేద్దామనుకుంటున్న వారే మోదీ మాటలను తప్పుపడుతున్నారు. ★

38లో

కథ

మతిమరుపు మనిషి

- శరత్ చంద్ర



అమ్మా... కనలేవా? (తెలంగాణ) - 14
రాష్ట్రంలో ఉగ్రవాద పంజా.. ఆందోళనలో ప్రజ (ఆంధ్రప్రదేశ్) - 16
ఓటర్లందరి మీద 'దొంగ' ముద్ర వేయకండి! (జాతీయం) - 18
పారిశుద్ధ్యమే పరమావధిగా అమర్‌నాథ్ యాత్ర (పర్యావరణం) - 23
తాత్వి'కత'ల కామేశ్వరి (మహిళ) - 28
సవర భాషకు లిపిని అందించిన.. (గళమెత్తిన గతం) - 30
వీధికుక్కలపై జంతు ప్రేమికుల అతిచేష్టలు! (చర్చ) - 32
భారతగడ్డపై మరోసారి కామన్వెల్త్ గేమ్స్.. (క్రీడ) - 43
వారఫలాలు - 48
సినిమా రంగానికి కష్టకాలం! (సినిమా) - 50

చరిత్ర రచన ఒక చరిత్రకారుడితో ముగిసిపోదు. ఒక తరంతో ఆగిపోదు. అదొక నిరంతర ప్రక్రియ. సర్వం రాజకీయ మయం చేసిన ఒక యాభయ్ ఏళ్ల స్వతంత్ర భారత పాలన భారతీయ చరిత్రను అపవిత్రం చేసిందంటే అతిశయోక్తి కాదు. బ్రిటిష్ ఇండియా వలస పాలకులు భారత దేశ చరిత్రకు చేసిన ద్రోహానికి ఇది అదనం, కొనసాగింపు. ఆ యాభయ్ ఏళ్ల పాలనలోని రాజకీయ బలహీనతలే అదనుగా సెక్యులరిజం పేరుతో, ఉదారవాదం పేరుతో హిందూ పాలకుల చరిత్రను తీవ్రంగా అవమానించారు. బానిస వంశీకుల పాలన, మొగల్ పాలన వివాదాలకు అతీతం కాదు.

మన చరిత్రకు

భారతీయులకు చరిత్ర పట్ల స్పృహ తక్కువ అన్నారు నోబెల్ సాహిత్య బహుమతి గ్రహీత వీఎస్ నయీపాల్. ఆయన సదుద్దేశంతోనే అన్నారు. దీనికి పౌరుషం తెచ్చుకోనక్కరలేదు. వెంటనే తెచ్చుకో వలసింది చరిత్ర పట్ల స్పృహ మాత్రమే. 1206లో భారతదేశంలో ఢిల్లీ సుల్తానేట్ పాలన ఆరంభమైంది. 1526లో మొగల్ వంశ స్థాపకుడు బాబర్ వచ్చే వరకు సాగింది. ప్రథమ స్వాతంత్ర్య సమరం వరకు, అంటే-1857 వరకు, మొగలులు పాలించారు. ఇంత సుదీర్ఘ పాలనలో హిందువుల నుంచి ఒక్క చెప్పుకోదగిన ప్రతిఘటన కూడా ఎదురు కాలేదా? ఆ విదేశీయుల పాలన మీద ఏవో కొన్ని ప్రతిఘటనలు జరిగినా అవేవీ లెక్కించదగినవి కాదన్న తీరులోనే చరిత్ర రచన కనిపిస్తుంది. మొగలులు భారతీయులకు నాగరికత నేర్పారని చెబుతారు కొందరు. కానీ మొగలు చక్రవర్తుల డైరీలు, వారి ఆస్థాన కవుల రచనలు, విదేశీయుల కథనాలు ఇందుకు విరుద్ధంగా ఉన్నాయి. వాళ్లలో అత్యధికులు భారతదేశాన్ని దోపిడీకి మాత్రమే ఉపయోగించుకున్నారు. ఆ యుగపు పాలకుల మతోన్మాదం, వారి చేతులలో కూలిన వేలాది గుడులు, హిందూ సమాజాన్ని సామూహికంగా అవమానించిన తీరు ఎక్కడా ప్రస్తావనకు రాదు. పైగా ఔరంగజేబు మతోన్మాదాన్ని దాచి పెట్టడానికి కాశీ విశ్వేశ్వరుడి ఆలయంపై దాడిపై జుగుప్సాకరమైన కథనాలు వండి వార్చారు. బహమనీ సుల్తానులు విజయనగర రాజ్యాన్ని ధ్వంసం చేస్తే దానిని శైవ, వైష్ణవ వర్గాల ఘర్షణగా చిత్రించే ప్రయత్నం కూడా అలాంటిదే.

చరిత్ర రచనలో రాజకీయ కుట్ర

ఢిల్లీ చుట్టూ తిరిగే చరిత్రకు పెద్ద పీట వేయడం, దక్షిణాదిన కాకతీయ, విజయనగర వంటి సామ్రాజ్యాలు వెలిసినా వాటికి సరైన స్థానం కల్పించక పోవడం చరిత్ర రచనలో ఒక పథకం ప్రకారం జరిగిన కుట్ర. భారత స్వతంత్ర సమరం ఘనతను కొన్ని కుటుంబాలకి పరిమితం చేయడం, గిరిజన పోరాటాలు, రైతాంగ పోరాటాలు, ఈశాన్య భారతంలో జరిగిన పోరాటాలు ఇవేమీ చరిత్ర పుటలకి చేరకపోవడం కూడా ఒక దుష్ట ఆలోచనతో జరిగినదే. ఇక్కడ జరిగిన శాస్త్ర సాంకేతిక సంపదను పుక్కిటి పురాణాలుగా తేల్చేశారు. చరిత్ర చదివితే రేపటి పౌరులకు దేశం పట్ల గౌరవం ఏర్పడాలి. అంతేకాని, నిరాశ కలగరాదు. అలాంటి నిరాశకు భావి భారతపౌరులను దూరంగా ఉంచడానికే ఇప్పుడు ఎన్‌సీఈఆర్‌టీ పాఠ్య పుస్తకాలలో మార్పుల ద్వారా ప్రారంభించింది.

చరిత్ర రచనలో సత్యనిష్ఠ అవసరం. దిగుమతి చేసుకున్న సిద్ధాంతాలకు అనుగుణంగా ఉండే చరిత్రను, పారిశ్రామిక విప్లవం తరువాత వర్గ సంఘర్షణకు దారి తీస్తాయనుకున్న పరిస్థితులను శతాబ్దాల నాటి చరిత్రలో చొప్పించే వికృత చర్య స్వేచ్ఛగా జరిగింది. అలాగే మార్క్సిస్టు దృక్పథం



ఆ చరిత్రరచనలో మరుగుపరచిన నిజాలు ఉన్నాయి. కాంగ్రెస్ హయాంలో, విశ్వవిద్యాలయాలలో వామపక్ష వాదాన్ని నమ్మే, నమ్ముతున్నట్టు కనిపించే ఆచార్యులు అంతా కలసి వాస్తవాలను కప్పిపుచ్చారు. ఇప్పటికీ అదే ప్రయత్నంలో ఉన్నారు. కేరళను పాలిస్తున్న సీపీఎం ఈ ఆగస్ట్ 12న ఇచ్చిన ఆదేశాలు అందుకు తిరుగులేని సాక్ష్యం. దేశ విభజన నాటి ఘోరాలను జ్ఞాపకం చేసే ప్రయత్నం చేయవద్దని నిస్సిగ్గుగానే ఆదేశాలు ఇచ్చింది. ప్రపంచ చరిత్రలోనే అతి దారుణమైన, రక్తసిక్తమైన విభజన విషాదాన్ని గుర్తు చేసుకోవడం సీపీఎంకు రుచించడం లేదు. దాదాపు రెండు కోట్ల మంది విభజన విషాదాన్ని అనుభవించారు. మాటలకందని హింసాకాండ జరిగింది. 20 లక్షల మంది అమాయకులు బలైపోయారు. ఇప్పటికీ విభజన విషాదానికి సంబంధించిన లెక్కలే లేవు. పరిహారం మాటే లేదు. ఇక ఆ అభాగ్యులకు ఒక నివాళి ఘటించే అవకాశం ఎక్కడిది? ఆఖరికి కేంద్రంలోని ఎన్‌డీఏ ప్రభుత్వం రూపొందించిన ఆధునిక విద్యా విధానం-2020 ప్రకారం ఇప్పుడు చరిత్రలో వక్రీకరణలను తొలగించే ప్రయత్నం మొదలయింది. ఇందుకు నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రిసెర్చ్ అండ్ ట్రెయినింగ్ (ఎన్‌సీఈఆర్‌టీ) నడుం కట్టింది.

మంచిరోజులు

కలిగిన సూత్రాలతో రాసినదైనా అదే నిజమైన చరిత్ర అని, జాతీయభావాలు కలిగిన చరిత్ర కాబట్టి మిగిలినదంతా తిరోగమన భావాల చరిత్ర అని చెప్పడం చరిత్ర రచన పట్ల పెద్ద ద్రోహం. అది కూడా యథేచ్ఛగా జరిగింది. విదేశీ పాలకుల మీద తిరగబడిన వారి ఉద్యమానికి చోదక శక్తి దేశభక్తి కాక మరేమవుతుంది? ఆ చరిత్ర ఏమైందని అడిగితేనే కాషాయీకరణ ప్రయత్నమన్న ముద్ర వేస్తున్నారు. అందుకే చరిత్ర అధ్యయనంలో సమతౌల్యం అనివార్యం. ఆ పనే ఎన్‌సీఈఆర్‌టీ స్వీకరించింది. కొత్త విద్యావిధానం ఆశయం కూడా ఇదే.

చరిత్ర పుస్తకాల 'హేతుబద్ధీకరణ' కోసం ఎన్‌సీఈఆర్‌టీ ఈ ప్రక్రియ ప్రారంభించింది. ఢిల్లీ సుల్తానేట్, మొగల్ వంశీకుల చరిత్రను తగ్గించడం, కొన్ని అంశాలు పూర్తిగా తొలగించడం ఇందులో భాగమే. ఏడో తరగతి విద్యార్థులకు పరాయిపాలకుల చరిత్రను తగ్గించి, పురాతన భారతానికి చెందిన రాజవంశాల గురించి, దేశంలోని సాంస్కృతిక, ఆధ్యాత్మిక కేంద్రాల గురించి చెప్పే పాఠ్యాంశాలను చేర్చారు. ఒకే అంశాన్ని రుద్ది రుద్ది పెంచిన భారాన్ని తగ్గించి, గతానికీ, వర్తమానానికీ బంధం ఉన్న అంశాల గురించి విద్యార్థులకు పరిచయం చేయాలని నిర్ణయించారు.

ఏం తొలగించారు? ఏది మార్చారు?

ఏడో తరగతి సామాజికశాస్త్రంలో ఢిల్లీ సుల్తానేట్, మొగల్ వంశీకుల గురించిన అధ్యాయాలన్నిటిని మార్చారు. వాస్తవాలతో కొత్త రూపు ఇచ్చారు. ఢిల్లీ సుల్తానేట్ అంటే 1206లో కుతుబుద్దీన్ ఐబక్ పాలనతో మొదలై, 1526 వరకు ఉన్న విదేశీ పాలకుల గురించి. వీరంతా తుర్కిక్, అఫ్ఘాన్‌స్తాన్‌కు చెందినవారే. ఇందులో మొదటిది బానిస వంశం. రెండోది ఖిల్జీ వంశం. మూడు తుగ్లక్‌లు. నాలుగు సయ్యద్‌లు. ఐదు లోడీలు. మహమ్మద్ ఘోరీ బాగా నమ్మిన బానిస కుతుబుద్దీన్ ఐబక్. ఇంకా బాల్బన్, అల్లావుద్దీన్ ఖిల్జీ, మహమ్మద్ బిన్ తుగ్లక్, ఘియాజుద్దీన్ తుగ్లక్, సికిందర్ లోడీ వీరంతా ఢిల్లీ సుల్తానేట్‌లో ప్రముఖులు.

లోడీలలో ఆఖరి సుల్తాన్ ఇబ్రహీం లోడీని మొదటి పానిపట్టు యుద్ధం (1526)లో ఓడించిన బాబర్ మొగల్ వంశాన్ని స్థాపించాడు. బాబర్, హుమాయూన్, అక్బర్, జహంగీర్, షాజహాన్, ఔరంగజేబ్ మొదటి భాగం మొగల్ వంశ పాలనలో కనిపిస్తారు. ప్రతి ఒక్కడు హంతకుడే. ఔరంగజేబు తరువాత మొగల్ వంశంలో అంతా అనామకులే. 1857 నాటి బహదూర్ షా జఫర్ వరకు ఇలాంటి వారే.

సాంస్కృతిక వారసత్వానికి పెద్ద పీట

తొలగించిన ఈ భాగాలకు బదులు భారతీయ రాజవంశాలు మౌర్యులు,శుంగులు, శాతవాహనుల వివరాలు ఉంటాయి. ఇంకా సాంస్కృతిక వారసత్వం, ఆధ్యాత్మిక ప్రాధాన్యం కలిగిన ప్రదేశాల గురించి వివరిస్తారు. భారతదేశాన్ని పుణ్యభూమిగా ఎందుకు భావిస్తారో కూడా మార్చిన ఆ అధ్యాయాలు వివరిస్తాయి. అయితే పవిత్ర క్షేత్రాల పరిచయం అంటే కేవలం హిందూ పుణ్యక్షేత్రాల పరిచయం ఒక్కటే కాదు. హిందూధర్మానికి చెందిన స్థలాలు, క్షేత్రాలతో పాటు ఇస్లాం, క్రైస్తవం, జూడాయిజం, జొరాష్ట్రియ నిజం, బౌద్ధం, సిక్కు మతాలకు సంబంధించిన క్షేత్రాలను కూడా పరిచయం చేశారు. దీనినే పవిత్ర భౌగోళిక శాస్త్రం అంటున్నారు. ఇంకా ద్వాదశ జ్యోతిర్లింగాల గురించి ప్రస్తావించారు. చార్‌ధామ్, శక్తి పీఠాలు, పర్వతాలు, నదులు, ఆడవుల గురించి వివరాలు ఇచ్చారు. కాస్త తరచి చూస్తే భారతీయ సమాజంలోని ఏకత్వం ఏ విధంగా పరిఢవిల్లిందో ఇవన్నీ చెబుతాయని అర్థం చేసుకోవాలి. దక్షిణ, ఉత్తర భారతాల వాదన ఎంత రాజకీయ ప్రేరేపితమో కూడా అర్థం చేసుకోగలుగుతారు. పూర్వకాలం దేశంలో వర్ణం/జాతి ఏ విధమైన సుస్థిరతను సాధించిందో, తరువాత బ్రిటిష్ హయాంలో మౌఢ్యంగా మారిందో కూడా తెలియచేశారు. బ్రిటిష్ ఇండియాలో వచ్చిన మార్పులతోనే అసమానతలు ప్రబలాయని కొత్త సిలబస్ చెబుతోంది. ఆధునిక కాలానికి సంబంధించిన సాంస్కృతిక విజయాల గురించి కూడా ప్రస్తావించారు. అందులో భాగంగా 66 కోట్ల మంది స్నానమాచరించిన ప్రయాగరాజ్ మహా కుంభమేళా

గురించి కూడా పాఠం ఉంది. ఇన్ని శతాబ్దాల తరువాత, ఇన్ని దాడులు దండయాత్రల తరువాత ఇప్పటికీ భారతీయులలో ఏకాత్మత స్థిరంగా నిలిచి ఉందని ఇది రుజువు చేసింది. అలాగే ఆ సమయంలో జరిగిన తొక్కిసలాట, అందులో 30 మంది వరకు చనిపోయిన వాస్తవాన్ని కూడా దాచి పెట్టలేదు. అదొక పాఠంగా స్వీకరించారని అనిపిస్తుంది. మనమంతా ఒక జీవన విధానానికి వారసులమని ఇవన్నీ చెప్పాయి. ఆధునిక భారత ప్రభుత్వం తీసుకున్న మేక్ ఇన్ ఇండియా, బేటీ బచావో, బేటీ పడావో, అటల్ టన్నెల్ వంటివి కూడా పాఠ్యాంశాలుగా చోటు దక్కించుకున్నాయి. సామాజిక శాస్త్రాలలో కొత్తగా దృష్టి పెట్టిన విషయం, రాజ్యాంగం. మన రాజ్యాంగం మన జాతీయ పతాకం గురించి చెబుతుంది. 2004లో జాతీయ పతాకం ఎగరవేయడం అనేది ప్రాథమిక హక్కులలో చేర్చడం వంటి అంశాలను బోధించే అవకాశం ఇప్పుడు వచ్చింది. 12వ తరగతి పాఠ్య పుస్తకాలలో కూడా మొగల్ చరిత్రను తొలగించారు.

ఇండియా బియాండ్

ఎనిమిదో తరగతి సామాజిక శాస్త్రంలో టిప్పు సుల్తాన్, అతడి తండ్రి హైదరాలీల చరిత్రను తొలగించారు. నిజానికి ఇంతకాలం దక్షిణ భారతదేశంలో బ్రిటిష్ ఈస్టిండియా కంపెనీకి ఎదురైన ప్రతిఘటన



పేరుతో ఆ ఇద్దరి చరిత్రలను ఘనంగా బోధించే వారు. ఇప్పుడు తొలగించారు. దీనితో ఆంగ్లో-మైసూర్ యుద్ధాలు కూడా కనిపించవు. టిప్పును, హైదరాలీని తొలగించడం ప్రాంతీయ చరిత్రలకు అన్యాయం చేసినట్టు అవుతుందని కొందరు పార్లమెంట్‌లో కూడా అభ్యంతరాలు లేవదీశారు. అయితే తమ ప్రాంతీయ అనుబంధాలలో ఇలాంటి చరిత్రలు చేర్చుకునే అంశం రాష్ట్ర ప్రభుత్వాలకు వదిలిపెట్టారు. మొగల్ వంశీకుల గురించి వాస్తవిక చిత్రం ఎనిమిదో తరగతి పుస్తకాలలో ఇచ్చారు. అందులో ఒకటి మొగల్ వంశ స్థాపకుడు బాబర్ తన విజయాల విషయంలో అత్యంత అమానుషంగా ఉన్నాడని చెప్పడం. మధ్య ఆసియా నుంచి దురాక్రమణదారుడిగా ప్రవేశించిన బాబర్ ఉప ఖండ భౌగోళిక చిత్రపటం రూపును మార్చేశాడు. అయితే ఇది సానుకూల దృక్పథంతో జరిగినది కాదు. ఈ సంగతి చెబుతూనే అతడు నిర్దాక్షిణ్యంగా రాజ్య విస్తరణ చేశాడని చెప్పారు. ఆ క్రమంలో మొదటి పానిపట్ యుద్ధంలో విజయం, అప్పటికి ఆధునిక యుద్ధ వ్యూహాలతో గెలిచాడన్న విషయాన్ని విస్మరించలేదు. బాబర్ నామా (బాబర్ స్వీయచరిత్ర) ఆధారంగా ఈ వివరాలు ఇచ్చారు. అదే వంశానికి చెందిన అక్బర్ పాలన కూడా నిర్బంధాలతో కూడినదే నని చెప్పారు. అక్బర్ చరిత్ర అంటే, పాశవికత, అవసరం కోసం సహనం, వ్యూహాల మిశ్రమమని వ్యాఖ్యానించారు. 1568లో చిత్తోర్‌ఘడ్‌ను ఆక్రమించినప్పుడు వేలాది మందిని అతడి సైన్యం ఊచకోత కోసింది. మహిళలను, పిల్లలను బానిసలుగా తీసుకుపోయారు. ఈ విషయాలు చెబుతూనే జిజియా పన్నును రద్దు చేసిన విషయాన్ని, రాజపుత్రులను తన దర్బారులో చేర్చుకున్న సంగతిని కూడా విస్మరించలేదు. ఫతేపూర్ సిక్రి కేంద్రంగా అతడు భారత రామాయణాలను పర్షియా లోకి అనువదించే పథకం చేపట్టిన సంగతిని కూడా

'విభజన'



1947 నాటి దేశ విభజన ప్రపంచ చరిత్రలో జరిగిన విషాద ఘటనలలో ఒకటి. మానవాళి యావత్తు విస్తుపోయే నెత్తుటి కాండ ఆనాడు జరిగింది. అది ఎలా జరిగింది? ఎందుకు జరిగింది? ఈ విషయాలు ప్రతి తరం తెలుసుకోవాలి. ఎందుకంటే దేశం అనుభవిస్తున్న అనేక రాజకీయ, సామాజిక, ఆర్థిక సంక్షోభాలు దేశ విభజన ఫలితమే.ఆగస్ట్ 14న ఈ సంస్మరణ దినం జరపవలసిందిగా ప్రధాని నరేంద్ర మోదీ 2020లోనే పిలుపు నిచ్చారు. విభజన నాటి ఘోరాల సంస్మరణ దినం సందర్భంగా పాఠశాలల కోసం ఎన్‌సీఈఆర్‌టీ ఒక చిన్న సమాచార లేఖ వంటిది (మాడ్యూల్) రూపొందించింది. విభజనకు ఎవరో ఒకరే కారణం కాదని ఆ మాడ్యూల్ పేర్కొన్నది. మూడు శక్తులు విభజన వెనుక ఉన్నాయని తేల్చింది. అవి- పాకిస్తాన్‌ను కోరి సాధించుకున్న మహమ్మదలీ జిన్నా, విభజన డిమాండ్‌ను అమోదించిన భారత జాతీయ కాంగ్రెస్, ఆఖరి గవర్నర్ జనరల్ లార్డ్ మౌంట్‌బాటన్. మౌంట్‌బాటన్ ప్రధాన లక్ష్యం భారత్‌ను విభజించడమే. విభజన చట్టాన్ని అమలు చేయడమే. విభజన తరువాత కూడా భద్రతకు సంబంధించి కశ్మీర్ ఇప్పటికి సమస్య ఎందుకయింది? కశ్మీర్‌ను అడ్డం పెట్టుకుని ఇప్పటికీ కొన్ని దేశాలు భారత్ మీద ఒత్తిడి తీసుకు రావడానికి ఎలాంటి ప్రయత్నాలు చేస్తున్నాయి అన్న అంశం కూడా మాడ్యూల్ ప్రస్తావించింది.

యథా ప్రకారం ఈ మాడ్యూల్ అబద్ధాల పుట్ట కాబట్టి దానిని వెంటనే దగ్ధం చేయమని కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి పవన్ ఖెరా చిందులు వేశాడు.

1940 నాటి ముస్లిం లీగ్ లాహోర్ సమావేశాలలో ఆమోదించిన తీర్మానం గురించి ఈ మాడ్యూల్ గుర్తు చేసి చాలా విషయాల మీద ఉదారవాదులకు, సెక్యులరిస్టులకు కంగారు పుట్టించింది. ఈ సమావేశంలోనే జిన్నా హిందువులు వేరు, ముస్లింలు వేరు అన్న వాదనను అతి తీవ్రంగా వినిపించాడు. అంతేకాదు, ముస్లింలు అధికంగా ఉన్న ప్రాంతాలకు స్వయం ప్రతిపత్తి ఇవ్వాలని బ్రిటిష్ ఇండియాను కోరాడు. అయితే పాకిస్తాన్‌ను కోరిన జిన్నా అంటూ వార్తాపత్రికలు రాశాయి. దీని గురించి జిన్నాను అడిగితే ఒక్కటే అన్నాడు– అదంతా హిందూ పత్రికలు రాసుకున్నది అని.హిందువులు, ముస్లింలు వేర్వేరు ప్రపంచాలకు చెందిన వారు. వారి తత్వం వేరు. వారి సామాజిక ఆచారాలు వేరు. వారి సాహిత్యం వేరు అని లాహోర్ సభలో జిన్నా ద్విజాతి

వెల్లడించారు. ఇక ఔరంగజేబ్ సైనిక దాడులతో పాటు, అతడి కాలంలోని మత అసహనం గురించి కూడా వివరించారు. అక్బర్ రద్దు చేసిన జిజియాను ఇతడు మళ్లీ ప్రవేశపెట్టాడు. దర్బార్ నుంచి సంగీత నృత్యాలను నిషేధించాడు. కాశీ, మధుర ఆలయాల ధ్వంసం వంటి అంశాలను కూడా కొత్త పాఠ్యాంశాలు తెలియచేస్తాయి. ఎనిమిదో తరగతి పాఠ్య పుస్తకానికి ఎక్స్‌ప్లోరింగ్ సొసైటీ: ఇండియా బియాండ్ అని పేరు పెట్టారు.

మొత్తంగా చెప్పాలంటే 13వ శతాబ్దం నుంచి 17వ శతాబ్దం వరకు ఉన్న చరిత్రలో భారీగా మార్పులు చేశారు. ఇక్కడ మార్పులు అంటే చేర్పులు మార్పులు కూడా. ఢిల్లీ సుల్తానేట్, మొగల్ పాలన, విజయనగర సామ్రాజ్యం, సిక్కు ప్రతిఘటనల గురించి చరిత్రలో ఈ మార్పులు తీసుకువచ్చారు.

ఇలా మధ్య యుగాలనాటి కీలక చరిత్రను తొలగిస్తే ప్రధాన భాగాలను తొలగించినట్టేనని విమర్శకుల ఆరోపణ. భారతీయ వాస్తు, శిల్ప కళల మీద, సాహిత్యం, చిత్రలేఖనం మీద ముస్లిం ప్రభావం చాలా చాలా ఉందని వాదిస్తున్నారు. నిజానికి మూడేళ్ల క్రితమే చరిత్ర పుస్తకాల నుంచి సుల్తానేట్, మొగలుల భజన తప్పించే ప్రక్రియ మొదలయింది. అంటే 2020 ప్రాంతంలో దీనిని ప్రారంభించారు. 2025కు దీనిని పూర్తి చేశారు.

హిందూ సమాజ వైఫల్యం

ఢిల్లీ సుల్తానేట్, తరువాతి మొగల్ పాలకులు ఇద్దరూ ముస్లింలే. ముస్లిం పాలకులలో మతోన్మాదం సహజ లక్షణం కూడా. వాళ్ల దండయాత్రలు, తరువాత పాలన మత సూత్రాల ప్రాతిపదికగా ఉన్నవే. తరువాత ఆంగ్లేయుల పాలన వచ్చింది. వీళ్ల ప్రధాన ఉద్దేశం రత్నగర్భ అన్న ఘనత కలిగిన ఈ దేశాన్ని పీల్చి పిప్పి చేయడం. ఈ ఇద్దరి విదేశీ పాలకుల ధ్యేయం తమ తమ మతాలను రుద్దడం కూడా. ఇంత జరుగుతుంటే ఇంత పెద్ద భారతీయ సమాజం ఏం చేసింది? పాలకులు ఏం చేశారు? అన్న ప్రశ్న వేసేవారు చాలామందే ఉన్నారు. ప్రారబ్ధం అదే. ఆ వైఫల్యం ఒక చేదు నిజం. హిందువుల అనైక్యత, లోపించిన దూరదృష్టి, వ్యక్తులుగా చాలా మంది ఉన్నతులే అయినా, సామాజిక దృష్టి అడుగంటి పోవడం వంటి మహా తప్పిదాలు ఒక మహోన్నత దేశాన్ని దాదాపు 800 సంవత్సరాలు బానిసత్వంలో ఉంచాయి. క్షమార్హం కాని ఆత్మ విస్మృతిలో భారతీయ సమాజాన్ని బంధించాయి. అందుకు శిక్ష ఈ జాతి మీద జరిగిన అత్యాచారాలను గుర్తించడానికి నిరాకరించడం, అక్షరబద్ధం చేయకుండా వదిలివేయడం మాత్రం కాదు. కానీ అంతర్జాతీయ సమాజం చేసింది అదే. 800 ఏళ్లు భారతీయ సమాజం మీద జరిగిన హత్యాకాండ, స్త్రీలను, పిల్లలను బానిసలుగా ఎత్తుకుపోవడం వంటి అకృత్యాలను చరిత్రగా నమోదు చేయడానికి, గుర్తించడానికి చాలా మంది ముందుకు రాలేదు. వలస పాలనలో భాగంగా ఉండిపోవడం, దేశ చరిత్రను ఆంగ్లేయులు రాసి పెట్టడం కూడా ఈ దేశం మీద జరిగిన మహా మారణహోమాలు, ఘోరాలు, ఘోరకలిలు ప్రపంచ ప్రజల ముందుకు రాలేదు. కానీ ఇంతటి ఊచకోతకు కారణమైన ఢిల్లీ సుల్తానేట్, మొగలులు, బ్రిటిష్ పాలన మనకు చాలా

తెరవెనుక...

సిద్ధాంతానికి ఊపిరి పోశాడు. అయితే ముస్లింలు అధికంగా ఉన్న ప్రాంతాలకు అధినివేశ ప్రతిపత్తి (డొమీనియన్ స్టాటస్) ఇవ్వాలని బ్రిటిష్ ఇండియా ప్రతిపాదించింది. ఈ ప్రతిపాదనను భారత జాతీయ కాంగ్రెస్ నిరాకరించిన సంగతిని ఎన్‌సీఈఆర్‌టీ మాడ్యూల్ గుర్తు చేసింది. ఈ మాడ్యూల్ పాఠ్య పుస్తకాలలో చేరకపోయినా, 6 నుంచి 8వ తరగతి వరకు ఒక కథనంగా, 9నుంచి 12వ తరగతికి వేరొక కథనంగా దీనిని రూపొందించారు.

విభజన గురించి సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ మాట్లాడుతూ, భారత్ రణరంగమైంది.అంతర్యుద్ధం కంటే విభజన మేలు అని చెప్పిన సంగతిని ఈ మాడ్యూల్ వెల్లడించింది. విభజనను వ్యతిరేకించిన గాంధీజీ, తాను హింసతో కాంగ్రెస్ నిర్ణయాన్ని నిరోధించలేననే అన్నారు. అంతిమంగా నెహ్రూ, పటేల్ విభజనకు అంగీకరించారు. జూన్ 14, 1947న కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం ఏర్పాటు చేసి అందులో విభజన ప్రతిపాదనను గాంధీజీ చేత ఒప్పించారని చెబుతున్నదీ మాడ్యూల్. ఇది ఎలాంటి వక్రీకరణ లేని చారిత్రక వాస్తవం. ఎన్‌సీఈఆర్‌టీ ప్రస్తావించపోయినా, రామ్ మనోహర్ లోహియా వంటి వారు తమ జ్ఞాపకాలలో ఈ అంశాన్ని ప్రస్తావించారు. ఒక దశాబ్దం క్రితమే కేంద్ర మాజీ మంత్రి జస్వంత్ సింగ్ జిన్నా జీవితం గురించి రాసిన పుస్తకం కోసం రామ్‌మనోహర్ లోహియా పుస్తకం నుంచి ఇవే అంశాలను స్వీకరించారు. దీనికి కాంగ్రెస్ పార్టీ భుజాలు తడుముకోవడం ఎందుకో అర్థం కాదు. కేరళలో సీపీఎం అసలు విభజన నాటి విషాదాన్ని గుర్తు చేసుకోవడాన్నే నిషేధించింది. గవర్నర్ ఈ మేరకు ఇచ్చిన ఆదేశాలను బేఖాతరు చేయమని కాలేజీలకు పిలుపును కూడా ఇచ్చింది. విభజన నాటి ఆ దురాగతాలను గుర్తు చేయడానికి ప్రయత్నించిన అఖిల భారతీయ విద్యార్థి సంఘం వంటి సంస్థల ప్రయత్నాలను హింసాత్మకంగా చెప్పడానికి ఎస్ఎఫ్ఐ కేరళలో ప్రయత్నించింది. విభజన నాటి ఘోరాలను స్మరించుకుని, నాటి బాధితుల కోసం ఒక నిమిషం మౌనం పాటించడం మన ధర్మం కదా అంటూ గవర్నర్ చేసిన విన్నపాన్ని ముఖ్యమంత్రి నిస్సిగ్గుగా, అమర్యాదకరంగా వీధిన పడి విమర్శించడం ఎందుకు?

విభజనకు ముందు భారతీయ జాతీయ కాంగ్రెస్‌తో పాటు, ఆఖరి గవర్నర్ జనరల్ మౌంట్‌బాటన్ చూపించిన అత్యుత్సాహం కూడా జుగుప్స కలిగిస్తుంది. నిజానికి బ్రిటిష్ పార్లమెంట్‌లో ఈ అంశం గురించి జరిగిన చర్చ మేరకు జూన్, 1948 నాటికి భారత్‌కు స్వాతంత్ర్యం ప్రకటించాలి. కానీ ఆగస్ట్ 1947కి తాము దేశం విడిచి పోతున్నామని ఆయన ప్రకటించాడు. విభజన నాటి రక్తపాతానికీ, హింసకూ సగం కారణం ఇదే. ఈ విషయాన్ని కూడా ఎన్‌సీఈఆర్‌టీ మాడ్యూల్ తూర్పార పట్టింది.

కాంగ్రెస్ పార్టీలో రాహుల్ గాంధీ ప్రదర్శిస్తున్న అజ్ఞానానికి హద్దులు ఉండడం లేదు. ఇక కింది స్థాయి నాయకులలో విజ్ఞత ఎందుకు కనిపిస్తుంది. ఇప్పటికీ చరిత్రకు మసి పూద్దామనే వీరి ఆలోచన. విభజన అనేది హిందూ మహాసభ, ముస్లిం లీగ్ షరీకైన కారణంగా సంభవించిందని పవన్ ఖెరా అత్యంత నీచమైన వివరణ ఇచ్చాడు. జూన్ 3, 1947న విభజన ప్రణాళిక లేదా మౌంట్‌బాటన్ ప్రణాళిక గురించి చర్చించడానికి అతడితో సమావేశమైనది ఎవరు? కాంగ్రెస్ నుంచి నెహ్రూ, పటేల్, జేబీ కృపలానీ (నాటి ఏఐసీసీ అధ్యక్షుడు), ముస్లిం లీగ్ నుంచి జిన్నా, లియాఖత్ అలీ ఖాన్, సర్దార్ బల్దేవ్‌సింగ్ (సిక్కుల ప్రతినిధి) పాల్గొన్నారు. ఇందులో హిందూ మహాసభ పేరేది? వీర్ సావర్కర్ లేదా శ్యామాప్రసాద్ ముఖర్జీ పేర్లేవి?

Enriched with Vitamins A,D&E
PRIYA GOLD
FORTIFIED WITH VITAMIN A&D
ప్రియా గోల్డ్
రిఫైన్డ్ సన్‌ఫ్లవర్ ఆయిల్
రిఫైండ్ రైస్ బ్రాన్ ఆయిల్
ఫిల్టర్డ్ వేరుశెనగ (పల్లీ) నూనె
కమ్మదనాల అమ్మ చేతి అద్భుతం!
A product from
SANTHOSHIMATHA GROUP OF INDUSTRIES
MOBILE : 9848160792
Website : www.priyagoldoils.com
Availabe Packs : 500ml | 1 Ltr Pouch | 1,2,3 & 5 Ltr Pet Bottle | 5Litre HDPE Jar

నేర్పిందని చెప్పేవాళ్లు ఎందరో! గుడ్డిలో మెల్ల. ఈ దేశంలో బ్రిటిష్ వాడు రైలు మార్గాలు వేశాడంటే, కారణం– సంపదను త్వరితంగా తరలించడానికే. తమ పాలనకు వ్యతిరేకంగా జరిగే తిరుగబాట్లను సత్వరం అణచివేయడానికే. ఈ విషయాల గురించి కొందరు విదేశీ చరిత్రకారులు, రచయితలు, పరిశోధకులు ఏమన్నారో చూద్దాం. అంటే ఇప్పుడు ఎన్‌సీఈఆర్‌టీ ఆయా పాఠ్యాంశాలను తొలగించడం ఎంత న్యాయమో కొంతమేరకైనా అర్థం కావడానికి వాటిని పరిశీలిద్దాం.

అర్థం చేసుకున్న చరిత్రకారులు

కొయెన్రాడ్ ఎల్స్‌ట్ అనే చరిత్రకారుడు ఏం రాశాడు? హిట్లర్ సృష్టించిన నరమేధానికి మించి భారతదేశంలో ముస్లిం 'పవిత్ర పాలకులు' హిందువులను చంపారు. హిట్లర్ నరమేధానికి బలైన వారు 60 లక్షలు. బహమనీ సుల్తానులు (1347–1528) వేలాది మంది హిందువులను చంపారని ఫెరిస్టా అనే విదేశీ యాత్రికుడు రాశాడు. బహమనీలంటే ఇస్లాం రాజ్యాలలో మూడో స్థాయిలో ఉన్న ప్రాంతీయ పాలకులు. ఇక వీరి మీది సుల్తానుల హత్యాకాండ ఎంతటిది? మహమ్మద్ ఘజనీ, ఘోరీలు, వీళ్ల సైనికాధికారులు వేలాది మంది హిందువులను చంపారని కొయెన్రాడ్ చెబుతారు. భారతదేశం మీద ముస్లిం దండయాత్రలంటే ప్రపంచ చరిత్రలోనే అత్యంత దారుణమైన రక్తపాతంతో కూడుకున్నవని ఆయన రాశారు. సాధారణ శకం 800 మొదలు, 1700 వరకు జరిగిన మతాంతీకరణలే మిలియన్‌లలో ఉంటాయని కూడా అంచనా వేశాడాయన. మిలియన్ అంటే పది లక్షలు. మతాంతరీకరణను ఎదిరించి చనిపోయినవారూ తక్కువేమీ కాదు. ఇక, ఫ్రాంకాయిస్ గాటీర్ అయితే, భారతదేశంలో ముస్లింలు చేసిన మారణహోమాన్ని పోల్చడానికి మరొక ఘటన ఏదీ ప్రపంచ చరిత్రలో లేదని వ్యాఖ్యానించారు. ఇర్ఫాన్ హుసేన్ అనే చరిత్రకారుడు ఇచ్చిన వివరాలు ఇలా ఉన్నాయి. మహమ్మద్ ఘజనీ సోమనాథ్ మీద ప్రతి ఏటా దండెత్తేవాడు. ప్రతి దండయాత్రలోను 50,000 మంది స్థానికులను చంపేవాడు. ఢిల్లీ మీద దండయాత్ర చేసినప్పుడు కేవలం గంట వ్యవధిలోనే 10,000 మంది అవిశ్వాసులను నరికామని తైమూర్ చెప్పుకున్నాడు. ముస్లిం పాలకులు భారత దేశంలో ఏం చేశారో చెప్పిడానికి ఇవి కొన్ని ఉదాహరణలు మాత్రమే.

అప్పుడు... ఇప్పుడు...

ఇప్పుడు ఎన్‌సీఈఆర్‌టీ ఈ తప్పిదాన్ని సవరించింది. బాబర్ గురించి ఇంతకు ఆ పాఠ్య పుస్తకాలలో ఏం చెప్పారు? అతడు మధ్య ఆసియా నుంచి వచ్చిన వీరుడు, విజేత. మొగల్ వంశ స్థాపకుడు. కానీ అతడు సాధారణ పౌరులను ఎంతమందిని చంపినది దాచిపెట్టారు. తాజాగా, అతడు పాశవిక మనస్తత్వం కలిగిన, దయాదాక్షిణ్యాలు లేని దురాక్రమణదారుడు అని చెబుతున్నారు. జనాన్ని భయభ్రాంతులను చేయడానికి మానవ కపాలాలను స్తూపాలుగా నిలిపేవాడు. ఇక అక్బర్ గురించి: ఇంతకు ముందు– దిగ్రేట్ అనేవారు. పరిపాలకునిగా కీర్తించారు. పరమత సహనం కలవాడని చెప్పారు. సాంస్కృతిక సమన్వయం పాటించాడని కూడా అంచనా వేశారు. దీన్ ఇ ఇలాహీ అనే కొత్త మత శాఖను కూడా స్థాపించాడని అన్నారు. జిజియాను రద్దు చేశాడన్న ఖ్యాతిని ఇచ్చారు. కొత్తగా, అక్బర్‌లో పరమత సహనం ఉన్నా, పాశవికత కూడా ఉందని చెబుతున్నారు. చిత్తోర్‌ఘడ్ హత్యాకాండ గురించి ప్రస్తావించారు. ఔరంగజేబ్‌ను మతం పట్ల విపరీతమైన అభిమానం కలవాడని మెత్తగా చెప్పారు. సామ్రాజ్యం విస్తరించాడని రాశారు. కొత్తగా మధుర, కాశీ, సోమనాథ్ ఆలయాల మీద దాడులు చేసి ధ్వంసం చేసిన వాస్తవాన్ని కూడా చేర్చారు.

చీకటియుగాల నాటి ప్రజల బాధలు చెప్పాం

ఈ విషయం గురించి మీడియా ప్రశ్నకు ఎన్‌సీఈఆర్‌టీ పాఠ్య ప్రణాళికా విభాగం (సామాజిక శాస్త్రాలు) అధిపతి మైఖేల్ డానినో వివరణ ఇలా ఉంది: భారతదేశ చరిత్ర అంతా ఆనందమయం అని, అసలు విషాదాలు లేవని చెప్పలేం. అంతా సజావుగా, సుఖసంతోషాలతో ఉందని అనలేం. చరిత్రలో గర్వించదగిన యుగాలు ఉన్నాయి. చీకటియుగాలూ ఉన్నాయి. ఈ చీకటియుగాలలో ప్రజలు బాధలు పడ్డ మాట నిజం. అందుచేత మేం



చరిత్రలోని చీకటి అధ్యాయాలను కూడా అందించాం' అన్నారు డానినో. ఇంకొక మాట కూడా ఎన్‌సీఈఆర్‌టీ చెప్పింది. గతంలో జరిగిన వాటికి ఇప్పటి తరాలను బాధ్యులను చేయరాదన్నదే దాని సారాంశం.

నిజమే, 800 సంవత్సరాలలో హిందూ సమాజం అనుభవించిన ఊచకోత పట్ల అంతర్జాతీయ సమాజం నిర్లక్ష్యం వహించింది. ప్రఖ్యాత భారతీయ చరిత్ర కారుడు ప్రొఫెసర్ కేఎస్ లాల్ ఈ ఊచకోత ఏ స్థాయిలో జరిగిందో ఒక అంచనాకు రాగలిగారు. కేవలం సాధారణ శకం 1000 మొదలు, 1525 వరకు దేశంలో ఎనిమిది కోట్ల జనాభా తగ్గిందని ఆయన చెప్పారు. ఇలాంటి మారణకాండ ప్రపంచ చరిత్రలోనే కానరాదంటారాయన. అరబ్బులు, అఫ్ఘాన్లు, తురుష్కులు, మొగలుల కాలంలో హిందువులపై ఊచకోత అంచనాలకు అందనంతగా సాగిందని చెప్పారాయన. ఆచార్య బీబీ లాల్ మొట్టమొదటిసారి అయోధ్యలో పురావస్తు తవ్వకాలు మొదలుపెట్టిన పురావస్తు చరిత్రకారుడు. అయోధ్యలోని వివాదాస్పద కట్టడం కింద హిందూ ఆలయం శిథిలాలు ఉన్నాయని ఆయన కనుగొని ముస్లిం దాడులలో మతోన్మాదం నిజమని తేల్చారు.

13 శతాబ్దం చివరిభాగంలో, 14వ శతాబ్దం ఆరంభంలో జీవించిన సూఫీ కవి ఆమీర్ ఖుస్రో రచన 'తారిఖ్ ఇ అలంగిరి' ఢిల్లీ సుల్తానేట్ నాటి రక్తపాతం గురించి చెబుతుంది. 1757లో అఫ్ఘాన్ పాలకుడు అహమ్మద్ షా అబ్దాలి దండయాత్ర గురించి కథనాలు కూడా ఉన్నాయి. ఇతడికి దురానీ


కొయెన్రాడ్ ఎల్స్‌ట్


మైఖేల్ డానినో

అనే బిరుదు కూడా ఉంది. అంటే వజ్రం. నరికి తెచ్చిన ప్రతి శత్రువు తలకు రూ 5 వంతున అబ్దాలీ సైనికులకు చెల్లించేవాడు. ప్రతి సైనికుడి గుర్రం దోచేసిన సొమ్ము మూటలతో బరువుగా వచ్చేది. అతడి గుర్రానికి ముందు బానిసలుగా చేజిక్కించుకున్న మహిళలు, చిన్నారులు ఉండేవారు. వీళ్ల తలల మీద నరికేసిన శత్రువుల తలల మూటలు ఉండేవి. వాటిని మంత్రి ముందుకు తెచ్చేవారు, సొమ్ముల కోసం. ఇక బానిసలుగా దొరికిన యువతుల గొంతులు రాత్రి వేళల్లో ఎంతగా విలపిస్తూ ఉండేవో కూడా కొందరు ముస్లిం చరిత్రకారులు, సుల్తానులు, పాదుషాలు సగర్వంగా రాశారు. నరికి తీసుకువచ్చిన తలలతో స్తంభాలు కట్టారు. ఇవి బయట పెడితేనే కదా, లేదా బయట పెట్టమంటేనే కదా విద్య కాషాయీకరణ, చరిత్ర కాషాయీకరణ అంటూ గోల చేస్తున్నారు! ఈ వైఖరి ఎంత నీచమో వాళ్లకైనా తెలుసా? ఈ చరిత్ర బయటపెడితే ఘర్షణలు వస్తాయట. మత సామరస్యం దెబ్బ తింటుందట. అంటే గతంలో ఎన్ని గాయాలు తగిలినా, అవి ఇప్పటికీ మానకున్నా అంతిమంగా హిందువులే మౌనం దాల్చాలని ఈ వాదన ఉద్దేశం కాదా? దీనికే నెగేషనిజం అని పేరు పెట్టారు పాశ్చాత్య చరిత్రకారులు. వాస్తవాలు కళ్లెదుట కనిపిస్తున్నా, కొన్ని ప్రయోజనాల కోసం వాటిని గుర్తించడానికి నిరాకరించే పాశవిక మనస్తత్వమే నెగేషనిజం అంటే. గతంలో జరిగిన దాని మీదే కాదు, మన కళ్ల ఎదుట జరుగుతున్న ముస్లిం మతోన్మాదాన్నీ మౌనంగా భరించమనే వ్యక్తులు, సంస్థలు లేకపోలేదు. దీనికి సెక్యులరిజం అని పేరు పెడుతున్నా, వాస్తవం మైనారిటీలను బుజ్జగించడం. దీనికి బలైంది చరిత్ర.

వక్రీకరణలకు విరుగుడు

సెక్యులరిజం, వామపక్ష భావజాలం ఉన్న చరిత్రకారులు రాసిన కింది తరగతి చరిత్ర పాఠ్య పుస్తకాలకు ఇప్పటికైనా ఆ బాధ విరగడైంది. సత్యనిష్ఠకు చోటు దొరికింది. రొమిలా థాపర్, బిపన్‌చంద్ర, ఇర్ఫాన్ హబీబ్ వంటివారు చరిత్రలోని మరకల పేరుతో చాలా భాగాలను మరుగుపరిచారు. ఇందులో అనుమానాలు ఉంటే, అయోధ్య తుది తీర్పులో సుప్రీంకోర్టు ధర్మాసనం జేఎన్‌యూ తరహా చరిత్ర పండితుల గురించి చేసిన వ్యాఖ్యను గమనించాలి. చరిత్ర రచనలో వచ్చిన ఈ దురాక్రమణ ధోరణిని ఖండించినవారిలో డాక్టర్ కెకె మహమ్మద్ వంటివారు కూడా ఉన్నారు. అయోధ్యను హిందువులకు సగౌరవంగా అప్పగించాలని, ఘర్షణ నివారించాలని మహమ్మద్ చేసిన విజ్ఞప్తిని కూడా వివాదాస్పదం చేశారు, జేఎన్‌యూ బృందం చరిత్ర మేధావులు. విక్రమ్ సంపత్ వంటి చరిత్రకారులు, ఆనంద్ రంగనాథన్, సాయిదీపక్ వంటి రచయితలు, ఇటీవలనే రాజ్యసభకు ఎంపికైన మీనాక్షీ జైన్ వంటివారు వాస్తవ చరిత్రను ఆవిష్కరించే ప్రయత్నం అద్భుతంగా చేస్తున్నారు.

పురాణ పురుషుడు ధన్వంతరి

వామపక్ష, ఉదారవాదులలో ఎక్కువ మంది గిరిజనోద్యమాల జోలికి మాత్రం వెళ్లలేదు. దేశం కోసం గిరిజనులు చేసిన త్యాగాలను గుర్తించకుండా, వారిని ప్రధాన స్రవంతిలో కలపడం ఎలా? అన్న ప్రశ్న ఈ ఉదారవాద చరిత్రకారులు వేసుకోలేదు. పైగా క్రైస్తవ మిషనరీలు సృష్టించిన గిరిజనులు హిందూ సమాజంలో భాగం కాదన్న వాదనలను బలపరిచే విధంగా కథనాలు తీసుకువచ్చారు. వారి ఉద్యమాల కంటే, వారి స్వేచ్ఛా కాంక్ష కంటే, ఆచార వ్యవహారాల మీద వారికి ఉన్న నిష్ఠ కంటే అసలు వారు హిందూ సమాజంలోని వారు కాదన్న విషయానికి ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చిన ఘనులు వీరు. అక్బర్‌ను తిరుగులేని చరిత్ర పురుషుడుగా నిలపడానికి భిల్, గోండ్, సంథాల్, కోచ్ వంటి గిరిజన తెగలు అతడి మీద చేసిన తిరుగుబాట్లను కూడా ఈ చరిత్రకారులు గౌరవించలేదని అనిపిస్తుంది. వీళ్లకి చరిత్రపట్ల సత్యనిష్ఠ ఉంటే గోండు రాజ్యాన్ని ఏలిన రాణి దుర్గావతి చరిత్ర కాస్తయిన ప్రాధాన్యం దొరికి ఉండేది.

వలసవాదులు వెళ్లిపోయారు. ఆ మనస్తత్వం భారతీయ మేధావులను వదిలిపోవడం లేదు. దీనికి మార్మికుడు తోడయింది. మన పూర్వకాలపు ఖగోళ శాస్త్రవేత్తలు చెప్పిన లెక్కలను ఇవాళ నాసా దాదాపు ఆమోదిస్తున్నది. పాణిని అష్టాధ్యాయి వ్యాకరణ సూత్రాలను ఇప్పటికీ ప్రపంచం ప్రామాణికంగా స్వీకరిస్తున్నది. మన పురాణ పురుషుడు ధన్వంతరి చేతిలో జలగ ఉంటుంది. ఇవాళ జలగ వైద్యానికి పాశ్చాత్య దేశాలలో పెద్ద పీట. ఇదంతా గతాన్ని కీర్తిస్తూ మైమరచిపొమ్మని చెప్పడానికి కాదు. దాని నుంచి స్ఫూర్తి పొందమని చెప్పడానికే. మన గతం మనకు గర్వకారణంగా ఉండాలి. నిజానికి గర్వ కారణమే. కానీ దానికి బానిస, వలసవాద మేఘాలు అడ్డుపడుతున్నాయి.

– జాగృతి డెస్క్

INTO YOUR LIFE, WE BRING LIGHT, WARMTH, & STRENGTH.

INTO YOUR LIFE, WE BRING SURYA ROSHNI.

Surya Roshni is the trusted companion bringing light, warmth, and care to every moment.
From purity in every sip to safe spaces, we bring innovation and reliability into your life.
Let's brighten up your world together!

Consumer Lighting | Steel & PVC Pipes | Fans | Appliances | Professional Lighting

I am SURYA | 50 YEARS OF TRUST | DURABLE PRODUCTS | ASSURED QUALITY

SURYA ROSHNI LIMITED | www.surya.co.in | surya | surya_roshni | surya.roshni | surya-roshni

Email: info@surya.in Tel.: +91-11-47108000

తెలంగాణలో అబార్షన్లు అంటే గర్భవిచ్ఛిత్తి కేసులు భారీగా పెరిగిపోతున్నాయి. దేశంలోనే రికార్డు స్థాయిలో గర్భవిచ్ఛిత్తి కేసులు ఇక్కడే నమోదవుతున్నాయి. మామూలు భాషలో చెప్పాలంటే శిశువును గర్భంలోనే చంపేస్తున్న వాళ్ల సంఖ్య మన రాష్ట్రంలో అత్యధికంగా ఉందన్నది ఒక చేదు నిజం. గడిచిన ఐదేళ్లలో చూసుకుంటే.. తెలంగాణలో అబార్షన్లు పదిరెట్లు పెరిగాయి. 2020-21తో పోల్చుకుంటే గత యేడాది 917.68 శాతం ఎక్కువగా నమోదయ్యాయి. ఈ లెక్కన చూసుకుంటే, తెలంగాణలో సగటున ప్రతి రెండు గంటలకు ఒక అబార్షన్ జరుగుతోంది. స్వయంగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన లెక్కలివి.

2020-21 నుంచి 2024-25 మధ్య కాలంలో దేశంలోని అన్ని రాష్ట్రాల్లో నమోదైన మెడికల్ టర్మినేషన్ ఆఫ్ ప్రెగ్నెన్సీ (ఎంటీపీ) వివరాలను కేంద్ర వైద్య ఆరోగ్య శాఖ పార్లమెంట్‌కు నివేదించింది. అయితే, ఇవి అధికారిక లెక్కలు మాత్రమే. కానీ రాష్ట్రంలో అనధికారిక అబార్షన్ కేంద్రాలు గల్లీ కొకటి కనిపిస్తుంది. గ్రామీణ ప్రాంతాల్లో ప్రథమ చికిత్స కేంద్రాల్లో జరిగే అబార్షన్ల సంగతి సరేసరి. ఇవన్నీ లెక్కలోకి రావు. అంటే.. అధికారిక, అనధికారిక అబార్షన్లన్నీ కలిపితే ఈ సంఖ్య మరిన్ని రెట్లు పెరుగుతుందనడంలో సందేహం ఎంతమాత్రం లేదు.

ఎంటీపీలు భారీగా పెరిగిన రాష్ట్రాల జాబితాలో తెలంగాణ దేశంలోనే మొదటిస్థానంలో ఉంది. మరో తెలుగు రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ కూడా తక్కువేమీ తినలేదు. ఎంటీపీలు భారీగా పెరిగిన రాష్ట్రాల జాబితాలో ఏపీ రెండో స్థానంలో ఉంది. అంటే.. గర్భవిచ్ఛిత్తిలో రెండు తెలుగు రాష్ట్రాలు పోటీ పడుతున్నాయన్న మాట. గడిచిన ఐదేళ్లలో తెలంగాణలో అధికారికంగా జరిగిన అబార్షన్ల సంఖ్య పదిరెట్లు పెరిగితే.. ఆంధ్రప్రదేశ్‌లో అబార్షన్లు నాలుగు రెట్లు పెరిగాయి. 917.6 శాతం పెరుగుదలతో దేశంలోనే తొలి స్థానంలో తెలంగాణ, 371 శాతం పెరుగుదలతో ఆంధ్రప్రదేశ్ రెండో స్థానంలో ఉన్నాయి. అంతేకాదు.. దక్షిణ భారతదేశానికే చెందిన మరో రెండు రాష్ట్రాలు వరుసగా మూడో స్థానం, నాలుగోస్థానంలో చేరాయి. 203శాతం అబార్షన్ల పెరుగుదల రేటుతో కేరళ మూడోస్థానంలో ఉండగా.. 156 శాతం పెరుగుదల రేటుతో కర్ణాటక నాలుగో స్థానంలో ఉంది. తెలంగాణలో 2020-21లో 1,578 ఎంటీపీలు జరగ్గా.. 2024-25 నాటికి ఆ సంఖ్య 16,059కు పెరిగింది. దేశవ్యాప్తంగా ఐదేళ్లలో ఎంటీపీల పెరుగుదలలో తెలంగాణ అగ్రభాగాన నిలిచింది. అలాగే 2020-21లో అన్ని రాష్ట్రాల్లో కలిపి 5,34,008 ఎంటీపీలు జరగ్గా.. 2024-25 నాటికి ఆ సంఖ్య 8,93,372కు చేరింది. అంటే దేశవ్యాప్తంగా గర్భస్రావాల పెరుగుదల ఐదేళ్లలో 67 శాతం పెరిగింది.

గడిచిన ఐదేళ్లలో తెలంగాణలో నమోదైన అబార్షన్ల సంఖ్య చూస్తే.. 2020-21 ఆర్థిక సంవత్సరంలో 1,578 గా ఉంది. 2021-22లో ఆ సంఖ్య 3,114గా ఉంది. 2022-23 యేడాది చూసుకుంటే.. 4,071 కాగా.. 2023-24లో వాటి సంఖ్య 12,365గా నమోదయ్యింది. ఇక గడిచిన యేడాది అంటే.. 2024-25లో తెలంగాణలో అధికారిక అబార్షన్ల సంఖ్య 16,059గా నమోదయ్యింది. ఇదే ఆంధ్రప్రదేశ్‌లో చూస్తే.. 2020-21 సంవత్సరం 2,282 ఆబార్షన్లు నమోదు కాగా, 2021-22 యేడాదిలో 9,119 ఎంటీపీలు జరిగాయి. 2022-23 సంవత్సరంలో 8,446 అబార్షన్లు, 2023-24 సంవత్సరంలో 8,949 అబార్షన్లు, గత యేడాది 2024-25లో చూస్తే.. 10,676 అబార్షన్లు నమోదయ్యాయి.

కేంద్రప్రభుత్వం చేసిన ఈ అధికారిక ప్రకటన అందరినీ నోరెళ్లబెట్టేలా చేసింది. ఫలితంగా సృష్టికి ప్రతిసృష్టి చేసే అమ్మతనం పేగుబంధాన్ని తెంచేసుకుంటోంది. భయంతో కొందరు, సంతానాన్ని భారంగా భావిస్తున్నవారు మరికొందరు, బాధ్యతా రాహిత్యంతో ఇంకొందరు, తప్పుదారిలో గర్భం దాల్చిన వాళ్లు, తమ సహజీవన భాగస్వామితో మనస్పర్థలు తలెత్తిన వాళ్లు.. గర్భంలో ఉన్న శిశువుల్ని కళ్లు తెరవక ముందే తల్లులు కడుపులోనే చిదిమేస్తున్నారు.

ఓవైపు పునరుత్పత్తి శక్తి తగ్గుతోందని అధ్యయనాల్లో తేలడమే కాదు.. ప్రత్యక్ష సాక్ష్యాలు కూడా కనిపిస్తూనే ఉన్నాయి. పిల్లలు కలగని దంపతులు, సంతానోత్పత్తి కోసం ఫెర్టిలిటీ సెంటర్ల చుట్టూ తిరుగుతుండటం.. అక్కడ కూడా అక్రమాలు చోటు చేసుకోవడం చూస్తూనే ఉన్నాం. ఈ క్రమంలో పిల్లల కోసం లక్షల రూపాయలు ధారపోస్తున్నారు చాలామంది దంపతులు. ఈ పరస్థితులే ఆందోళన కలిగిస్తున్నాయనుకుంటే మరోవైపు చాపకింద నీరులా సాగుతున్న ఈ మెడికల్ టర్మినేషన్ ఆఫ్ ప్రెగ్నెన్సీ సవాల్‌గా మారుతోంది. రెండు భిన్నధృవాల వంటి ఈ పరిణామాలు ఆధునిక, నాగరిక సమాజాన్ని వేలెత్తిచూపిస్తున్నాయి.

పై రెండు కోణాల్లో ఇప్పుడు రెండోకోణాన్ని విశ్లేషించుకుంటే, ప్రస్తుత కాలంలో చాలా మంది దంపతులు వెంటనే పిల్లలను కనాలని అనుకోవడం లేదు. ముఖ్యంగా ఉన్నత చదువులు చదివి నగరాల్లో కొలువులు చేస్తున్న దంపతులు పిల్లలపై అంతగా ఆసక్తి చూపించడం లేదు. ఇంకా చెప్పాలంటే కెరీర్‌కు ఇస్తున్న ప్రాధాన్యం సంతానానికి ఇవ్వడం లేదు. దీంతో, ఇప్పటికే దేశంలో జనాభా వృద్ధి రేటు పడిపోయింది. ఇలాంటి వాళ్లు ఒక వేళ గర్భం దాల్చినా అబార్షన్ల (ఎంటీపీ) వైపు మొగ్గు చూపుతున్నారు. మరోవైపు చూసుకుంటే రాష్ట్రంలో చాలామంది సరైన పౌష్టికాహారం అందక ఇబ్బందులు పడుతున్నారు. గ్రామీణ, ఏజెన్సీ ప్రాంతాల గర్భిణులకు సరైన ఆహారం అందడం లేదు. దీంతో వారు బిడ్డలను కనాలని కలలు కంటున్నా అబార్షన్లు అవుతున్నాయి. అంతేకాదు, తెలిసీ తెలియని వయసులో మైనర్ బాలికలు గర్భం దాల్చడం, పరువు పోతుందనే భయంతో తల్లిదండ్రులు కుల పంచాయతీలు పెట్టి గుట్టుచప్పుడు కాకుండా అబార్షన్లు చేయించడం కూడా గ్రామీణ ప్రాంతాల్లో తరచూ జరుగుతోంది.

ఇక, ప్రస్తుతం సమాజంలో పాతుకుపోయిన ఆధునిక నాగరిక వ్యవస్థలో కొత్త కొత్త ధోరణులు పెరిగిపోతున్నాయి. మెట్రో నగరాల్లో ముఖ్యంగా

అమ్మా... కనలేవా?

హైదరాబాద్‌లో కూడా సహజీవన సంస్కృతి విచ్చల విడిగా పెరిగిపోతోంది. హైదరాబాద్‌లో ఇప్పుడు కో-లివింగ్ రూమ్‌లు, కో-లివింగ్ హాస్టళ్లు అందుబాటులోకి వచ్చాయి. పెద్ద పెద్ద బోర్డులతో దర్శనమిస్తున్నాయి. ప్రధానంగా ఐటీ కంపెనీలు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో కో-లివింగ్ రూమ్‌లు, హాస్టళ్లు వెలుస్తున్నాయి. అంటే, ఏ సంబంధం లేకున్నా ఆడ, మగ ఇద్దరూ కలిసి ఒకే గదిలో సహజీవనం చేయొచ్చు. వాళ్ల అభిరుచులకు తగిన వాళ్లతో గదులు పంచుకోవచ్చు. అయితే, మన సంస్కృతికి భిన్నంగా సాగుతున్న ఈ ధోరణిలో అపశ్రుతులు, బ్రేకప్‌లే ఎక్కువగా ఉంటున్నాయి. కలిసి ఉన్నన్ని రోజులు అన్నింటినీ పంచుకుంటున్న వాళ్లు, ఏ మాత్రం మనస్పర్థలు వచ్చినా వెంటనే విడిపోవడానికి వెనుకాడటం లేదు. ఇలాంటి సందర్భాల్లో కడుపులో పెరుగుతున్న బిడ్డను తొలగించుకుంటున్నారు. లీగల్‌గా, వీలైతే ఎంటీపీ చేయించుకుంటున్నారు. ఇవన్నీ పక్కాగా లెక్కల్లో చూపడం వల్లనే అబార్షన్లు (ఎంటీపీలు) అధికంగా నమోదవుతున్నాయని వైద్యులు చెబుతున్నారు. గణాంకాల స్వరూప స్వభావాలు ఏ రూపంలో ఉన్నా, ఇవన్నీ గర్భ విచ్ఛిత్తి పట్ల భారతీయ సమాజంలో వచ్చిన నిష్పూచీ తత్వానికి నిదర్శనమే. పతనమైపోతున్న నైతిక ప్రమాణాలకు కొలబద్దగా నిలిచేవే.

గతంలో గర్భం దాల్చిన 24 వారాలకు గానీ టిఫా స్కానింగ్ చేసేవారు. ఇందులో శిశువుకు ఏ చిన్న లోపం ఉన్నా బయటపడేది. ఇప్పుడు 12-14 వారాలకే టిఫా స్కానింగ్ చేయించుకుంటున్నారు. ప్రస్తుతం అధునాతన సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి వచ్చింది. దీంతో మూడు నెలలకే శిశువు పెరుగుదల, అనారోగ్యం, అవయవ లోపాలు ఆ స్కానింగ్‌తో బయట పడుతున్నాయి. గతంలో రేడియాలజిస్టులే స్కానింగ్ చేసేవారు. ప్రస్తుతం ఫీటల్ మెడిసిన్ అందుబాటులోకి వచ్చింది. ఫీటల్ లేదంటే అనధికారిక గర్భ విచ్ఛిత్తి చేయించుకుంటున్నారు. దీంతో, అబార్షన్ల సంఖ్య విచ్చల విడిగా పెరిగిపోతోంది.

దేశంలో ముఖ్యంగా హైదరాబాద్‌లో అసాధారణ స్థాయిలో అబార్షన్ల సంఖ్య పెరగడానికి ప్రధాన కారణం రిపోర్టింగ్ వ్యవస్థలో వచ్చిన మార్పులే అని వైద్యులు, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు చెబుతున్నారు. ప్రస్తుతం ప్రతీ నెలా ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రుల్లో నమోదయ్యే మెడికల్ టర్మినేషన్ ఆఫ్ ప్రెగ్నెన్సీ (ఎంటీపీ)ల వివరాలను డీఎంహెచ్‌వోలకు పంపించాల్సి ఉంటుంది. వాటిని విధిగా హెల్త్ మేనేజ్‌మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ (హెచ్‌ఎమ్ఐఎస్)లో ఎంటర్ చేయాలి. గతంలో ఏడు వారాల్లోపు గర్భవిచ్ఛిత్తి అయ్యే వివరాలను నమోదు చేసేవారు కాదు. ఇప్పుడు ఆ వివరాలను కూడా డిజిటల్ రిపోర్ట్ చేస్తున్నారు. అలాగే శస్త్రచికిత్స ద్వారా చేసే అబార్షన్లనే గతంలో గర్భవిచ్ఛిత్తి కేసులుగా నమోదు చేసేవారు. ఇప్పుడు మాత్రం మందుల ద్వారా అబార్షన్ అయ్యే వివరాలను కూడా నమోదు చేస్తున్నారు. ప్రస్తుతం స్పెషలిస్టులు స్కానింగ్ చేసి, మూడు నెలల గర్భంలోని శిశువుల్లో లోపాలను చెప్పేస్తున్నారు. దాంతో శిశువుకు ఏ చిన్న లోపం ఉన్నా దంపతులు మెడికల్ టర్మినేషన్ ఆఫ్ ప్రెగ్నెన్సీకి మొగ్గుచూపుతున్నారు.

మరోవైపు.. ఎంటీపీ చట్టాన్ని సవరించిన తర్వాత 24 వారాల వరకు అబార్షన్ చేసే అవకాశం కలుగుతోంది. గతంలో 14 వారాల లోపు శిశువుకు మాత్రమే ఎంటీపీ చేసేవారు. ప్రస్తుతం ఆలస్యంగా వివాహాలు చేసుకునే వారి సంఖ్య పెరుగుతోంది. బీపీ, షుగర్, ఇతర అనారోగ్య సమస్యలతో గర్భం ధరించడం కూడా ఎంటీపీలకు కారణమవుతోందంటున్నారు వైద్య నిపుణులు.

మెడికల్ అన్‌ఫిట్‌తో అబార్షన్లు కావడం వేరు, ఉద్దేశపూర్వకంగా గర్భ విచ్ఛిత్తి చేయించుకోవడం వేరు. ఇక మరో వైపు చూస్తే, లెక్కల్లోకి రాకుండా వేలాది అబార్షన్లు జరుగుతున్నాయి. ఆర్ఎంపీలు సైతం అనధికారికంగా అబార్షన్లు చేస్తున్నారు. టాబ్లెట్లు ఇచ్చి అబార్షన్ అయ్యేలా చేస్తున్నారు. ఈ క్రమంలో పలువురు మహిళలు మృత్యువాత పడుతున్నారు కూడా. సమాజంపై ముఖ్యంగా మహిళల మానసిక, శారీరక ఆరోగ్య పరిస్థితులపై అబార్షన్లు తీవ్ర ప్రభావాన్ని చూపిస్తున్నాయి. అబార్షన్ల సంఖ్య పెరుగుదలపై సమాజంలో ఆందోళనలు పెరుగుతున్నాయి. దీనిపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాల్సిన బాధ్యత కచ్చితంగా ప్రభుత్వాలపై ఉంది.

ఓవైపు దక్షిణాది రాష్ట్రాల్లో జనాభాను పెంచాలని ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల్ని కోరుతున్నాయి. గతంలో కుటుంబ నియంత్రణ పాటిస్తే ఇచ్చిన ప్రయోజనాలకంటే, ఎక్కువ మంది పిల్లల్ని కంటే ఇంకా ఎక్కువ ప్రయోజనాలు కల్పిస్తామనీ హామీలు ఇస్తున్నాయి. ఈ సమయంలోనే ఇలా.. భారీగా పెరుగుతున్న అబార్షన్లు అందోళన కలిగిస్తున్నాయి. పైగా.. అబార్షన్లలో అత్యధికంగా పెరిగిన రాష్ట్రాల్లో మొదటి నాలుగు రాష్ట్రాలు దక్షిణాదిలోనే ఉండటం కూడా మరింత చర్చకు దారి తీస్తోంది.

భారతీయ సమాజం లేదా హిందూ సమాజం ఈ వికృత పరిణామంలో మరొక కోణాన్ని కూడా చూడవలసి ఉంది. ఒక వర్గం తన సంతానాన్ని విపరీతంగా పెంచుకుంటున్నది. అందులో రాజకీయ, మతోన్మాద ఉద్దేశాలు బలంగా ఉన్నాయి. అది వారే నిర్మొహమాటంగా చెబుతున్నారు. బహు భార్యాత్వంతో, ఇతోధికంగా సంతానం కంటున్నారు. ఇది తీవ్ర పరిణామాలకు దారి తీస్తుందని ఈ పిల్లల కోసం ఇంకా "ప్లాన్" చేయలేదంటూ అనాలోచిత కారణాలు చెప్పేవారు గమనించి తీరాలి. మరొకటి- మరొక 20, 25 సంవత్సరాలలో తయారు కాబోతున్న వృద్ధ భారతదేశంలో తమ తప్పిదమెంతో కూడా అంచనా వేసుకోవాలి. వాళ్లు కెరీర్ కోసం ఆరాట పడవచ్చు. కానీ అది ముమ్మాటికీ తాత్కాలికం. కానీ సంతానం అలా కాదు. అది ఒక ధర్మానికి కొనసాగింపు. ఒక జాతి నిర్మాణానికి వనరు. దయచేసి ఈ తరం దీనిని గుర్తించాలని ఆశిద్దాం.

సుజాత గోపగోని
సీనియర్ జర్నలిస్ట్, 6302164068

రాష్ట్రంలో ఉగ్రవాద పం

ఉత్తరాంధ్ర ప్రాంతం నుంచి రాయలసీమ వరకు ఉగ్రవాదుల ఉనికి బయటపడుతోంది. స్థానికంగా వివిధ వృత్తుల్లో కొనసాగుతూ గుట్టుగా ఉగ్ర కార్యకలాపాలను సాగిస్తున్నారు. పట్టుచీరలకు ప్రసిద్ధి చెందిన శ్రీసత్యసాయి జిల్లా ధర్మవరంలో ఉగ్రవాద మూలాలు బయటపడటం తీవ్ర కలకలం రేపింది. ఉగ్రవాద సంస్థలతో సంబంధాలు ఉన్నాయన్న కారణంగా పట్టణానికి చెందిన కొత్వాల్ నూర్ మహమ్మద్ (45) ని పోలీసులు అరెస్టు చేశారు. అతనిపై ఉపా చట్టం కింద కేసు నమోదు చేశారు.

నూర్ మహమ్మద్

ధర్మవరంలోని మార్కెట్ వీధిలోని బిరియానీ సెంటర్లో వంటమనిషిగా పనిచేస్తున్న కొత్వాల్ నూర్ మహమ్మద్ కుటుంబం పట్టణంలోని లోనికోటలో నివసిస్తోంది. ఇతనికి ఉగ్రవాద సంస్థలతో సంబంధాలు ఉన్నట్లు కొన్నాళ్ల కిందటే ఐబీ, ఎస్ఐఏ గుర్తించి, స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వడంతో నిఘా పెట్టారు. ఆధారాలు సేకరించి, అరెస్టు చేశారు. ఉగ్రవాద సంస్థల వాట్సాప్ గ్రూప్‌లో నూర్ మహమ్మద్ చురుకుగా ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. అతని ఇంట్లో సోదాచేసి మొబైల్‌ఫోన్, రెండు సిమ్‌కార్డులు, ఉర్దూ సాహిత్యం స్వాధీనం చేసుకున్నారు. అతడు పలు నిషేధిత ఉగ్రవాద సంస్థల వాట్సాప్ గ్రూపుల్లో ఉంటూ, ముస్లిం యువతను ఉగ్రవాదం వైపు ప్రేరేపిస్తున్నట్లు గుర్తించారు. అతనిపై క్రైమ్ నంబర్ 170/2025 కింద కేసు నమోదు చేశారు. బీఎన్ఎస్ సెక్షన్లు 152, 196, క్లాస్1, 196(2), ఉపా చట్టంలోని 13,38,39 సెక్షన్ల కింద నమోదు చేశారు. న్యాయాధికారి నిందితుడికి ఆగస్టు 29 వరకు రిమాండ్ విధించారు. పోలీసులు అతడిని భారీ బందోబస్తు మధ్య కడప సెంట్రల్ జైలుకు తీసుకెళ్లారు.

వంటమనిషి ముసుగులో

నిందితుడు కొత్వాల్ నూర్ మహమ్మద్ పాతికేళ్లుగా ధర్మవరంలోని వివిధ హోటళ్లలో వంట మనిషిగా పని చేశాడు. ప్రస్తుతం సల్మాన్ బిరియానీ సెంటర్‌లో పనిచేస్తున్నాడు. పదో తరగతి వరకూ ఉర్దూ మీడియంలో చదివాడు. చదువు మానేశాక ధర్మవరం తిరిగి వచ్చాడు. టీ స్టాల్ ప్రారంభించి, అది సాగడం లేదని మూసేశాడు. తల్లి, చెల్లెలు ఇంట్లో బీడీలు చుట్టి జీవనం సాగిస్తున్నారు. అతను పగలు వంట పనిచేస్తూనే రాత్రివేళల్లో – జైషే మహమ్మద్ లాంటి ఉగ్రవాద సంస్థలతో నత్సంబంధాలు కొనసాగించేవాడు. అలా పకడ్బందీగా ప్రణాళిక రూపొందించుకున్నాడు.

ఆరు ఉగ్రవాద సంస్థలు, 30 పాకిస్థాన్ గ్రూపుల్లో నూర్ మహమ్మద్ చురుగ్గా ఉన్నట్లు పోలీసుల విచారణలో వెలుగుచూచింది. ఇతర రాష్ట్రాలకు చెందిన వారితోనూ సంబంధాలు ఉన్నట్లు ఎన్ఐఏ, ఇంటెలిజెన్స్ బ్యూరో అధికారులు గుర్తించారు. అతనికి తాడిపత్రికి చెందిన మహిళతో వివాహేతర సంబంధం ఉన్నట్లు బయటపడటంతో అక్కడి ప్రజలు ఆందోళన చెందారు. సంబంధం కేవలం అతడి వరకేనా...ఉగ్ర కార్యకలాపాలపై ఉందా? అన్న అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

ఫోన్ ఉగ్ర గుట్టు రట్టు

కొత్వాల్ నూర్ మహమ్మద్ మొబైల్ ఫోన్, రెండు సిమ్‌కార్డులను ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపారు. మొబైల్‌తో ఎవరెవరికి కాల్ చేశారు, ఎక్కడెక్కడి నుంచి కాల్స్ వచ్చాయి, నూర్ యాక్టివ్‌గా ఉన్న ఉగ్ర గ్రూపుల అడ్మిన్లు ఎవరు, ఏమి సందేశాలు పంపారన్న అంశాలు ఫోరెన్సిక్ ల్యాబ్ నివేదికలో వెల్లడికావలసి ఉంది. ధర్మవరంలో అతనికి ఇంకా ఎవరెవరితో సంబంధాలు ఉన్నాయో వెల్లడయ్యే అవకాశాలున్నాయి.

నూర్ మహమ్మద్ పాకిస్థాన్‌కు చెందిన నిషేధిత ఉగ్రవాద వాట్సాప్ గ్రూపుల్లో చురుగ్గా ఉంటూ ఉగ్రవాద భావజాలం, దేశవ్యతిరేక ప్రచారం చేసినట్లు పోలీసుల ప్రాథమిక విచారణలో తేలింది. ఉగ్రగ్రూపులతోపాటు పాకిస్థాన్ నిషేధిత వాట్సాప్ గ్రూపుల్లో వచ్చిన సమాచారాన్ని డౌన్‌లోడ్ చేసి, ప్రచురించి ధర్మవరంతోపాటు జిల్లాలోని పలు మసీదులు, ప్రార్థనా మందిరాల వద్ద యువతకు పంచిపెట్టినట్లు పోలీసులు దర్యాప్తులో వెల్లడైంది. ఉగ్రవాద సంస్థలతో ఆర్థిక లావాదేవీలు సైతం సాగించినట్లు తెలుస్తోంది. ఇక్కడి సమాచారాన్ని ఉగ్రవాద సంస్థలకు చేరవేసేవాడని సమాచారం. ఏదైనా ఉగ్రసంస్థ పిలిస్తే శిక్షణ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నట్లు పోలీసుల విచారణలో వెల్లడైనట్లు తెలుస్తోంది. అతనికి ఉగ్రవాద గూపులతో సంబంధం ఎలా ఏర్పడింది? అందుకు ఎవరు సహకరించారు? ఉగ్రవాద గ్రూపుల నుంచి డౌన్‌లోడ్ చేసుకున్న సమాచారాన్ని ఎవరెవరికి పంపించాడు? అనే కోణాల్లో పోలీసులు లోతుగా విచారణ చేపడుతున్నారు. ఈ నేపథ్యంలో కడప సెంట్రల్ జైలులో ఉన్న నూర్‌ను కస్టడీకి తీసుకునేందుకు పోలీసులు రంగం సిద్ధం చేస్తున్నారు.

మరోవంక, ధర్మవరంలో ఎర్రగుంటకు చెందిన రియాజ్ అనే యువకుడు పాకిస్థాన్ జాతీయ జెండాతోపాటు సయ్యద్ బిలాల్ వీడియోలను వాట్సాప్ స్టేటస్ పెట్టుకోవడాన్ని నిఘావర్గాలు గుర్తించాయి. అతనినిన అదుపులోకి తీసుకుని, విచారించి వదిలిపెట్టారు. ధర్మవరంతోపాటు హిందూపురం, కదిరి ప్రాంతాల్లో ఇలాంటి వాట్సాప్ స్టేటస్‌లపై పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టారు. ఓవైపు నూర్ మమహ్మద్ ఉగ్రలింకులపై దర్యాప్తు చేస్తూనే...మరోవైపు జిల్లా వాప్తంగా ఉగ్రకదలికలపై పోలీసు యంత్రాగాన్ని అప్రమత్తం చేశారు. జిల్లాలో అనుమానం ఉన్న ప్రాంతాల్లో ప్రత్యేక బృందాలతో

నూర్ మహమ్మద్ పాకిస్థాన్‌కు చెందిన నిషేధిత ఉగ్రవాద వాట్సాప్ గ్రూపుల్లో చురుగ్గా ఉంటూ ఉగ్రవాద భావజాలం, దేశవ్యతిరేక ప్రచారం చేసినట్లు పోలీసుల ప్రాథమిక విచారణలో తేలింది. ఉగ్రగ్రూపులతోపాటు పాకిస్థాన్ నిషేధిత వాట్సాప్ గ్రూపుల్లో వచ్చిన సమాచారాన్ని డౌన్‌లోడ్ చేసి, ప్రచురించి.. మసీదులు, ప్రార్థనా మందిరాల వద్ద యువతకు పంచిపెట్టినట్లు పోలీసులు దర్యాప్తులో వెల్లడైంది.

సిరాజ్ ఉర్ రెహమాన్

...జా.. ఆందోళనలో ప్రజ

అవకాశాలున్నాయని భావిస్తున్నారు.

పాకిస్థాన్ ఉగ్రవాద సంస్థల సానుభూతిపరుడు నూర్ మహమ్మద్ అరెస్టుతో ధర్మవరం వాసులు ఉలిక్కిపడ్డారు. ఒకప్పుడు ఉమ్మడి అనంత అంటే ఫ్యాక్షన్‌కు పేరుగా చెప్పుకొనేవారు. కాలానుగుణంగా మార్పు, విద్యపై ఆసక్తి పెరగడంతో ఫ్యాక్షన్ సంస్కృతి దాదాపు కనుమరుగైంది. చిన్న గొడవలు జరుగుతున్నా.. ప్రజలు అటువైపు చూడటం లేదు. ఇలాంటి వారు ఇంకా ఎంతమంది ఉన్నారోనని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఉగ్రవాద లింకులున్న వ్యక్తులు పట్టణాల్లో ఉంటూ ఉగ్రవాద వల విసురుతున్నట్లు తెలుస్తుంది. పట్టణంలో చేనేత రంగం వృద్ధిచెందుతున్న తరణంలో ఈ ఉగ్ర కదలికల ఉదంతం ఆ వ్యాపార రంగంపై ప్రభావం చూపవచ్చనే ఆందోళన కూడా వ్యక్తమవుతోంది. ప్రభుత్వం ఈ ఘటనను తీవ్రంగా పరిగణించి ప్రత్యేక బృందాల ద్వారా మరింత లోతుగా దర్యాప్తు చేయించి ధర్మవరంలో ఉగ్రకదలికలు వెలికితీసి కఠినంగా వ్యవహరించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

జిల్లావ్యాప్తంగా నిఘా

నూర్ మహమ్మద్ అరెస్టుతో రాష్ట్ర నిఘా విభాగం, పోలీసులు ఉగ్ర మూలాలను జల్లెడ పడుతున్నారు. అనుమానిత ప్రదేశాల్లో నిఘా ముమ్మరం చేసింది. జిల్లాలోని అనుమానిత ప్రాంతాలకు ఇటీవల కాలంలో కొత్త వ్యక్తులు ఎవరైనా వచ్చారా? అనే దానిపై రహస్యంగా ఆరాతీస్తున్నారు. జిల్లా సరిహద్దులో ఉన్న హిందూపురం, కదిరి, ధర్మవరం, మరికొన్ని పట్టణాల్లో స్థానిక పోలీసు అధికారులు నిఘా పెంచాలి. బెంగళూరు దగ్గరగా ఉండటంతో ఈ ప్రాంతాల్లోకి వచ్చి కొన్ని రోజులపాటు స్థిరపడి బెంగళూరుపై గురిపెట్టే అవకాశాలు లేకపోలేదు.

ఉగ్రకలకలం

గతంలో దీన్దార్ అంజుమన్ వంటి సంస్థల ద్వారా ఉగ్రవాద కార్యకలాపాలకు నిలయంగా ఉన్న ఆంధ్రప్రదేశ్‌లో, పాతికేళ్ల తర్వాత మళ్లీ ఉగ్ర కలకలం మొదలైంది. సుదీర్ఘకాలం ప్రశాంతంగా ఉన్న రాష్ట్రంలో ఇటీవల వరుసగా విజయనగరం, అన్నమయ్య, శ్రీ సత్యసాయి జిల్లాల్లో ఉగ్రమూలాలు బయట పడటం ఆందోళన కలిగిస్తోంది. జూన్ 19వ తేదీన విజయనగరం జిల్లాల్లో ఉగ్రవాద సానుభూతి పరుడిని అరెస్ట్ చేయడంతో ఆ జిల్లా ఉలిక్కిపడింది. నగరానికి చెందిన సిరాజ్ ఉర్ రెహమాన్ పాటు హైదరాబాదుకు చెందిన సమీద్ సయ్యద్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని చేసిన విచారణలో అందిన సమాచారంతో ఓ ఇంట్లో తనిఖీ చేయగా ప్రమాదకర పేలుడు పదార్థాలు బయటపడ్డాయి. పేలుళ్లకు వినియోగించే అమోనియా, సల్ఫర్, అల్యూమినియం పౌడర్ పట్టు బడ్డాయి.బీటెక్ చదివిన నిందితుడు సిరాజ్ ఉర్ రెహమాన్ భారీ విస్ఫోటం గురించి ఇంటర్నెట్ ద్వారా సమాచారం సేకరించాడు. హైదరాబాద్‌లో కొన్నాళ్లున్న సిరాజ్ పాకిస్తాను అనుకూలంగా సోషల్ మీడియాలో పోస్టులు పెట్టేవాడు. ఉగ్రవాద కార్యకలాపాల వైపు మొగ్గుచూపే వ్యక్తులను ఇన్‌స్టాగ్రామ్ ద్వారా పరిచయం చేసుకునేవాడు. ఈ క్రమంలోనే హైదరాబాద్‌కు చెందిన సయ్యద్‌తో పరిచయం కారణంగా చివరికి అరెస్ట్ అయ్యాడు.ండు తెలుగు రాష్ట్రాల కౌంటర్ ఇంటిలిజెన్స్, పోలీస్ విభాగాలు అతనిపై నిఘా పెట్టాయి. అన్నమయ్య జిల్లా రాయచోటిలో తమిళనాడుకు చెందిన ఇద్దరు మోస్ట్ వాంటెడ్ టెర్రరిస్టులు (అబుబకర్ సిద్దిక్, మహమ్మద్ అలీ) దాదాపు 30 ఏళ్లుగా నకిలీ గుర్తింపులతో నివసిస్తూ పట్టుబడగా, ఇప్పుడు శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరంలో పాకిస్తాన్‌కు చెందిన జైషే మహమ్మద్ సంస్థతో సంబంధాలున్న నూర్ మహమ్మద్ అనే వ్యక్తిని ఎన్ఐఏ అరెస్ట్ చేసింది. నూర్, పాకిస్తాన్‌లోని ఉగ్రవాదులతో ఆన్‌లైన్ కాల్స్, ఛాటింగ్ ద్వారా సంబంధాలు నెరపగా, అదే ప్రాంతానికి చెందిన యువకుడు రియాజ్ పాకిస్తాన్ అనుకూల వాట్సాప్ స్టేటస్ పెట్టి అరెస్టయ్యాడు.

ఈ వరుస పరిణామాలు, రాష్ట్రాన్ని ఉగ్రవాదులు ఒక 'షెల్టర్ జోన్'గా మార్చుకుంటున్నారనే బలమైన అనుమానాలకు తావిస్తున్నాయి. పట్టుబడిన ఉగ్రవాదులు, సానుభూతిపరులు సాధారణ పనులు చేసుకుంటూ, స్థానికుల్లో కలిసిపోయి ఏళ్ల తరబడి తమ రహస్య కార్యకలాపాలు కొనసాగిస్తున్న తీరు ఆందోళన కలిగిస్తోంది. స్థానిక పోలీసుల కళ్లుగప్పి దశాబ్దాల పాటు నివసిస్తున్న వీరిని ఎన్ఐఏ, ఐబీ వంటి కేంద్ర దర్యాప్తు సంస్థలు నేరుగా రంగంలోకి దిగి అరెస్టు చేయాల్సి వస్తోంది. ప్రశాంతమైన రాష్ట్రాన్ని తమ రహస్య స్థావరంగా మార్చుకుంటున్న ఈ కొత్త తరహా ఉగ్రవాదం, రాష్ట్ర పోలీసు యంత్రాంగానికి సరికొత్త సవాల్‌గా పరిణమించింది.

తురగా నాగభూషణం
సీనియర్ జర్నలిస్ట్

నిఘా పెట్టారు.

అక్కడే పరిచయం

నూర్ మహమ్మద్ రెండేళ్ల క్రితం అన్నమయ్య, కడప జిల్లాల్లో నిర్వహించిన ఇజితిమా కార్యక్రమాలకు వెళ్లిన సమయంలో అక్కడ ఉగ్రవాదులతో సంబంధం ఉన్నవారు పరిచయమైనట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. అప్పటి నుంచి ఉగ్రవాద సంబంధాలున్న వారితో పరిచయాలు పెరగడంతో తరచూ ఫోన్, వాట్సాప్ ద్వారా చాటింగ్ చేస్తుండేవాడని తెలిసింది. ఇలా ఉగ్ర సంస్థలతో పూర్తిగా మమేకమయ్యాడని భావిస్తున్నారు. స్థానికంగా మసీదుల వద్ద ముస్లిం యువతను.. ఉగ్రవాదం వైపు ప్రేరేపించేవాడని అనుమానిస్తున్నారు.

ప్రియురాలి కోసం ఆరా..

నూర్ మహమ్మద్ కొంతకాలంగా తాడిపత్రికి చెందిన ఓ మహిళతో వివాహేతర సంబంధం నడుపుతున్నట్లు కుటుంబసభ్యులు పేర్కొంటున్నారు. దర్యాప్తు బృందాలు ఆ కోణంలో కూడా విచారణ చేపట్టాయి. అతడి ప్రియురాలి పూర్వా పరాల గురించి ఆరాతీస్తున్నట్లు తెలిసింది. ఆమెకు నిషేధిత ఉగ్రసంస్థలతో సంబంధాలున్నాయా? అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నాయి. నూర్‌మహమ్మద్ అరెస్టుతో ప్రియురాలు అజ్ఞాతంలోకి వెళ్లినట్లు సమాచారం. అతను తరచూ వాట్సాప్ కాల్ ద్వారా ప్రియురాలితో సంభాషించిన ఆధారాలను కుటుంబ సభ్యులు బహిర్గతం చేశారు. దర్యాప్తు బృందాలు.. ఆమెను అదుపులోకి తీసుకుంటే మరిన్ని వివరాలు బయటపడే

ఓటర్లందరి మీద 'దొం



సుప్రీంకోర్టు అత్యున్నత న్యాయస్థానం. ఎన్నికల కమిషన్ రాజ్యాంగబద్ధ, స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన వ్యవస్థ. ప్రభుత్వం ప్రజలు ఎన్నుకున్నది. ఈ మూడు ఏం చెప్పినా తాము గౌరవించేది లేదన్న రీతిలో, రోడ్ల మీద తేల్చుకోవడమే మా సంస్కృతి అన్న చందంగా ఉంది కాంగ్రెస్ ప్రముఖుడు, లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ వ్యవహారం. ఓట్ చోరీ (ఓట్ల దొంగతనం) వంటి అవమానకరమైన పదబంధం ప్రయోగించవద్దు. మీరు చేస్తున్న ఆరోపణలకు ఆధారాలు చూపండి అని కేంద్ర ఎన్నికల సంఘం ఆగస్ట్ 14వ తేదీన కోరింది. మీరు చెబుతున్న ఒక వ్యక్తి ఒకే ఓటు అన్న సూత్రం దేశంలో తొలి ఎన్నికలు జరిగిన 1951-52 సంవత్సరం నుంచే అమలవుతున్నదని ఎన్నికల సంఘం విడుదల చేసిన ఒక ప్రకటనలో వెల్లడించింది. కానీ ఇదే పదాన్ని రాహుల్ గాంధీ లోక్‌సభలో ప్రయోగించారు. అప్పుడు మోదీ ఇంటి పేరు వారంతా దొంగలేనని అన్నాడీ ప్రబుద్ధుడు. ఇప్పుడు దేశంలో ఓటు చౌర్యం అని ప్రజాస్వామ్యాన్ని, ఓటర్లనీ అత్యంత నీచంగా అవమానిస్తున్నారు.

ఎన్నికల సంఘం రాహుల్ గాంధీ అర్థమయ్యేటట్టు చెప్పడానికి ఒక వాక్యం రాసింది. ఎవరైనా ఓటరు రెండు పర్యాయాలు ఓటు వేస్తే, ఆధారాలతో సహా, లిఖిత పూర్వక ఫిర్యాదును ఎన్నికల సంఘానికి ఇవ్వాలి. అంతేకాని, దేశంలోని ఓటర్లంతా దొంగ ఓటర్లే అన్న భావనను తీసుకురాకండి అని కూడా సూచించింది. ఓటు చౌర్యం వంటి మాటలు ప్రయోగించడం దేశంలోని కోట్లాది మంది ఓటర్లను అవమానించడమే కాదు, ఎన్నికల సిబ్బంది యావత్తును కూడా అవమానిస్తున్న సంగతిని గుర్తించాలని కూడా ఎన్నికల సంఘం తన ప్రకటనలో వ్యాఖ్యానించింది. వాస్తవానికి ఈ సమస్య గురించి నేరుగా కేంద్ర ఎన్నికల సంఘంతో చర్చించే ఉద్దేశం కాంగ్రెస్ ఉందా? అంటే, అనుమానమే. ఆగస్ట్ 11వ తేదీ నాటి విపక్ష ప్రదర్శనతో కాంగ్రెస్ ఎంపీ జైరామ్ రమేశ్ సహా 30 మంది ఎంపీలతో సమస్య గురించి చర్చించడానికి సిద్ధంగా ఉన్నట్టు ఎన్నికల కమిషన్ తెలియచేసింది. కానీ ఆ రోజు ఏ ఒక్కరు కమిషన్ అధికారులతో చర్చించడానికి వెళ్లలేదు. కమిషన్ అధికారులతో మధ్యాహ్నం 12 గంటలకు సమావేశం కావడానికి జైరామ్ రమేశ్ మొదట అంగీకరించినా తరువాత మొహం చాటేశారు. ఇంక కాంగ్రెస్‌ను ఎవరు నమ్ముతారు అంటూ ఒక అధికారి వ్యాఖ్యానించినట్టు హిందూస్తాన్ టైమ్స్ నమోదు చేసింది. నిజానికి పలు అంశాల మీద చర్చించడానికి మొదట జైరామ్ రమేశ్ ఎన్నికల సంఘాన్ని సమయం కోరారు. దానితో ఆగస్ట్ 11 మధ్యాహ్నం కమిషన్ సమయం కేటాయించింది. ఓటర్ల జాబితాలలో తప్పొప్పులు ఎన్నికల సంఘంతో కాకుండా రాహుల్ గాంధీ, విపక్షాలు వేరే ఎవరితో చర్చిస్తారు మరి?

సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశం పట్ల అయినా రాహుల్‌కు గౌరవం ఉన్నదా అంటే, అదీ కనపడడం లేదు. బిహార్‌లో తలపెట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్)ను, అందుకు ఇచ్చిన 11 ధ్రువీకరణ పత్రాలను కూడా సుప్రీంకోర్టు ఆగస్ట్ 13న ఇచ్చిన ఆదేశంలో సమర్థించింది. ఓటర్ల సంఖ్య కలకాలం స్థిరంగా ఉండిపోవడం శాస్త్రీయమే కాదని కూడా తేల్చి చెప్పింది. కాలానుగుణంగా ఓటర్ల సంఖ్య మారక తప్పదు. గతంలో ఓటరుగా నిరూపించుకోవడానికి ఏడు రకాల ధ్రువీకరణలే ఉండేవి. ఇప్పుడు ఆ సంఖ్యను 11 చేసి ఎన్నికల సంఘం ఆ ప్రక్రియను మరింత సులభతరం చేసిందని కూడా అత్యున్నత న్యాయస్థానం అభిప్రాయపడింది.

నిష్పాక్షిక ఎన్నికలు, నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోనివ్వడం అన్న మాటలు కాంగ్రెస్ పార్టీ చరిత్రకు తెలియని అంశాలు. దేశంలో వటవృక్షం మాదిరిగా కాంగ్రెస్ రాజ్యమేలుతున్న కాలంలో ఏ రాష్ట్రంలోను ఆ పార్టీ నిజాయితీగా ఎన్నికలు జరిపేందుకు సహకరించలేదు. ఓటరు జాబితాల తయారీ ఒక ప్రహసనం. ఇందుకు బీజేపీ చూపించిన తాజా ఉదాహరణ ఇది. కాంగ్రెస్ మహారాజ్ఞి సోనియా గాంధీ భారత పౌరురాలు కాకుండానే ఇక్కడ ఓటరుగా ఆమె పేరు నమోదు చేశారు. ఇప్పుడు ఇదే అంశాన్ని బీజేపీ బయట పెట్టింది. 1946లో పుట్టిన సోనియా మెయినో సోనియా గాంధీ పేరుతో 1980 నుంచి 1982 వరకు ఇక్కడగా చెలామణి అయ్యారు. అయితే ఆమె భారత పౌరురాలు అయినది మాత్రం 1983. ఈ అంశాన్ని కేంద్ర మాజీ మంత్రి అనురాగ్ ఠాకూర్ ఆగస్ట్ 13న బయట పెట్టారు. ఇదే విషయాన్ని ఎన్‌డీటీవీ కూడా బయట పెట్టింది. బీజేపీ ఇప్పుడు వేస్తున్న ప్రశ్న ఒక్కటే. స్వతంత్ర భారత ఎన్నికల చరిత్రలో ఇంతకుమించిన అక్రమం మరొకటి ఉంటుందా? నాటి ప్రధాని ఇందిరాగాంధీ అధికార నివాసం చిరునామా ఈ అక్రమ ఓటు నమోదయింద న్నది గమనార్హం.

అసలు తనను ఓటరుగా నమోదు చేయమని సోనియా కోరనే లేదు. అధికారులే ఆమె పేరు రాసుకుని వెళ్లారు అంటూ 45 ఏళ్ల నాటి ఆ ఉదంతం గురించి తారిక్ అన్వర్ ఎన్‌డీటీవీతో అనడం మరీ విచిత్రం. ఇందుకు ఎన్నికల సంఘాన్ని తప్పు పట్టాలి తప్ప సోనియాను కాదు అంటాడాయన. అసలు 1952 నాటి భారత తొలి ఎన్నికల నుంచి కాంగ్రెస్ ఎన్నికల అక్రమాలకు పాల్పడుతూనే ఉందని అనురాగ్ ఠాకూర్ ఆరోపించారు. రాహుల్ గాంధీ ప్రస్తుతం ప్రతిదానికి ఒక ఎర్ర పుస్తకాన్ని గాల్లో ఊపుతూ రాజ్యాంగ రక్షణ అంటూ ఉంటాడు. ఇంతకీ తొలి

...గ' ముద్ర వేయకండి!

ఎన్నికలలో కాంగ్రెస్, సీపీఐ కలసి రాజకీయాలలో యోగి వంటి డా. బీఆర్ అంబేడ్కర్‌ను ఓడించడానికి ఎన్ని ఎన్నికల అక్రమాలకు పాల్పడలేదు? అని ప్రశ్నించారు అనురాగ్. ఆ ఎన్నికలలో డా. అంబేడ్కర్ 14,561 ఓట్ల తేడాతో ఓడిపోయారు. కానీ ఆ సమయంలో మొత్తం 74,333 ఓట్లను జాబితా నుంచి తిరస్కరించారు. కావాలంటే రికార్డులు చూసుకోవచ్చునని అనురాగ్ సవాలు విసిరారు. భారత రాజ్యాంగ నిర్మాతనే ఓట్ల అక్రమాలతో కాంగ్రెస్ పార్లమెంటులోకి రాకుండా చేయాలని చూసిందని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ ఎప్పుడు ఓడిపోయినా, పాతకాలం నుంచి నేటి రాహుల్ వరకు ఆ నెపం ఎన్నికల సంఘం మీదకు నెట్టివేయడం సర్వసాధారణంగా వస్తున్నదని కూడా ఆయన అన్నారు. ఒక సమయంలో ఇందిరాగాంధీ ఓటర్లంటే దద్దమ్మల బృందమని వ్యాఖ్యానించారని చెప్పారు అనురాగ్.

బీజేపీకి అనుకూలంగా కేంద్ర ఎన్నికల సంఘం ఓటు చౌర్యానికి పాల్పడుతున్నదంటూ కాంగ్రెస్ నాయకత్వంలో ప్రతిపక్షాలు నిర్వహిస్తున్న వీధి తమాషా దేశ ప్రజలలో అంతకంతకు వెగటు పుట్టిస్తున్నది. అంతేకాదు, రాహుల్ గాంధీ అడ్డూ ఆపూ లేకుండా చేస్తున్న ఆరోపణలు ఎక్కువ వికటిస్తున్నాయి. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) పేరుతో ఎన్నికల సంఘం దొంగ ఓట్లను, మరణించిన వారి ఓట్లను తొలగించే వనిని ప్రతిపక్షాలు అడ్డుకుంటున్నాయి. పార్లమెంటు నుంచి ఎన్నికల కమిషన్ కేంద్ర కార్యాలయం వరకు 200 నుంచి 300 మంది ఎంపీలతో ఆగస్ట్ 11న జరిపిన ప్రదర్శనను పోలీసులు అడ్డుకున్నారు. తమ ప్రదర్శన రాజకీయ పరమైనది కాదని, రాజ్యాంగ పరిరక్షణకు సంబంధించినదని రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. ఈయన సోదరి ప్రియాంక మాత్రం ప్రభుత్వం పిరికిదని విమర్శించారు.

12వ తేదీన ఎన్నికల కమిషన్ కార్యాలయం వరకు మరికొన్ని ప్రదర్శనలు నిర్వహించారు. ఈ ప్రదర్శనలో ఒక ఫోటోను ముద్రించిన టీ-షర్ట్‌ను ఎంపీలు, కార్యకర్తలు ధరించారు. రాహుల్ గాంధీ, మరొక కాంగ్రెస్ ప్రముఖుడు గౌరవ్ గొగొయ్, పియాంకా వాద్రా కూడా అదే టీషర్ట్ ధరించారు. ఆ టీషర్ట్‌ల మీద ముద్రించిన ఫోటో ఇప్పుడు వివాదాస్పదమైంది. బిహార్‌కు చెందిన మింతా దేవి అనే మహిళ ఫోటో అది. ఆ ఫోటో కింది 124 నాట్ అవుట్ అన్న వ్యాఖ్య కూడా ఉంది. ఎన్నికల సంఘం ఓట్ల నమోదు లేదా తొలగింపు ఎంత హాస్యాస్పదంగా ఉన్నదో చెప్పడానికి ఆ ఓటరు ఉదంతమే గీటురాయి అని విపక్షాలు వీరంగం వేస్తున్నాయి. మింతా దేవి వయసు ఓటర్ల జాబితాలో 124 అని పడింది. ఆ టీషర్ట్‌ల మీద 124 నాటౌట్ వ్యాఖ్య అందుకు సంబంధించిందే. ఇప్పుడు ఏమైందంటే, అసలు నా బొమ్మ టీషర్టుల మీద వేసుకు తిరగడానికి రాహుల్ ఎవరు? ప్రియాంక ఎవరు? నా ఫోటో ఉపయోగించుకునే హక్కు వాళ్లకి ఎవరు ఇచ్చారు అని ఏఎన్ఐ వార్తా సంస్థ విలేకరి వద్ద మింతాదేవి ప్రశ్నించారు. నా వయసు గొడవ వాళ్లకెందుకంటున్నారామె. ఓటర్ల జాబితాలో కొన్ని పొరపాట్లు దొర్లాయి. ఇంతవరకు నాకు ఎవరూ ఫోన్ చేయలేదు. కానీ ఇంతలోకే వాళ్లంతా నా శ్రేయోభిలాషులైపోయారు. నా వయసు గురించి, దానిని సవరించడం గురించి వాళ్లకెందుకు అంత శ్రద్ధ అని ప్రశ్నించారు మింతాదేవి. అదంతా నాకు అనవసరం. ఇలా చేయకూడదు అని ఆమె గడ్డి పెట్టారు. ఓటరు జాబితాలో తన వయసు 124 అని పడిందని, ఆధార్ కార్డు ప్రకారం తాను జూలై 15,1990న పుట్టానని మింతా దేవి ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేశారు. అలాగే సివాన్ జిల్లా కలెక్టర్ కూడా ఇప్పటికే ఈ పొరపాటు గ్రహించి ఇది మానవ తప్పిదమని, పైగా మింతా దేవి భర్త ఆన్‌లైన్‌లో నమోదు చేసినప్పుడు చేసిన పొరపాటు మాత్రమేనని వివరణ ఇచ్చారు.

ఇక బెంగళూరు సెంట్రల్‌గా చెప్పే మహదేవపుర నియోజకవర్గంలో నకిలీ ఓట్లు అంటూ రాహుల్ ఇచ్చిన పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఎంత ప్రహసనమో ఇప్పటికే తేలింది. ఒకే చిరునామాతో అనేక ఓట్లు నమోదయ్యాయంటూ రాహుల్ చెప్పినవి వలస కార్మికులు నివసించే ప్రాంతాలలోనివేనని ప్రముఖ ఆంగ్ల దినపత్రిక వివరించింది. ఒకే ఇంటి నెంబరు కింద 40, 50 ఓట్లు ఉన్నాయని రాహుల్ ఆరోపణ. అసలు హైదరాబాద్ ఓల్డ్ సిటీకి వస్తే ఇలాంటి కేసులు కుప్పలు తెప్పలుగా ఉంటాయి. ఈ విషయం పనిలో పనిగా రాహుల్ స్వీకరిస్తే బాగుంటుంది. అయినా రాహుల్ పూర్తి సమాచారం సేకరించకుండానే నిజానిజాలు తెలుసుకోకుండానే ఈ ఆరోపణలు చేశారని ఆ పత్రికే చెబుతోంది. రాహుల్ గాంధీ పేర్కొన్న ఓటర్లలో ఇప్పటికీ అదే చిరునామాలలో 194 మంది ఉన్నారని కూడా ఆ పత్రిక లెక్క చెప్పింది.

ప్రధాని నరేంద్ర మోదీ ప్రాతినిధ్యం వహిస్తున్న వారణాసి లోక్‌సభ నియోజక వర్గం వారణాసిలోను మరొక ప్రహసనం సృష్టించారు. అక్కడి కశ్మీర్ గంజ్ అనే చోట 51వ వార్డులో యాభయ్ మంది ఓటర్లకు తండ్రిగా రామ్‌కమల్ దాస్ పేరే ఉందని, చిరునామా బి 24/19 అనే ఉందని కాంగ్రెస్ సామాజిక మాధ్యమాలలో ప్రచారం చేసింది. 'మన ఎన్నికల సంఘం వారి లీలలు చూడండి! యాభయ్ మంది ఓటర్లకి రామ్‌కమల్ దాస్ ఒక్కరే తండ్రి అట' అని వ్యంగ్యంగా వ్యాఖ్యానించింది. అందులో పెద్ద కొడుకు బన్వారీదాస్ వయసు 72 ఏళ్లుగాను, ఆఖరి కొడుకు వయసు 28గాను వేశారు. ఇదెలా సాధ్యం? అన్నదే కాంగ్రెస్ ప్రశ్న. ఆ ఓటర్ల జాబితా 2023 మునిసిపల్ కార్పొరేషన్ ఎన్నికల సమయంలో తయారు చేసినది. కానీ ఇండియా టుడే చేసిన సర్వేలో కాంగ్రెస్ అత్యుత్సాహం బయటపడిపోయింది. ఆ చిరునామా ఆచార్య రామ్‌కమల్ దాస్ స్థాపించిన రామ్‌జానకి మఠ్ ఆలయం వీధిలోనిది. ఆ జాబితాలో తండ్రీకొడుకులంటే అది వందల ఏళ్లుగా వస్తున్న ఒక సంప్రదాయంలో భాగమని ఆ మఠం మేనేజర్ రామ్‌భరత్ శాస్త్రి ఇండియా టుడేకి చెప్పారు. ఆయన తండ్రీ కాదు, వాళ్లు కొడుకులూ కాదు. అది హిందూ ఆశ్రమ సంప్రదాయంలో గురు శిష్య పరంపర మాత్రమే. మా మఠం సంప్రదాయం ప్రకారం అనుచరులంతా గురువునే తండ్రిగా భావిస్తారు అని వివరించారాయన.

రాహుల్, సోనియా తమ నియోజక వర్గాలలో జరిగిన ఓటర్ల జాబితాలలో అవకతవకల గురించి ఏనాడు తెలుసుకోలేదని అనురాగ్ ఠాకూర్ అన్నారు. రాయబరేలీ నియోజక వర్గంలో ఒక చిరునామాతో 45 మంది ఓటర్లు ఉన్నారని ఆయన తెలియచేశారు. మహమ్మద్ కైఫ్ ఖాన్ అనే ఓటరు పేరు రాయబరేలీ నియోజక వర్గంలోనే 83,151,218 బూత్ నెంబర్లలో నమోదై ఉందని, బూత్ నెంబర్ 131 పరిధిలోని ఇంటి నెంబర్ 189లో 47 ఓట్లు ఉన్నాయని కూడా తెలియచేశారు. ఓటర్ల జాబితాలో అవకతవకల గురించి చెబుతున్న రాహుల్ లేదా సోనియా ఈ వాస్తవాలను గమనించాలని కోరారు.

కాంగ్రెస్/ఇతర విపక్షాలు చేస్తున్న ఆరోపణలు బీజేపీ కంగు తినే స్థాయిలో భయపెట్టే స్థాయిలో లేవన్నది నిజం. ఇప్పుడు రాయ్‌బరేలీ (రాహుల్), వయనాడ్ (ప్రియాంక), డైమండ్ హార్బర్ (అభిషేక్ బెనర్జీ), కనౌజ్ (అఖిలేశ్ యాదవ్) మొయిన్‌పురి (డింపుల్ యాదవ్), కొలతూర్ (ఎంకే స్టాలిన్) నియోజక వర్గాలలో ఓటర్ల జాబితాలలో మతలబులు చూపిస్తే రాజీనామా చేస్తారా అని ప్రశ్నిస్తున్నది కమలం. కాంగ్రెస్ ఏ సమస్యను లేవనెత్తుతున్నా అది పార్లమెంట్ కార్యకలాపాలను స్తంభించప చేయడానికి, వీధులలో పడి అల్లరి చేయడానికేనన్నది స్పష్టం.

– జాగృతి డెస్క్

కథ

'వెన్నెల కాంతుల్లా తారల జిలుగుల్లా విరిసిన సన్నజాజి, విరజాజి, మొల్లల తీగలు మూడు ఒకటిగా పెనవేసుకుని పాకిన పందిరి. ఆ పూలపందిరి కింద కూర్చున్న నాలో వారి ఆలోచనలు. ఏ చల్లగాలి తగిలిందో పందిరి ఊగింది. కుసుమ వానతో నా తలనిండి పోయింది.. మత్తెక్కే సుమతావులతో మనసంతా సందడి.

వారు నా తలలో పూలు తురుమున్న భావన... ఆయన వేళ్లు నా జుట్టును తాకినట్లు అనిపించింది.

మనసు ఒక్కసారి గంతులు వేసింది. పక్కగా చూసాను. వారు లేరుగా!? ఒక్కసారి ఉలిక్కిపడ్డాను. నా తలలో పూలు. ప్రకృతి చేసిన చిన్న ఆట. సంతోషించనా!? దుఃఖించనా!? గుండె చెరువు అయ్యింది.నన్ను నేను తమాయించుకున్నాను.

'భారతీ అనే పేరు నాకు చాలా ఇష్టం. అందుకే ఈ పెళ్లి చూపులకు వచ్చాను.. నువ్వు ఎంతో నచ్చావు. సంప్రదాయ చీరకట్టు, నుదుటున బాల భానునిలా ఎర్రని సిందూరము, కాటుక పెట్టిన నీ కలువ రేకుల కళ్లు, అతివ చేతికి గాజులు అందం. గలగలమనే మట్టిగాజుల నిండుతనం పున్నమిలా మెరిసిపోతున్నావు' అన్నాడు అ ఆప్యాయంగా నన్ను చూస్తూ. సిగ్గు పడుతూనే కృతజ్ఞతలు అన్నాను.

'భారత రక్షణ వ్యవస్థలో మా సైనికదళ ప్రధాన కర్తవ్యం మన భూభాగాన్ని పరిరక్షించడంతో పాటు, దేశంలో శాంతి భద్రతలను పర్యవేక్షిస్తాము. మా సరిహద్దులకు కులం మతం లేవు. దేశభక్తే మా ప్రధాన లక్ష్యం. ఈనాడు ప్రజలు కులమతాల ఉచ్చులో ఎలాంటి సంక్షోభాలు సృష్టిస్తున్నారో!? ఒక దేశభక్తుడి భార్యగా, దేశ సంక్షేమాన్ని కోరే విధేయురాలిగా నా ఉద్యోగ ధర్మాన్ని నిర్వర్తించడంలో నాకు తోడు ఉండాలన్నది నా కోరిక' అన్నారు. ఆ రోజు పెళ్లి చూపుల్లో ఆయనకు వాగ్దానం చేశాను. ఒక దేశ రక్షకుడి భార్యకు అంకితభావం ఉండాలి...

వారి మాటల్లోనే కాదు చేతల్లో ఎంతో పట్టుదల అంకిత భావం ఉన్నాయి.

కాసేపు పక్కపై వాలితే!?... అక్కడి నుండి లేచిపడక గదిలోకి వచ్చి కిటికీ వేశాను. కొన్ని కొన్ని ఆలోచనలు సంతోషం ఇచ్చినట్లే ఇచ్చి బాధను పరుస్తాయి. జీవితం నటించేది కాదు. జీవితం అంటే ఇదే అనుకున్న నా జీవితం మారిపోయి ఇంచుమించు ఒక సంవత్సరం ముందుకు వెళ్లిపోయింది. కాలం పరుగులు... గత స్మృతుల లాస్యం, వేదన ఇదే చిత్రం కదా!

దిండుపై తలను వాల్చాను. మళ్లీ ఆలోచనల ముసురు. 'నిండు పౌర్ణమి రాత్రి. ఎంత ఆహ్లాదంగా ఉంది. చైత్రమాసంలో నీ అందం వసంతోత్సవంలా ఉంటుంది' అన్నారు వారు. సిగ్గుతో 'మీఅందం కూడా' అన్నాను.

ఆ రోజులు.. ఆ తియ్యని కబుర్లు ఇప్పుడు ఏవి?

ఓరకంటగా నన్ను చేశారు. మల్లెలు నవ్వుతూ మా ఇద్దరిపై కురిశాయి. ఆ రాత్రులు, ఆ మల్లెల మొల్లల వానలు మా ఇద్దరినీ ఒక్కసారిగా తాకవుగా!?

నాలో మార్పు నాకు తెలుస్తోంది. గుండెలో ఆపలేని శోకం. ఈ మానవ సుఖం వదిలి ఏ అరణ్యాలకో వెళ్లిపోతే!? ఒక్క చిరుగాలి స్పర్శ కోసం... మబ్బుల గుంపులు అసహనంగా ఉన్నట్లు... ఆయన రాక కోసం ఎదురుచూపు. అంతలోనే కట్టలు తెంచుకున్న దుఃఖం. వారు... వారు ఎలావస్తారు?

ఆర్ద్ర నేత్రాలతో చుట్టూ చూస్తూన్నాను. నాకన్నీటికి విరామంలేదు. నాకళ్లలో కడలుల పొంగులు గగనాన్ని తాకుతున్నాయి. 'నా ఆలోచనల గాయం రోజు రోజుకూ పెరుగుతూ...మనసు మిమ్మల్ని పలవరిస్తున్న ప్రతిక్షణం నొప్పితో కనులు చెమరించడం నిత్య క్రమం అయ్యిందండీ!' అని నేను అన్నా... వారి నుండి జవాబు లేదు.

'నాలుగు దిక్కులా నా వేదనల జ్వాలలు మిన్ను ముట్టాయి. స్వేచ్ఛగా ఎగురుతున్న గాలిపటం మీద పడగళ్లు పడినట్లు, నేను భువికి వంగిపోతున్నాను. కుంగిపోతున్న మనసులో మీరు నా చెంతనే ఉన్నారు అనే భావన తాత్కాలిక ఆనంద గుడారం వేస్తుంది. మీరు కనిపించని, వినిపించని నా మనోకిరణం. నా బుగ్గలపై మాయని చారికలు. బాధాతప్త కన్నీరు తన గురుతులు వొదుల్తూ ఉంటుంది ఒంటరి నా ఒంటరి

రంగుల దీపాలు

డా. శ్రీదేవి శ్రీకాంత్

ఉనికికి సాక్షిగా.

ఏం తెలుస్తుంది నాకు...? ఊహల్లో బేరీజులు వేసుకునే మనసు. మనక వెలుతురు నీడల్లో గుండెనిండా పేరుకున్న అనుభూతులు పరుగులు తీసే మధుర భావమై కనురెప్ప మాటులో దాగిన మీరు...గగనంలో... ఎండా, వానా కలిసి మమతతో పెట్టిన రంగుల ముగ్గు...ఇంద్రధనుస్సు. ఈ రంగురంగుల కిరణాల మెరుపులు భువిపై పడుతున్న దీక్ష. నాతో ఎన్నో తీయని ఊసులు చెబుతున్నాయి, మిమ్మల్ని నా సమక్షాన నిలిపి.

దూరం నుండి "భారతీ' అనే మీ పిలుపు... నేను వెంటనే పలకకపోయేసరికి ''రతీదేవీ'' అనిపిలిచారు మీరు. తల తిప్పి చూశాను."ఈ పేరుతో పిలిస్తే నువు వెంటనే పలుకుతావోయ్!'' అనే మీమాటలు గుర్తుకు వస్తున్నాయి.

* * *

తూనీగలు గుంపులు గుంపులుగా వచ్చి పరిహాసం చేస్తున్నాయి. ఒక్క చుక్క వాన పడబోయేలోపు అన్నీ మాయం అయ్యాయి వాటిరహస్య స్థావరాలకు. ప్రకృతిలో తూనీగలకు తెలుసు ప్రకృతి వైపరీత్యాలు ఎప్పుడొస్తాయో. వాతావరణంలో సర్దుబాట్లు అన్నీ మనిషికన్నా పశుపక్ష్యాదులకే బాగాతెలుసు. మరి మనిషికి మూడవ కన్ను లేదుగా! ముందే ప్రకృతిని తెలుసుకునే అద్భుతాలు లేవుగా! అందుకే విజ్ఞానంతో ముందుకు దూసుకుపోతున్నాడు. నా మానస కడలి ఆటుపోట్లను మాత్రం గుర్తించలేడు.

ముసురుకున్న ఆలోచనల్లో సుడులు తిప్పుతున్న పీడకలలు. ఏ దుష్ట ముహూర్తం తలుపు తట్టిందో!? ప్రేమ ఓనమాలు దిద్దుకునే బడిలో దీక్షతో ఉన్న ప్రేమైక్యను...

కొత్త చరిత్ర పుటలంటూ... వేదనా వనంలో శోకంతో నిల్చాయి.

గుట్టలు గుట్టలుగా పేరుకుపోతున్న దౌర్భాగ్యాన్ని మూటగట్టి ఇచ్చిన విధికి నాపై ఎంతటి కక్ష.



రేయింబవళ్లు ముసురు పట్టిన ఆకాశం కింద దిగులు తాకిన దీనత్వం నాది.

ఒక క్షణం కోసం, కాలచక్రం ఆగిపోయి ఆయన వస్తే!? వారిని చూడడం... ఈ ఆలోచన ఎన్ని పున్నాగ వానలు నన్ను తడిపినట్లు ఉందో కదా!

నా మనసు వారికి తెలియందా!? నేను గట్టిగా వినిపించేట్లు అరచి చెబితే!? ఏదీ చెప్పలేను. వారికి వినబడదు. అందుకే చెప్పలేను కూడా. నాలో నాకు ఒక నవ్వు. వెనువెంటనే పొంగే దుఃఖం.

హృదయం మరో హృదయాన్ని వెలిగించగలదా!? ఒక అద్దం మరో బింబాన్ని చూపుతుంది. మరి మనిషో!? నా నిరీక్షణ...నా అనుకున్నా నా అనే నావారి కోసం..నన్ను ఆదరణతో చూసే ఒక్క చూపు కోసం. అనురాగం కోసం..నా సర్వస్వం అనుకున్న వారికోసం.

నిన్న కలలో కనిపించారు వారు. మళ్లీ అదే నవ్వుతో చూశారు. నేనే కవయిత్రిని అయితే ఎన్ని కావ్యాలు రాస్తాను ఆ నవ్వుపైన! నా పెదవులు వణికాయి. ఆ నవ్వు నా పెదాలను తాకింది అని గ్రహించాను. ఏదో మత్తు నన్ను ఆవహించింది.

నేను చంద్రుణ్ణి చూస్తున్నాను. ఆయన గగనంలో ఉండి నాలాగా తారల్ని చూస్తున్నారా!?

'చందమామా నా మనసును అతనికి నువ్వైనా తెలుపవా?' అంటున్న నా కనుపాపల్లో రెండు పక్షులు వచ్చి వాలాయి. అవి రెండూ ఎంతో అన్యోన్యంగా ఉన్నాయి. వాటి మధ్య నుండి పరవళ్లు తొక్కే తెమ్మెర సిగ్గుతో పక్కకు తప్పుకుంది.

ఒక్కసారి ఉలిక్కిపడి లేచాను. ముళ్ల దువ్వెన అరలోనుండి నాపై పడింది. ఛ! చాలా నిరుత్సాహంగా అనిపించింది. ఒక్కసారి నా ముందుకు వారు మళ్లీ వస్తే!? కనీసం ఈ జన్మకు వారానికి ఒకసారి నాకు కనిపించే ఒప్పందం భగవంతుడు చేస్తే!?

బాబు నిద్ర లేచినట్లున్నాడు.'

(పిల్లవాడి ఏడుపు...)

'రాకేందు నిద్ర లేచావా నా తండ్రి. ఏడవకు నాన్నా! దా దా అమ్మ ఒడిలో బొజ్జో...ఆకలిగా ఉందా,!? ఎందుకు నాన్నా ఇంత గుక్కపట్టి ఏడుస్తున్నావు. పాలు పట్టడానికి ప్రయత్నిస్తున్నానుగా.. నోరు అటూ ఇటూ తిప్పుతూ ఏమిటా కంగారు చిట్టి తండ్రీ! కడుపు నిండా పాలు తాగు. ఏమిటో అమ్మ ముఖంలోకి చూస్తున్నావు. నిన్ను వదిలి నేను ఎక్కడికీ వెళ్లను.

ఈ రోజు దీపావళి. క్రిందటి దీపావళికి నేను చక్కగా పట్టు చీర కట్టుకుని నేను తయారు చేసిన రంగుల దీపాలు పెట్టాను.'

'నీలో మంచి కళలున్నాయి' అన్నారు వారు.

'బాగున్నాయా' అన్నాను మంద్ర స్థాయిలో.

'నీలా అందంగా ఉన్నాయి...'

'నీ నవ్వులు పున్నమిలా వెలుగుతున్నాయి' అన్నారు.

'నీకు చిచ్చు బుడ్డి అంటే ఇష్టం అన్నావుగా...!? ఇవి చూడు చాలా పెద్దవి. అరగంట వరకు రకరకాల పువ్వులతో, వర్ణాలతో వెలుగుతాయి. వెలిగిస్తావా?' అన్నారు.

బుగ్గ మీదవాలిన దోమను తరుముతున్నాను.

పండగ కదా జీవహింస చేయకూడదు అని.

'నా భారతి బుగ్గపైన వాలడానికి నీకు ఎంత ధైర్యం?' అన్నారు.

నేను పకపకా నవ్వాను. 'మీరు మానవేతరులతో కూడా మాట్లాడతారా!? 'అన్నాను.

'నీ గులాబీ బుగ్గను దోమ కుడుతుంటే మరి మాట్లాడాలిగా!?'

'ఏమోయ్! దీపావళి తరువాత కొన్ని రోజులు దోమలు ఉండవు. మతాబులు కాలిస్తే పోతాయంట. నీకు మతాబులు కూడా ఇష్టం అన్నావుగా!? కానీ, చేత్తో పట్టుకుని కాల్చకు. ఒక్కోసారి మతాబు చీదుతుంది. చెయ్యి కాలుతుంది. అందుకే ఈ చువ్వకు గుచ్చికాల్చు.

లక్ష్మీ టపాసులు, తాటాకు టపాకాయలు, మతాబులు, మెరుపుల చిత్రాలు, భూచక్రాలు, పాము బిళ్లలు...వెన్న ముద్దలు, కాకర పుల్లలు, టపాసు మాలలు ఎన్నో తెచ్చాను.'

'దుకాణమే తెచ్చారు?'

"మన పెళ్లి తరువాత మొదటి దీపావళి. పైగా మన కుటుంబం మొత్తం మన ఇంటికి వస్తున్నారు. నా స్నేహితులు కూడా వస్తారు భారతీ'.

'ఎండలో పెడతాను' అని అట్ట పేర్చి అన్నీ ఎండలో పెట్టాను.

'ఏమోయ్ కళ్లు మూసుకో' అని భుజం చుట్టూ పట్టుచీర చుట్టారు.

'అదేమిటండీ! దేవుడి దగ్గర పెట్టి కట్టుకోవాలి కదా!' అన్నాను.

'శబరి గుర్తుంది కదా!'

'ఆ' అన్నాను.

'గోదాదేవి గుర్తుంది కదా!'

'భగవంతునికి పెట్టే ముందు ఎలా ఉందో ఒక ట్రైల్ వేసి చూస్తే తప్పులేదు' అన్నారు.

'ఏమండీ! నా జీవితంలో ఏ దీపావళి ఇంత సంతోషంగా గడవలేదు' అన్నాను.

"పెళ్లంటే గొప్ప ఒప్పందం, తియ్యని బంధం, మధురాతి మధుర సరాగం తెలుసా!' అన్నారు. నేను మనసారా నవ్వాను.

ఇద్దరం వెళ్లి అత్తయ్యకు, మామయ్యకు, ఆడపడుచులకు బంధువులు అందరికీ బట్టలు తెచ్చాము.

'మీ సాహచర్యంతో ఈ రోజు నాకు ఎంతో సంబరంగా ఉంది'

'నేను ఉన్నా లేకున్నా... ఇలాగే దీపాలు పెట్టి ప్రతి దీపంలో నన్ను చూసుకోవాలి భారతీ!' అన్నారు.

'అదేమిటి మీరు లేకున్నా అంటారేమిటి?'

'మాకు ఎప్పుడు ఏ క్యాంప్ ఉంటుందో! ఎప్పుడు యుద్ధం ఉంటుందో? ఏమీ తెలియదు'.

'కానీ ప్రతి దీపావళికి మాత్రం మనిద్దరం కలిసే చేసుకోవాలి' అన్నాను.

'మళ్లీ దీపావళికి మనం ముగ్గురం అవుతాం' అని నవ్వారు. మరి మీరు ఎక్కడండీ!

కిందటి దీపావళి ఎంత సంబరంగా గడిచింది... ఈరోజు దీపావళి. మళ్లీ నా ఆలోచనలు నిలవనీయడం లేదు. ఆలోచనల మబ్బులు పట్టాయి. 'మనకు అమ్మాయి పుట్టాలి భారతీ!' అన్నారు ఒకరోజు వారు.

'నాకు దూర దృష్టి ఉంది. కొన్ని జరగబోయేవి కనిపిస్తాయి. అబ్బాయే పుడతాడు. మీతో ఆడుకోడులే! అమ్మతోనే ఆడుకుంటాడు'

'పోనీ ఇద్దరూ పుడితే!?' అన్నారు.

'నేను పకపకా నవ్వాను. నన్నుదగ్గరగా తీసుకుని గట్టిగా కౌగలించుకున్నారు. ఆ కౌగిలి ఇక లేదు. రాదు.ఇప్పుడు నా దుఃఖం ఆగేది కాదు.

అయ్యో! బాబు ముఖంపై పడుతున్నాయి నా కన్నీళ్లు... (తుడుస్తూ) ఆయనను ఇంకెన్నటికీ పొందలేకపోయినప్పుడు, హృదయం ఎంతగా రోదిస్తుంది. ఏ శాపమో నాది.

నవ్వుతున్న ఆయన ఫోటో నన్ను చూస్తూ ఉంది.

ఆయనతో ఉన్న ఆ జ్ఞాపకాలు మధురాతి మధురాలు.

ఆయన భుజంపై పడుకుని ఆలోచిస్తున్నాను. ఏదీ ఆ భుజం. ఊహే కదా!?

శరీర కోరికలపై కంటే, ఆత్మకు వేరే బంధనాలు చాలా ఉంటాయి. అదే కనీసం ఒకసారి వారిని చూడాలి అనే ఇష్టం.అంతే కాదు వారి ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవడం.

సాయంత్రపు అలజడి గాలి అడుగుతోంది వారి చిరునామా. నాకు తెలియదు. ఆయన నాకు చెప్పకుండా ఎందుకు వెళ్లిపోయారో!? నాతో కలిసి జీవిస్తాను అన్నారు. ఇంకెప్పుడూ కనబడరా!? దేశ రక్షకునిగా, గొప్ప సైనికునిగా విరిగి పడిన మంచు శిఖర లోయల అడుగుల్లోవారు ... నేను భరించలేను ఈ దుఃఖం. నా స్వగతంలో దేశరక్షణ అనే బీజాలని బీజాలను నాటాలి. వాస్తవంలో జీవించాలి.

దీపావళికి మీరు లేక పోయినా దీపాలు పెట్టాలి అన్నారుగా పెడుతున్నా... కొండెక్కని దీపాలు ఇవి. ఈ దీపంలో మీ నవ్వు కనిపించాలి నాకు. మీరు కోరినట్లు మనదేశం భిన్నత్వంలో ఏకత్వాన్ని సాధించాలి.

కులమతాలకు అతీతమైన ఆదర్శ రాజ్యం కావాలి. నా తోటివారిలో స్నేహ సౌహార్ధతలను పంచే వీర సైనికుని అర్ధాంగిగా దేశభక్తితో జీవిస్తూ నా బిడ్డను అదే భావాలతో పెంచుతాను. మన రాకేందు మౌళి మీ వారసుడు అవుతాడు.

వీర జవాన్ మీరు. నేను మీ నిత్య ఆరాధ్యను. మీ భారతిని.'

★

పారిశుద్ధ్యమే పరమావధిగా అమర్‌నాథ్ యాత్ర!

ఈ ఏడాది భక్తులు సాగించిన అమర్‌నాథ్ యాత్ర పరమపవిత్రమైన తీర్థయాత్రగా మాత్రమే కాకుండా ఒక శక్తిమంతమైన స్వచ్ఛతా ఉద్యమంగా అవతరించింది. నాలుగు లక్షల మందికిపైగా భక్తులు 3,880 మీటర్ల ఎత్తున హిమాలయాల్లో పవిత్రమైన గుహ(కశ్మీర్)లో కొలువుదీరిన అమరనాథుని దర్శించుకున్నారు. ఇలాంటి యాత్రలో చోటు చేసుకునే వ్యర్థాలు హిమాలయ పర్వతాల్లో పర్యావరణానికి ఎలాంటి ముప్పు కలిగించకుండా ఉండటానికి యాత్ర నిర్వాహకులు అనేక చర్యలు చేపట్టారు. శ్రీ అమర్‌నాథ్‌జీ క్షేత్ర బోర్డు జమ్మూకశ్మీర్ ప్రభుత్వ సమన్వయంతో స్వచ్ఛతా కార్యనిర్వాహకులను, స్వచ్ఛంద సేవకులను యాత్రికులు బస చేసే కేంద్రాలు, లంగర్ (వంటలు వండి, వడ్డించే చోటు) ప్రాంతాలు, యాత్రా శిబిరాల వద్ద మోహరింపజేసింది. వీరంతా కూడా తడి, పొడి చెత్తను వేరుచేయడం, సింగిల్-యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని నిరాకరించడం, పారిశుద్ధ్యం, పరిశుభ్రత పట్ల యాత్రికుల్లో అవగాహన కలిగించారు. టాయిలెట్లకు ఏర్పాటు చేసిన క్యూఆర్ కోడ్ ద్వారా పారిశుద్ధ్య సదుపాయాలకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు స్వీకరించారు.

పటిష్టమైన వ్యర్థాల నిర్వహణ వ్యవస్థలతో, విస్తృతమైన అవగాహన కార్యక్రమాలతో పరిశుభ్రతను పాటించేలా, వ్యర్థాలను వదిలివేయడంలో బాధ్యతగా వ్యవహరించేలా యాత్రికులను ప్రోత్సహించారు. బోర్డు అందించిన వివరాల ప్రకారం, యాత్ర సందర్భంగా రోజుకు దాదాపు 11.67 మెట్రిక్ టన్నుల వ్యర్థాలు పోగుపడేవి. అందులో పొడి చెత్త 3.67 మెట్రిక్ టన్నులు కాగా తడి చెత్త 7.83 మెట్రిక్ టన్నులు ఉండేది. అలా పోగుపడిన వ్యర్థాలను నూటికి నూరుశాతం సేంద్రియ ఎరువులుగా శుద్ధి చేశారు. జమ్మూలోని లంగర్లు, యాత్రికులు బస చేసిన కేంద్రాల నుంచి సేకరించిన తడి చెత్తను ఒక్కొక్కటి ఒక టన్ను సామర్థ్యం కలిగి ఉన్న మూడు సేంద్రియ వ్యర్థాల కంపోస్టర్లలో శుద్ధి చేశారు. పొడి చెత్తను మెటీరియల్ రికవరీ ఫెసిలిటీలు (ఎంఆర్ఎఫ్‌లు)కు తరలించారు. తద్వారా యాత్ర మార్గంలో, పరిసర ప్రాంతంలో ఏ మాత్రం వ్యర్థాలు నేలలోకి ఇంకిపోకుండా చూసుకున్నారు. ఇందులో భాగంగా నీలం, ఆకుపచ్చ జంట చెత్తబుట్టలతో కూడిన 1,016 వ్యవస్థలను ఏర్పాటు చేశారు. వ్యర్థాలను సేకరించేందుకు 65 వాహనాలను అందుబాటులో ఉంచారు. యాత్రా మార్గాన్ని 24 గంటలు పరిశుభ్రంగా ఉంచడానికి దాదాపు 1,300 సఫాయి మిత్రలను మార్గం వెంబడి వేర్వేరు చోట్ల ఉంచారు. లంగర్‌ల వద్ద సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నిషేధించారు. పర్యాటకులపై ప్లాస్టిక్ ప్రభావం లేకుండా చేయడానికి వారికి 30కి పైగా తాత్కాలిక కేంద్రాల ద్వారా జనుము, వస్త్రంతో చేసిన 15 వేలకు పైగా సంచులను పంపిణీ చేశారు. ప్లాస్టిక్ లావో, థేలా లేజావ్(ప్లాస్టిక్‌తో రండి.. సంచితో పొండి), బిన్ ఇట్, విన్ ఇట్(చెత్తను నింపండి.. బహుమతి గెలుచుకోండి) వంటి కార్యక్రమాలను నిర్వహించారు.

పారిశుద్ధ్యం అవసరాల కోసం యాత్రా మార్గం వెంబడి 1,600కు పైగా మొబైల్ టాయిలెట్లను ఏర్పాటు చేశారు. నిర్దేశిత పారిశుద్ధ్య బృందాలు వాటిని రోజుకు రెండుసార్లు శుభ్రం చేశాయి. టాయిలెట్ల దగ్గర ఏర్పాటు చేసిన క్యూఆర్ కోడ్‌ల ద్వారా పొందిన 20వేలకు పైగా ప్రతిస్పందనలతో అత్యున్నతమైన నాణ్యతా ప్రమాణాలతో సేవలను మరింత మెరుగుపరిచారు. మానవ వ్యర్థాలను సేకరించి వాటిని నిర్దేశిత శుద్ధి కేంద్రాలకు చేర్చడానికి 39 వాహనాలను వినియోగించారు.

హరిత ప్రతిన ప్రచార కార్యక్రమంలో 70 వేల మందికిపైగా భక్తులు చురుగ్గా పాల్గొన్నారు. తద్వారా స్వచ్ఛతను పాటించడంలోనూ, దానికి సంబంధించిన ప్రక్రియలను అమలు చేయడంలోనూ వారి నిబద్ధతను చాటుకున్నారు. భక్తులు ప్రతినబూనుతూ గోడల మీద సంతకాలు చేయడాలు, సెల్ఫీ బూత్‌లలో సెల్ఫీలు తీసుకోవడాలు దగ్గరి నుంచి స్వచ్ఛత కిట్‌లను పంపిణీ చేయడం దాకా అమర్‌నాథ్ యాత్రలో స్వచ్ఛత కోసం వేసుకున్న ప్రణాళికలు భక్తుల అండదండలతో కార్యరూపం దాల్చాయి. తోటి భక్తులకు స్ఫూర్తి మంతంగా ఉంటాయనే ఉద్దేశంతో బాధ్యత కలిగిన భక్తులను నిర్వాహకులు తగురీతిన సత్కరించారు. వారి అనుభవాలను కథల రూపంలో సామాజిక మాధ్యమాల్లో అందరికీ అందుబాటులో ఉంచారు. ఆధ్యాత్మికతతో ముడిపడిన అమర్‌నాథ్ యాత్ర స్వచ్ఛభారత్ మిషన్ అర్బన్ 2.0 లక్ష్యాలకు తగ్గట్టుగా కార్యాచరణకు మార్గం సుగమం చేసింది.

– జాగృతి డెస్క్



మరాఠా గడ్డపై అ

పంచారామాలు, ద్వాదశ జ్యోతిర్లింగాలు, అష్టాదశ శక్తిపీఠాలు ఇలా కొన్ని పుణ్యక్షేత్రాలు ఒక సంఖ్యతో చెప్పుకుంటూ ఉంటాం. అలాగే ప్రసిద్ధి చెందాయి ఆ క్షేత్రాలు. ఆ కోవలో చెప్పుకోవలసినవే అష్టగణపతి ఆలయాలు. ఇవి వినాయక ఉత్సవాలకు అత్యంత ప్రసిద్ధి చెందిన, గాణాపత్య సంప్రదాయానికి పెట్టింది పేరైన మహారాష్ట్రలో, వివిధ ప్రదేశాల్లో కొలువుతీరి ఉన్నాయి. ఇవి స్వయంభూ వినాయక ఆలయాలు. ఈ దేవాలయాల గురించి హిందువుల పవిత్ర గ్రంథాలైన గణేశ్ ముద్గల పురాణాలలో కూడా ప్రస్తావన ఉందని చెప్తారు పెద్దలు.

అష్టగణపతి ఆలయాలు దర్శించుకుంటే సకలకష్టాలు తొలగి, సర్వసుఖాలు కలుగుతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం. ఈ అష్ట గణపతి యాత్రలో మొట్టమొదట చెప్పుకోవలసినది మయూర గణపతి క్షేత్రం.

మయూరగణపతి క్షేత్రం

ఈ క్షేత్రం మహారాష్ట్రలోని బారామతి తాలూకాలోని 'మోర్ గావ్' గ్రామంలో ఉంది. ఈ క్షేత్రంలో ఉండే వినాయకుని 'మయూరేశ్వర్' అని పిలుస్తారు. నిజానికి వినాయకుని వాహనం ఎలుక కదా. కానీ, ఇక్కడ వినాయకుని వాహనం మయూరం (నెమలి). పూర్వం సింధురాసురుడు అనే రాక్షసుడు ఈ ప్రాంతంలోని ప్రజలను, మునులను, దేవతలను నానా కష్టాలు పెడుతూంటే తమను రక్షించమని వినాయకుని ప్రార్థించారు. అప్పుడు వినాయకుడు మయూరవాహనం మీద వచ్చి ఆ రాక్షసుణ్ణి సంహరించి అందరికీ ఆనందం కలిగించాడు. అందుకే ఇక్కడ వినాయకుడు మయూరవాహనం మీద దర్శనమిస్తాడు. హిందీలో మోర్ అంటే 'నెమలి'. అందుకే ఈ స్వామిని 'మోరేశ్వర్' అని పిలుస్తారు. అరణ్యవాసకాలంలో పాండవులు ఈ స్వామిని పూజించారని, వారు పూజించిన అసలైన వినాయక విగ్రహం, ప్రస్తుతమున్న విగ్రహానికి వెనుకన ఉంటుందని చెప్తారు. ఈ ఆలయం చూడడానికి హిందూ ఆలయంలా కాక నాలుగువైపులా మినార్లతో ఒక మసీదు మాదిరిగా కనిపిస్తుంది. అప్పట్లో తురుష్క చక్రవర్తుల దాడులు ఎక్కువగా జరిగేవని ఆ దాడుల నుంచి కాపాడడం కోసం ఈ ఆలయాన్ని అలా కట్టారనీ చెప్తారు. ఈ క్షేత్రంలో వినాయకచవితినాడు, విజయదశమినాడు ఎంతో వైభవంగా ఉత్సవాలు జరుగుతాయి.

సిద్ధివినాయక క్షేత్రం

ఈ క్షేత్రం అహ్మదునగర్ జిల్లాలోని 'శ్రీగొండ' పట్టణానికి సమీపంలోనున్న చిన్నకొండమీద ఉంది. ఈ ఆలయం మొట్టమొదట శ్రీ మహావిష్ణువు చేత నిర్మించబడిందని, ఆ తరువాత ఈ ఆలయాన్ని పీష్వాలు నిర్మించారని స్థలపురాణం చెప్తోంది. సాధారణంగా వినాయకుని తొండం ఎడమ వైపునకు తిరిగి ఉంటుంది. కానీ ఇక్కడి వినాయకుని తొండం మాత్రం కుడిచేతి వైపునకు తిరిగి ఉంటుంది. అదే ఈ వినాయకుని ప్రత్యేకత. ఇక్కడ స్వామివారు సిద్ధి, బుద్ధి సమేతుడై కొలువుతీరి ఉంటాడు.

పూర్వం మధు, కైటభులనే రాక్షసులను సంహరించడం కోసం శ్రీమహావిష్ణువు ఈ వినాయకుని సహాయం తీసుకున్నాడనీ, అందుకు కృతజ్ఞతగా శ్రీమహావిష్ణువే స్వయంగా ఈ లంబోదరుణ్ణి ఇక్కడ ప్రతిష్ఠించి, ఆలయం నిర్మించాడనీ స్థల పురాణం చెప్తుంది. వినాయకుడి వరం వలన కార్యసిద్ధి జరిగింది కాబట్టి ఈ ప్రాంతం సిద్ధక్షేత్రంగా ప్రసిద్ధి చెందింది. ఈ ఆలయానికి ఒక్క ప్రదక్షిణ పూర్తి చేయాలంటే సుమారు అరగంట సేపు కొండ చుట్టి రావాల్సి ఉంటుంది. అయినా కోరిన కోరికలు తీర్చే స్వామి, పనులను సానుకూల పరిచే కార్యసిద్ధి గణపతి కనుక, భక్తులు ఎంతో భక్తిగా, శ్రమకు వెనుకాడకుండా, గిరి ప్రదక్షిణం చేసి మొక్కులు తీర్చుకుంటారు.

వరద వినాయక క్షేత్రం

పూణె నగరానికి ఎనభై కిలోమీటర్ల దూరంలోని 'మహద్' గ్రామంలో వెలిసిన స్వామి వరదవినాయకుడు. పూర్వం ఈ ప్రాంతాన్ని రుక్మాంగదుడు అనే రాజు పాలించేవాడు. ఒకరోజు రుక్మాంగదుడు భార్యాసమేతుడై ఈ గ్రామంలోని 'వాచక్నవి' దర్శనార్థం వచ్చాడు. రుషిపత్ని మహారాజుని, అతడి వైభోగాన్ని చూసి అతడి మీద మనసుపడుతుంది. మహారాజు ఆమె కోరికను సున్నితంగా తిరస్కరించి వెళ్లిపోతాడు. ఈ సంగతి తెలిసి ఇంద్రుడు మహారాజు రూపంలోవచ్చి రుషిపత్నితో కలుస్తాడు. ఆ కారణంగా 'గృత్సమధుడు' అనే పుత్రుడు కలుగుతాడు.

మోరేశ్వర్ | సిద్ధివినాయక

చింతామణి | మహాగణపతి

అతను పెరిగి పెద్దవాడయ్యాక, తన జన్మరహస్యం తెలుసుకుని వినాయకుని గురించి తపస్సు చేస్తాడు. వినాయకుడు ప్రత్యక్షమై ఏం కావాలో కోరుకోమంటాడు. 'అందరి పాపాలు పోయేలా నువ్వు ఇక్కడ ఉండాలి' అన్నాడు గృత్సమధుడు. అతడి భక్తికి మెచ్చిన వినాయకుడు అక్కడ స్వయంభువుడుగా వెలిసాడు. అదే వరదవినాయక క్షేత్రం. ఈ ఆలయంలోని దీపం కొన్ని శతాబ్దాల నుంచీ అఖండంగా వెలుగుతూనే ఉందని చెప్తారు.

గిరిజాత్మజ్ వినాయక క్షేత్రం

పూణేకు 90 కి.మీ.ల దూరంలో ఉన్న 'లేన్యాద్రి' పర్వతంమీద, బౌద్ధగుహల మధ్యన ఉన్న ఆలయమే 'గిరిజాత్మజ వినాయక ఆలయం'. పార్వతీదేవి ఇక్కడ 12 సంవత్సరాలు తపస్సు చేసిన తర్వాతే నలుగుపిండితో చేసిన బాలగణపతికి ప్రాణం పోసిందనీ, తనకు కౌమారప్రాయం వచ్చేవరకూ గణపతి తన తల్లితో

ష్ట గణపతి క్షేత్రాలు

కలిసి ఇక్కడే ఉన్నడనీ స్థల పురాణం చెప్తోంది. ఎత్తైన కొండ మీద గుహలో కొలువుతీరాడు స్వామి. స్తంభాలు లేకుండా కేవలం ఏకశిలనే ఆలయంగా మలిచి మెట్లు నిర్మించారు. 307 మెట్లు ఎక్కి ఆలయానికి చేరుకోవాలి. నడవలేనివారి కోసం డోలీల సౌకర్యం కూడా ఉంటుంది. విద్యుద్దీపాల అవసరం లేకుండా పగటివేళలో సూర్యకిరణాలు ఆలయంలో పడేలా నిర్మించడంచేత ఈ స్వామిని చక్కగా దర్శించుకోవచ్చు.

చింతామణి గణపతి క్షేత్రం

షోలాపూర్–పూణె మార్గంలో, పూణేకు 22 కిలోమీటర్ల దూరంలో ఉన్న



వరదవినాయక | గిరిజాత్మజ

విఘ్నహర్ వినాయక | బల్లాలేశ్వర్

'థేవూర్' గ్రామంలో వెలిసాడు చింతామణి గణపతి. ఈ గ్రామంలో కపిల మహాముని కొంతకాలం తపస్సు చేసాడట. ఆయన దగ్గర భక్తుల కోరికలు తీర్చే 'చింతామణి' అనే మణి ఉంది. ఓసారి ఈ ప్రాంతాన్ని పాలించిన అభిజిత్ మహారాజు కుమారుడు 'గుణ' కపిలమహర్షి ఆశ్రమానికి వచ్చి ఆ మణి ప్రభావాన్ని గుర్తిస్తాడు. ఆ మణిని అపహరించుకొని వెళ్ళిపోతాడు. దాంతో కపిలమహర్షి గణపతి సాయంతో ఆ రాజును జయిస్తాడు. ఆ మణిని తిరిగి పొందుతాడు. స్వామివారి అనుగ్రహంతో వచ్చిన ఆ మణిని తిరిగి గణవతి మెడలో అలంకరిస్తాడు. అప్పటి నుంచి ఈ గ్రామం 'కదంబనగర్' గానూ, ఈ స్వామి 'చింతామణి గణపతి' గానూ ప్రసిద్ధి పొందాడు. రాజుతో యుద్ధం కదంబ వృక్షం దగ్గర జరిగిన కారణంగా, ఆ ప్రాంతాన్ని కదంబ తీర్థం అని కూడా పిలుస్తారు. ఈ ఆలయాన్ని పీష్వాల కాలంలో నిర్మించారు.

మహాగణపతి క్షేత్రం

రంజన్ గావ్ గ్రామంలో కొలువుతీరిన ఈ 'మహాగణపతి' పరమేశ్వరుడే స్వయంగా ప్రతిష్ఠించిన స్వామి. త్రిపురాసుర సంహార కాలంలో పరమేశ్వరుడు కూడా ఈ గణపతిని తలచుకుని, రాక్షసునితో యుద్ధం చేసి, అతడిని సంహరించాడని పురాణ కథనం. అందుకు ప్రతిగా శివుడే ఈ 'మహాగణపతిని' ఇక్కడ ప్రతిష్ఠించాడని గణేశపురాణం చెబుతుంది. దక్షిణాయనంలో సూర్యకిరణాలు నేరుగా ఈ విగ్రహంమీద పడడం ఈ క్షేత్రం ప్రత్యేకత. 18వ శతాబ్దంలో పీష్వాలు ఈ ఆలయాన్ని పునర్నిర్మించారు. సిద్ధి, బుద్ధి సమేతుడై పద్మంలో కొలువు తీరి ఉంటాడు స్వామి.

విఘ్నహర్ వినాయక క్షేత్రం

ఓఝూర్ పట్టణంలో కుకడి నది ఒడ్డున ఉంది ఈ ఆలయం. ఆలయంలో సిద్ధి, బుద్ధి సమేతుడై కొలువుతీరి ఉంటాడు స్వామి. పూర్వం ఈ ప్రాంతంలో విఘ్నాసురుడు అనే రాక్షసుడు మునులను హింసిస్తూంటే, ఆ బాధలు భరించలేని ఆ మునులు తమను కాపాడమని వినాయకుని ప్రార్థించగా వినాయకుడు ఆ రాక్షసునితో యుద్ధం చేస్తాడు. వినాయకుని గెలవడం తనవల్ల కాదని గ్రహించిన ఆ రాక్షసుడు ఆయన శరణుకోరి, తన పేరుమీద ఇక్కడే కొలువుతీరమని వేడుకుంటాడు. అతడి కోరిక ప్రకారం గణపతి అక్కడ స్వయంభూ మూర్తిగా వెలిసాడు. అందుకే ఈ స్వామిని 'విఘ్నహర్ వినాయక్' అని అంటారు. అప్పట్లో ఈ స్వామికి మునులే ఆలయం కట్టించారని, ఆ తరువాతి కాలంలో 'చిమాజి' ఆ ఆలయాన్ని పునర్నిర్మించాడని చారిత్రిక కథనాలు చెప్తున్నాయి. బంగారుపూతతో మిలమిల మెరుస్తూ ఆకర్షణీయంగా ఉంటుంది ఆలయశిఖరం.

బల్లాలేశ్వర క్షేత్రం

పూణేకి 100 కిలోమీటర్ల దూరంలో ఉంది పాలి క్షేత్రం. అష్ట వినాయక క్షేత్రాలలో భక్తుడి పేరుమీద వెలసిన స్వామి ఈ బల్లాలేశ్వరుడు. పూర్వం ఈ గ్రామం పేరు 'పల్లిపుర్'. ఈ గ్రామానికి చెందిన వర్తకుడు కల్యాణ్ సేఠ్. అతని కుమారుడు బల్లాల్. బల్లాల్ గణపతికి మహాభక్తుడు. బల్లాల్ తన స్నేహితులతో కలసి అడవికి వెళ్లి అక్కడున్న రాతి వినాయకుని పూజించి, రోజూ ఆలస్యంగా ఇంటికి వచ్చేవాడట. ఈ విషయం తెలుసుకున్న అతని స్నేహితుల తల్లిదండ్రులు బల్లాల్ కారణంగానే తమ పిల్లలు కూడా కొండలు, గుట్టలు పట్టుకొని తిరుగుతున్నారని కల్యాణ్ సేఠ్‌కు ఫిర్యాదు చేసారు. అలా ఇతరులు తనను వేలెత్తి చూపడంతో కోపం వచ్చిన సేఠ్ 'బల్లాల్'ను అడవికి తీసుకునివెళ్లి,అక్కడ అతన్ని ఒక చెట్టుకి కట్టి స్పృహతప్పేలా కొట్టి, అతడు పూజించే రాతివిగ్రహాన్ని విసిరేసి వెళ్లిపోయాడు. అలా ఆపదలో పడిపోయిన బల్లాల్, వినాయకుని ప్రార్థించాడు. తన భక్తుడు ఆపదలో ఉండడంతో వినాయకుడు వచ్చి బల్లాల్ కట్లువిప్పి, విడిపించి, ఏ వరం కావాలో కోరుకోమన్నాడు. 'ఈ రాతిలోనే నువ్వు ఉండాలి' అని కోరుకున్నాడు. భక్తుని కోరిక మేరకు వినాయకుడు ఆ రాతివిగ్రహంలో ఐక్యమయ్యాడు. ప్రస్తుతం ఆలయంలో ఉన్న విగ్రహం అదే. ముందు ఈ ఆలయాన్ని చెక్కలతో నిర్మించారు. ఈ ఆలయం వెనుక దుండి వినాయకును విగ్రహం ఉంటుంది. బల్లాల్ తండ్రి విసిరిపారేసిన రాతి వినాయక విగ్రహమే దుండి వినాయక విగ్రహం. భక్తులు ముందుగా దుండి వినాయకుని దర్శించిన తరువాత ప్రధాన ఆలయంలోని వినాయకుని దర్శిస్తే స్వామిని దర్శించిన ఫలితం లభిస్తుందని చెప్తారు. భక్తుడైన బల్లాల్ కోరిక మేరకు వెలిసాడు కాబట్టి ఈ వినాయకుని 'బల్లాలేశ్వర్' అని పిలుస్తారు.

మహారాష్ట్రలోని పూణే నుంచి ఈ అష్టవినాయక యాత్ర చేయడం సౌకర్యంగా ఉంటుంది. అన్ని ప్రాంతాల నుంచి పూణేకి రైలు, విమాన, బస్సు సౌకర్యాలున్నాయి. మహారాష్ట్ర పర్యాటక శాఖ ఈ యాత్ర కోసం ప్రత్యేక ఏర్పాట్లు కూడా చేస్తోంది. ముంబై, షోలాపూర్ నగరాల నుంచి అయితే అష్టవినాయక క్షేత్ర దర్శనం ప్యాకేజీ బస్సులు కూడా ఉన్నాయి.

మావూరు విజయలక్ష్మి, 9160370290

బాలదైవంగా ఉద్భవించి దేవతాగణంలో విశేష పూజనీయ స్థానం పొందాడు వినాయకుడు. పురాణాలు ఆయనను ఎంతగానో ప్రశంసించి, స్తుతించాయి. ఏ దైవాన్ని పూజించాలన్నా బుద్ధిరాశి, శుభగుణ సంపన్నుడైన ఆయనను తొలుత అర్చిస్తారు. ఇతర దేవతల్లో చిన్నవాడైనా బుద్ధిలో బృహస్పతి లాంటివాడు. అందుకే పంచ మహాదేవతల్లో (విష్ణువు, శివుడు, సూర్యుడు, భగవతి) ఒక్కడయ్యాడు. తన సర్వజ్ఞతతో రుగ్వేదకాలంలో దేవతలకు ఆచారత్వం వహించిన ఆ దైవమే పురాణాల కాలానికి గజముఖుడుగా, వినాయకుడిగా, గణపతిగా రూపాంతరం చెందాడని ఆధ్యాత్మికవేత్తలు చెబుతారు. వినాయకోత్పత్తిపై అనేక పౌరాణిక గాథలు ప్రచారంలో ఉన్నప్పటికీ అన్నింటిలో గల సామాన్య లక్షణం మట్టిగా కనిపిస్తుంది. పార్వతీమాత అభ్యంగన స్నాన సమయంలో నలుగు పిండితో రూపొందించిన బొమ్మకు ప్రాణప్రతిష్ఠ చేసినదే ప్రాచుర్యంలో ఉంది.

'హస్తానక్షత్ర సంజాతం విఘ్నేశ్వరం గజాననం
పార్వతీ హృదయాంబోధి సోమం సదా స్మరామ్యహం'

ఎలాంటి పూజ, వ్రతమైనా,యజ్ఞయాగాది క్రతువులైనా తొలి పూజ ఆయనకే. యజ్ఞత్వం, దైవత్వం, మంత్రత్వం, ద్రవ్యత్వం..అనే నాలుగు అంశాలతో కూడినదే గణపతి ఆరాధన. ముక్కోటి దేవతల్లో ఆయనకు దక్కిన అరుదైన గౌరవం. బ్రహ్మవిష్ణురుద్రాది దేవతలు తమ విశ్వరక్షణ కార్యకలాపాల ఆరంభంగా గణేశుడిని పూజిస్తారని శివమహాపురాణం పేర్కొంటోంది. సకల దేవతల పూజలను అందుకొనే గణపతిని వేదం 'బ్రహ్మణస్పతి'గా ప్రస్తావించింది. శ్రీకృష్ణుని సలహా ప్రకారం పాండవులు వినాయక వ్రతం చేసి విజయం సాధించారని స్కంద పురాణం పేర్కొంది.

'గణం' అంటే సమూహం.అనేక గణాల మేలు కలయికైన సృష్టిని నడిపే లోకనాయకుడు గణాధిపుడు. 'గణ' అనే ధాతువుకు లెక్కించడం అనే అర్థం కూడా ఉంది.ఆయన ప్రతి విషయాన్ని సూక్ష్మంగా, జాగ్రత్తగా ఆలోచిస్తాడు. అనేకంగా వ్యాపించి ఉన్న గణాలను ఏకోన్ముఖం చేసే మహా చైతన్యమూర్తి గణపతి. 'గణ'పతిగా నలుగురిని కలిపి, వారితో తాను కలిసి పని చేసి, పనిచేసే నేర్పును అలవరిచాడు. అదే 'గణేశ విద్య'. సంఘటన శాస్త్రాన్నే 'గణేశ విద్య'గా వ్యవహరిస్తారు.

శక్తి,యుక్తి, ఆనందం, ఐశ్వర్యం అనే అంశాల పరిపూర్ణతత్వమే గణపతి రూపం. విష్ణుతేజస్సు, బ్రహ్మ యశస్సు, ఈశ్వరుడి ఓజస్సు ఏకీకృతమై విలసిల్లే విరాట్ మంగళమూర్తిగా విశ్వ గణపతి ప్రకటిత మయ్యాడు. ఆనందమే గణేశుడి రూపమని శ్రీ విద్యార్ణవతంత్రం పేర్కొంది. బ్రహ్మ, బ్రహ్మాండ పురాణాలు గణపతి గాథలను విపులంగా ప్రస్తావించాయి. రుగ్వేదంలో గణపతి ప్రస్తావన కనిపిస్తుంది. పరమేశ్వరుడు, పరాశక్తి ఏకీకృతంగా ప్రకటించిన ప్రసన్న భావమే 'గణపతి' స్వరూపం అని బ్రహ్మాండపురాణం పేర్కొంటోంది. ఆయనను ప్రణవనాద స్వరూపుడిగా, శబ్దబ్రహ్మ ఆకృతిగా ముద్గల పురాణం, లోకరక్షకుడిగా గణేశపురాణం, సమస్త లోకానికి ఆధారశక్తిగా గణేశగీత చెబుతున్నాయి.

భవిష్యోత్తర పురాణాన్ని అనుసరించి, వినాయక చవితి పర్వదినాన్ని మధ్యాహ్నవ్యాప్తి ('పూజావ్రతేషు సర్వేషు మధ్యాహ్నవ్యాపినీ తిథిః') గల చవితి తిథినే గ్రహించాలి. ఒకవేళ చతుర్థ తిథి మధ్యాహ్న వ్యాప్తిని లేకపోతే ముందు తిథి (తదియ)ని ప్రామాణికంగా తీసుకోవాలి. చవితి ఆది, మంగళవారాలలో వస్తే ప్రశస్థమని చెబుతారు. భాద్రపద శుద్ధ చవితిని వరద చతుర్థి అంటారు. వేదజ్ఞులు సాధారణంగా శ్రావణ పూర్ణిమ నాడు ఉపాకర్మ నిర్వహిస్తే, సామవేదజ్ఞులు ఈ చవితి నాడే దానిని ఆచరిస్తారు. ఆయన బాల, తరుణ, భక్తి, వీర, శక్తి, ధ్వజ, సిద్ధి, ఉచ్ఛిష్ట, విఘ్న, క్షిప్ర, హేరంబ, లక్ష్మీ, మహా, విజయ, నృత్య, ఊర్ధ్వ, ఏకాక్షర, వర, త్ర్యక్షర, క్షిప్రప్రసాద, హరిద్రా, ఏకదంత, సృష్టి, ఉద్దండ, రుణవిమోచన, దుండి, ద్విముఖ, త్రిముఖ, సింహ, యోగ, దుర్గ, సంకటహర గణపతిగా (ముప్పయ్ రెండు రూపాలుగా) పూజలు అందుకుంటున్నాడు.

గణేశుడిని ఇరవై ఒక్క (ఏకవింశతి) పత్రాలతో పూజిస్తారు. పంచ భూతాలు, పంచకర్మేంద్రియాలు. పంచజ్ఞానేంద్రియాలు, పంచ తన్మాత్రాలు, సాధకుడి మనసు... వెరసి 21 మార్గాల ద్వారా దేహమనే దేవాలయంలోకి గణపతిని ఆవాహన చేసుకోవడమే పత్రిపూజ పరమార్థంగా చెబుతారు. వినాయకుడు హరిహర అభేదకుడు. శ్రీహరి పది అవతారాలు, మహేశ్వరుడి ఏకాదశ (11) రూపాలకు ఈ 21 రకాల పత్రి ప్రతీకలుగా పేర్కొంటారు.

ప్రకృతిని భగవత్ స్వరూపంగా భావించి ఆరాధించడం వినాయక వ్రత విధానంగా చెబుతారు. ఆయన రూపుదాల్చిందీ వర్ష రుతువులోనే. ఈ కాలం ప్రకృతి ఆకులు, పూలతో హరితమయంగా ఉంటుంది. భూమిని, ప్రకృతిని కాపాడుకుంటే అవి మనల్ని కాపాడతాయన్నది చవితి అందించే ప్రధాన సందేశం. ఆదిదేవుడిని అర్చించే.. మాచీ పత్రం, బృహతీపత్రం (ములగ), బిల్వ (మారేడు), దూర్వాయుగ్మం (గరిక), దత్తూర (ఉమ్మెత్త), బదరీ (రేగు), అపామార్గ (ఉత్తరేణి), తులసీ పత్రం, చూతపత్రం (మామిడి), కరవీర (గన్నేరు), విష్ణుక్రాంత (అవిసె), దాడిమీ (దానిమ్మ), దేవదారు, మరువక, సిందూర (వావిలాకు), జాజి, గండకీ (కామంచి), శమీ (జమ్మి), అశ్వత్థ (రావి), అర్జున (మద్ది), అర్క (జిల్లేడు) పత్రులన్నీ ఓషధీ గుణాలు కలిగినవే. వీటి ద్వారా అనేక వ్యాధులను నివారించ వచ్చని ప్రకృతి వైద్యం చెబుతోంది. వీటిలోనూ గరిక శ్రేష్ఠమైనది. ఇది చర్మవ్యాధులను నివారిస్తుంది. ఇవన్నీ ఔషధ గుణాలు కలిగినవే.

నిరాడంబరతను నేర్పే వేలుపు వినాయకుడు. భగవంతుడు భక్తసులభుడు అనుకుంటే విఘ్న నాయకుడు ముందుంటాడు. తమలపాకుపై ప్రతిష్ఠించినా సంతోషిస్తాడు.

గణనాథ...

విలువైన నగలు, ఆభరణాలు కోరడు. ప్రకృతిలో లభించే పత్రాలను సేకరించి భక్తితో అర్చిస్తే ఆనందపరవశుడవుతాడు. గణపతిని విద్యాదేవతగా భావించి పూజిస్తారు. భాద్రపద శుద్ధ చవితినాడు గణాధిపత్యం సిద్ధించడంతో ఆనాడు భక్తజనులు షోడశోపచారాలతో ఆయనను అర్చిస్తున్నారు. వినాయకుడి మరుగుజ్జు రూపం చూచి నవ్విన చంద్రుడిని ఆరోజు దర్శించిన వారు నీలాపనిందలు పాలవుతారన్నది పార్వతీదేవి శాపం. అయితే శ్యమంతకోపాఖ్యానం కథ చెప్పుకొని స్వామివారి పూజాక్షితలు శిరస్సునదాలిస్తే దోష పరిహారమవుతుందని విష్ణు పురాణం ***(సింహ ప్రసేన***

మవధీత్సింహో జాంబవతా హతః/సుకుమారక మారోదీస్తవ హ్యేషః శ్యమంతకః) పేర్కొంది. వినాయకుడిని అర్చించిన తరువాత ఆ ప్రతిమకు ఉద్వాసన (నిమజ్జనం) చెబుతారు. కొన్ని ప్రాంతాల్లో ఆ ప్రతిమ(ల)ను ధాన్యాగారంలో భద్రపరచే ఆచారమూ ఉంది. గాదెలో ధాన్యం అక్షయమై ఉండాలనే వాంఛతో సిద్ధి వినాయకుడి ప్రతిమను అలా ఉంచుతారు. దానివల్ల ఆయన వాహనం మూషిక సంతతి ధాన్యానికి నష్టం చేయవని నమ్మకం.

వినాయక పర్వదినంలో ఆధ్యాత్మిక విషయాలతో పాటు ఎన్నో సామాజిక, వ్యక్తిత్వ వికాస అంశాలు అంతర్లీనంగా ఉన్నాయి. గజాననుడు యోగులకు పరబ్రహ్మ, నర్తకులకు నాట్యాచార్యుడు, భాగవతులకు గానమూర్తి, విద్యార్థులకు విద్యాగణపతి, భక్తులకు సంకటహారకుడు, సర్వసిద్ధి ప్రదాత. ఆయన శైలి వ్యక్తిత్వ వికాసానికి నిదర్శనం. ముఖ్యంగా... తల్లిదండ్రులను సేవించడానికి మించిన తీర్థాలు లేవని ఆయన వృత్తాంతం చాటి చెబుతోంది. మాతాపితరుల ప్రదక్షిణంతోనే సర్వలోక ప్రదక్షిణ చేసి, గణాధిపత్యాన్ని సాధించిన బుద్ధిశాలి, వివేక చూడామణి. కన్నవారిని నిరాదరించే సంతతి గ్రహించవలసిన అంశం.

విఘ్నాలు తొలగేందుకు ఆయనను అర్చించడంతో పాటు ఆయన లోకానికి అందించిన వ్యక్తిత్వ వికాస కోణంలోని సందేశాన్ని అవగాహన చేసుకోవలసి ఉంది. గెలవాలని సంకల్పం ఉంటే సాధించలేనిది లేదని, స్వీయ లోపాలు పెద్ద సమస్య కాబోదని లోకానికి చాటి చెప్పాడు. తన స్థూల కాయానికి, అతికించిన గజముఖానికి వగచలేదు. కుశాగ్రబుద్ధితో ఆ లోపాన్ని అధిగమించి నర్వలోకాల మన్ననలు అందుకుంటున్నాడు. శారీరకంగా లోపాలను అధిగమించి ప్రతికూలతలను అనుకూలంగా మార్చుకొని గణాధ్యక్ష స్థానాన్ని అధిష్ఠించాడు. మాతాపితరులను ప్రత్యక్ష దైవాలుగా భావించిన మార్గదర్శకుడు. మాతృ వందనంతో సర్వదేవతా వందనం చేసిన వినయశీలి. 'గణ'పతి అయినలుగురిని కలిపి, వారితో తాను కలిసి పని చేసి, పనిచేసే నేర్పును అలవరిచాడు. 'గణేశ్ విద్య' అంటే అదే. సంఘటనశాస్త్రాన్నే 'గణేశ్ విద్య'గా వ్యవహరిస్తారు. వ్యాసభగవానుడు చెబుతుంటే విని భారతాన్ని రాయడంలోనే గజాననుడి సర్వవిద్యా పారంగత్వం, కుశాగ్రబుద్ధి వెల్లడవుతుంది.

గజాననుడి అవయవ విశిష్టతను ఆధ్యాత్మికవేత్తలు వివిధ కోణాల్లో, అర్థాల్లో విశ్లేషించవచ్చు, విశ్లేషించారు. ఉదాహరణకు, కళ్లు ఎంత పరిమాణంలో ఉన్నాయన్నది కాదని, ఎంత నేర్పుగా, నిశితంగా పనిచేస్తున్నాయన్నది ముఖ్యమని చిన్నచిన్న కళ్లు విశదీకరిస్తాయి. ఎవరేమి చెప్పినా వినాలనే విషయాన్ని తన పెద్ద చెవుల ద్వారా చాటి చెప్పాడు. సాధనం చిన్నదే అయినా దానితోనే పెద్ద కార్యాలు సాధించగలమనే విషయాన్ని వాహనం మూషికాన్ని చూచి నేర్చుకోవాలి..

వివిధ వర్గాల మధ్య సుహృద్భావం, జాతీయ భావాల పెంపునకు గణపతి నవరాత్రి ఉత్సవాలు తోడ్పడతాయన్న భావనతో వీరశివాజీ ఈ ఉత్సవాలను ఘనంగా, బహిరంగ నిర్వహణకు శ్రీకారం చుట్టారు. ఆయన తరువాత ఉత్సవ నిర్వహణకు కొంత ఆటంకం కలిగినా స్వరాజ్య సమరం సమయంలో నేతలు దానిని అందిపుచ్చుకున్నారు. బాలగంగాధర తిలక్ గణపతి నవరాత్రులను వైభవంగా నిర్వహించిన సంగతి తెలిసిందే. అప్పటి వరకు ఇళ్లకే పరిమితమైన ఈ పూజలు ఆయన ఆధ్వర్యంలో సామూహిక ఉత్సవంగా రూపుదిద్దుకుంది. అలా మైదానాలలో, కూడళ్లలో విగ్రహాలు ప్రతిష్ఠించి పూజాదికాలు నిర్వహించి నిమజ్జనం చేసే ఆనవాయితీ నేటికీ కొనసాగుతోంది.

వినాయక ఆరాధన మన దేశానికే పరిమితం కాదు. నేపాల్, భూటాన్, టిబెట్, చైనా, కంబోడియా, జపాన్, ఇండోనేసియా, సింగపూర్ వంటి దేశాలో ప్రాచీన కాలం నుంచి గణపతి ఆరాధన ఉండేది. పలుదేశాల్లో ఇప్పటికీ ఆరాధన కొనసాగుతోంది. జావా, బాలి, బోర్నియా, బర్మా, కంబోడియా, జపాన్, థాయ్‌లాండ్, టిబెట్, సింగపూర్ వంటి తూర్పు, ఆగ్నేయదేశాలలో పురాతన కాలనాటి వినాయక విగ్రహాలు దర్శనమిస్తాయి. ఇండోనేసియా కరెన్సీపై గణపతి బొమ్మ దర్శనమిస్తుంది.

వినాయకుడు ప్రకృతి ప్రియుడు. అందుకు తగినట్లుగానే పర్యావరణ పరిరక్షణను దృష్టిలో పెట్టుకొని మట్టితో తయారైన వినాయక ప్రతిమ(ల)ను అర్చించడం ఉత్తమం. విగ్రహాల తయారీలో రసాయనాల వాడకం ఎక్కువ కావడం పర్యావరణానికి ముప్పుగా పరిణమిస్తోంది. ముఖ్యంగా నిమజ్జన సందర్భాలలో సరస్సులు, చెరువులు కాలుష్య కాసారాలుగా మారుతున్నాయి. ఈ నేపథ్యంలో అలాంటి విగ్రహాల తయారీని మానుకోవాలని ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు హితవు చెబుతూ ఉద్యమిస్తున్నాయి. 'ప్రకృతిని, పర్యావరణాన్ని ప్రేమించాలి. దాంతో చెలిమి చేయాలి, కాపాడుకోవాలి. నా రూపమైన ప్రకృతిని ప్రేమించి, ఆరాధించండి. అది సర్వదా, సర్వధా రక్షిస్తుంది' అనే సందేశాన్ని గ్రహించవలసి ఉంది.

'తత్పురుషాయ విద్మహే
వక్రతుండాయ ధీమహి
తన్నోదంతిః ప్రచోదయాత్'

డా॥ ఆరవేల్లి జగన్నాథస్వామి
సీనియర్ జర్నలిస్ట్

తాత్వి'కత'ల

డి.కామేశ్వరి. ఈ పేరు ఎక్కడో విన్నట్లుందా?

ఏ కథల పుస్తకమో గుర్తుకొచ్చిందా? నవల ఏదైనా మీ మదిలో మెదిలిందా?

కథలు, నవలలు అనగానే మన తలుపులోకి వచ్చే అతికొద్దిమంది రచయిత్రుల్లో ఈమె తప్పకుండా ఉంటారు.

ఆ రచనల్లో ఒక అందమైన పేరు 'పద్మనయన'. కథలో మాత్రం అందచందాలేవీ ఉండవు. కఠిన వాస్తవాలుంటాయి.

'రైళ్లల్లో, బస్సుల్లో లేడీస్ ఫస్ట్ అంటూ చోటు ఇచ్చి మీరు నిలబడుతుంటారే! అలాంటిది – ఈ ఉద్యోగం నాకు ఇవ్వడానికి మీరు కొంచెం...' అంటూ ఓ అమ్మాయి ఒక అబ్బాయిని అడుగుతుంది. అతను సంకటస్థితిలో పడిపోతాడు!

ఆమే ఏం అడిగిందీ? అతను చివరికి చేసిందేమిటీ అనేది కథ మొత్తం తెలిసీ తెలియనంత రీతిన కొనసాగుతుంది.

తెలుసుకోవాలని అనుకుంటే ఆ రచనను చదివి తీరాల్సిందే!

ఇటువంటి ఉత్కంఠలు కామేశ్వరికి అలవాటు. దాన్ని సాగిస్తూనే ఎన్నెన్నో రాశారు. ఆ రోజుల్లో. ఆ కథలు వందల్లో, నవలలు పదుల సంఖ్యలో ఉన్నాయి.

రచనపరంగా 'ఇతివృత్త స్పృహ'కు పెట్టింది పేరు. ప్రధానంగా ఆ ఒక్క ప్రత్యేకతే ఆమెను సాహితీరంగాన ఉన్నతంగా నిలబెట్టింది.

లేకుంటే... ఉత్తమ రచయిత్రి పురస్కారం వరసబెట్టి మూడు నిర్దేశిత సంవత్సరాల్లో ఆమెకే ఎందుకొస్తుంది? అదీ తెలుగు విశ్వవిద్యాలయం నుంచి.

మద్రాసు తెలుగు అకాడమీ అవార్డు ఆమెనే ఎందుకు వరించి వస్తుందీ?

నవలకు గోపీచంద్ పేరిట ఉన్న పురస్కృతికి ఆమే ఎందుకు ఎంపికవుతారు?

స్వస్థలం కాకినాడ ప్రాంతం. పుట్టిన సంవత్సరం 1935.

మరెంతో విశేషం – సుశీలా నారాయణరెడ్డి అవార్డూ కామేశ్వరికి లభించడం. ఆ ఘట్టానికి ఇది రజతోత్సవ పరిపూర్ణవేళ!

డి.కామేశ్వరి

పెళ్లయ్యాక, భర్త ఉద్యోగరీత్యా చాలాకాలం ఒడిశాలో ఉన్నారు కామేశ్వరి. ఆయన ఉద్యోగ విరమణ తదుపరి తెలుగునాట స్థిరపడ్డారు.

దాదాపు పాతికేళ్ల వయసులో తొలి రచన చేశారామె. అది వ్యాసం.

అటు తర్వాత కొన్నేళ్లకు మొదటగా నవల రాశారు. మూడక్షరాల శీర్షిక (ఆకలి)తో రాసిన తీరు మనల్ని ఆగకుండా చదివిస్తుంది. ఆపకుండా ఆలోచింపచేస్తుంది.

శైలి ఇదిగో ఇలా...

'లేదమ్మా! నీ మీద కోపం లేదు తల్లీ! ఏ క్రూర జంతువో వెంట తరిమి నిన్ను చంపాలని చూస్తే ఏం చేస్తావ్? దాని బారి నుంచి తప్పించుకోవాలని ఓపిక ఉన్నంత వరకూ పరిగెడతావ్. ఎన్నో రకాలుగా ప్రయత్నిస్తావ్.'

'కానీ... నాన్నా !'

'ఆగమ్మా. నన్ను చెప్పనీయనీ. నువ్వు ఆ సమయంలో ఏం చేస్తావంటే – ఏ ప్రయత్నమూ లాభం లేదని తెలిసినా, అన్ని ప్రయత్నాలూ చేస్తావ్. ఒంటరిగానే ఎదురొడ్డుతావ్. పోరాడాలని చూస్తావ్ చివరిదాకా! ఎలాగూ ప్రాణం పోతుందని అనుకోవు కదా. ఆహుతి అయిపోవు కదా. కానీ ఈ ఆకలి ఉంది చూశావా? అన్నింటిని మించిన క్రూరం తల్లీ అది!'

అసలు ఏం జరిగిందో, ఆ తండ్రి తన కూతురికి ఏమని చెప్పాడో, ఆఖరికి ఏం చేశాడో తెలియాలంటే ఆ కథను చదవాలి మరి!

రచనలకి, వాటిల్లో పాత్రలకి పేర్లు పెట్టడంలో కామేశ్వరిది ప్రత్యేక పంథా. 'జీవితం చేజారనీయకు' అనేది ఒక నవల. 'కాలాన్ని వెనక్కి తిప్పకు' ఈ పేరు ఓ కథది.

అభిమాన భంగం అనే పదం వాడారు. ఆ పేరుతో ఏకంగా కథే రాశారు.

'ఒకే రెమ్మా... రెండు పువ్వులూ' అనేది ఇంకో కథానిక. 'చేదు విషం, జీవఫలం' అనేది వేరొకటి.

నగరంలో నాలుగిళ్లు; పురోగమనానికి పునాది రాళ్లు; మనకెందుకులేద్దూ – ఇవన్నీ ఆనాడు చదువరులను మంత్రముగ్ధం చేసిన కథా రచనలు.

ఉదాహరిస్తే – ఇటువంటివి అనేకం.

ఏదైనా రాయాలంటే – వెళ్లి చూడాలి. అనుభవాలకు తెచ్చుకోగలగాలి. గదిలో బల్లముందు కూర్చొని అదేపనిగా రాయడం రచయితలకు, రచయిత్రులకు సరికాదు. వెళ్లి, చూసి, విని... రాస్తే...

కామేశ్వరి

అదీ కథా వస్తువు అయినట్లు' ఈ ఉద్దేశం బలవడినందునే ఆమె యాత్ర సాహిత్యాన్నీ వెలువరించారు. 'నా విదేశీయాత్రానుభవాలు' అంటూ వాస్తవాలను కళ్లముందు ఉంచారు.

సన్నివేశ చిత్రణపరంగా ముందుగా మనం చెప్పుకోవాల్సింది కామేశ్వరి రచనల గురించే! కలం విహారం చేశారు విస్తృతంగా. అయితే నేల విడిచి సాముచేయని సమాజ అంశాలే అన్నీ! అనుభవ వైశాల్యం ప్రస్ఫుటమవుతుంటుంది.

క్లుప్తత ఉంటుంది. అవసరమైనవుడు విస్తరించడమూ కనిపిస్తుంటుంది. ఏది రాసినా, అది ఏ సాహితీ ప్రక్రియ అయినా జీవన తాత్వికత అంతర్లీన సూత్రం. ఆ కోణంలో కామేశ్వరి ఎంతోమందికంటే ముందున్నారు. ఎన్నో ప్రయోగాలకు ఆద్యులయ్యారు.

ఆమె పెరిగింది గుంటూరులో. పోస్టుగ్రాడ్యుయేట్ అయింది హైదరాబాద్‌లో. రసాయనశాస్త్రంలో మరింత పరిశోధన సాగించాలని అమెరికాకు వెళ్లి వచ్చారు. వృత్తి-బోధన.

సాహిత్యంతోపాటు, సంగీతంలో కూడా ప్రతిభావంతురాలు. కర్ణాటక సంగీత రంగంలో డిప్లొమా చేశారామే.

యోగాభ్యాసం, పరిశోధనల్లో సైతం దిట్ట.

ఆమె వచనంలోనే కాదు – పద్య ప్రక్రియలోనూ పేరొందినవారు. ఆమె రాసిన వాటిలో మూడు శతకాలూ ఉన్నాయి. పద్య ఖండికలూ వెలువడ్డాయి.

వాస్తవాల చిత్రీకరణలో తనకు తానే సాటి. 'గట్టిమేల్ తలపెట్టవోయ్' అనే కథలో ఏం రాశారో చూడండి.

'మంటలు, మంటలు. నల్లని పొగల మధ్యన నాలుకలు చాస్తున్న ఎర్రని మంటలు! వాటి మధ్య నిస్సహాయంగా బస్సు!

కదలలేని ఆ బస్సును మరింత ఆనందంగా కౌగిలించుకున్నాయి మంటలు. మంటలే మంటలు!

కాలుస్తున్న బస్సును సంబరంగా చూస్తున్నారు కొందరు! ఇలాంటి పరిస్థితిలో భవిష్యత్తు అంధకారం అన్నట్లు చుట్టూ నల్లటి పొగ కమ్ముకొన్తోంది!

ఫైరింజన్ గణగణలు. పోలీసుల విజిల్స్.

జనం హాహాకారాలు. బూట్ల చప్పుళ్లు. అవి పోలీసులవే! లాఠీచార్జీలూ, టియర్ గ్యాస్‌లు.

ఆ తర్వాత ఎప్పుడో పరిస్థితి అదుపులోకి వచ్చింది. మంటలు చల్లారాయి. బస్సులు మటుకు అస్థిపంజరాల్లా నిలబడ్డాయి. రోడ్డు నిండా పగిలిన

సీసా పెంకులు! రాళ్లూ రప్పలూ.

అక్కడ కాసేపటికి మనుషులెవ్వరూ లేరు!

ఇంతకీ ఆ బస్సును ఎందుకు తగలబెట్టారు? ఏమో!

దేనికోసం – ఎందుకో, ఏమిటో!'

ఈ విధంగా ఉంటుంది కామేశ్వరి రచనా స్థాయి.

ఎంతో సహజత్వం. ఆమె తొలి రచనలతో నిండిన కథాసంపుటి వానజల్లు; వాటిల్లో ఉమ్మడిగా చూస్తే:

1. నిర్మొహమాటం. ముక్కుసూటితనం. (రచనల్లో)

2. ప్రశంసనీ, విమర్శనీ స్వీకరించడంలో పరిణతి.

3. కథాశిల్పం గురించిన పూర్తి సదవగాహన.

4. ఇరువైపులా ఆలోచించి, ఏ కోణాన్ని ఆ ప్రకారం సమీక్షించి, తగిన ముగింపునివ్వడం.

5. ప్రశ్నలు, వాటికి తగిన స్థాయిలో సమాధానాలు.

6. సమస్యలకు పరిష్కారాల విశదీకరణ. ఉదాహరణలతో ప్రబల ప్రభావం – ఆమెకు సుసాధ్యమైంది.

కామేశ్వరిది నవ్వుముఖం. హుషారుగా ఉండేవారు. రచనల్లో నూతన ప్రయోగాలు చేయాలని పరితపించారామె.

'ఈతరం అమ్మాయిలు' కథ గురించి చివరగా చెప్పుకొందాం.

ఒక అమ్మాయి చెప్తుంది ఆ కథానికలో...

'ఆంటీ! ఆరునెలల పాపని తెచ్చుకున్నాక జీవితానికో అర్థం తెలిసింది. అనాథబిడ్డను తెచ్చి పెంచడంలో ఉండేదంతా తల్లిప్రేమే! ఆ పాప పెరుగుతుంటే ...

చేతితో నాటిన మొక్క ఆకుతొడిగి, మొగ్గ వేసినంత సంతృప్తి. కన్నబిడ్డను పెంచడం ప్రతీ తల్లి చేస్తుంది. ఏమీ కాని ఒక అనాథ బిడ్డని పెంచడంలో ఎంత ఆత్మ తృప్తి ఉందో నా అనుభవంలో తెలుస్తోంది!'

జీవిత దశలకు ఇంత వైవిధ్య రచనా రూపమిచ్చిన దూర్వాసుల కామేశ్వరి నూరు శాతమూ మేటి మహిళ!

జంధ్యాల శరత్‌బాబు
సీనియర్ జర్నలిస్ట్





సవర భాషకు లిపిని అంది

భావాలు మనసులో పుడతాయి. ఇవి ఏదో ఒక భాషలో అల్లుకుంటాయి. "మానవుడు తన భావాలను, కోరికలను బుద్ధిపూర్వకంగా వ్యక్తం చేయడానికి క్రమపద్ధతిలో ఉచ్చరించే ధ్వనుల సముదాయపు విధానం భాష" అని సపేర్ 'లాంగ్వేజ్' అన్న గ్రంథంలో వివరించాడు. తర్వాత కొన్ని వేల సంవత్సరాలకి లేఖన విధానం లేదా భాషకు లిపి వచ్చింది. మానవ పురోగమన దిశలో మనిషి రాయడం నేర్చుకోవడాన్ని గొప్ప పరిణామ క్రమంగా భావించవచ్చును. మాట్లాడటం ఎదుటివారికోసం, రాయడం దూరంగా ఉన్నవారి కోసం. నోటి మాట ఒక్కమారే వినబడుతుంది. చేతివ్రాత చాలాసార్లు చూసి చదవవచ్చును.

లిపి ఒక కోడ్. రాసే వారు తమ భావాలను, అంటే భాషను లిపి కోడ్ లోనికి మార్చి అందిస్తారు. దీనిని చదివే వారు డికోడ్ చేసుకొని చదువుతారు. అందుచేత లేఖక పాఠకులకు సందిగ్ధత లేని అవగాహన ఉండాలి. భాషాధ్వనులను లిపిలోకి తేవాలంటే ధ్వనులకు అక్షర సంకేతాలు కావాలి. దీనికి వర్ణమాల అవసరం.

ఉత్తర భారతదేశం అంతా వ్యాపించివున్న ఆస్ట్రిక్ భాషా వ్యవహర్తలైన ఈ ఆదివాసీలు నేడు అస్సాం, పశ్చిమబెంగాల్, బిహార్, మధ్యప్రదేశ్, ఒరిస్సా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో నివసిస్తున్నారు. వీరిలో 'సోర' భాష మాట్లాడే హిందువులను సవర లేదా శబరి అని వ్యవహరిస్తారు. 1921 సం॥ లెక్కల ప్రకారం వీరి జనాభా 2,10,5110. వీరికి భాష ఉంది (సవర భాష), దానికి లిపి లేదు. 'తెలుగు' భాషలో ఇద్దరే ఆచార్యులున్నారు. ఒకరు నన్నయ్యభట్టు, రెండు గిడుగు రామమూర్తి. వారు చూడని గ్రంథం లేదు. మథించని శబ్దం లేదు. వీరు తెలుగుతల్లి ముద్దుబిడ్డలు అన్నారు విశ్వనాథ సత్యనారాయణ.

రామమూర్తి దుందుభినామ సంవత్సరం, ఆగస్టు 29, 1863న పర్వతాలపేటలో (శ్రీకాకుళం జిల్లా) జన్మించారు (రాజా విక్రమ దేవవర్మ కూడా ఇదే గ్రామంలో జన్మించారు). వీరు వ్యవహారిక భాషా వాదులు. వీరి జన్మదినాన్ని తెలుగుభాషా దినోత్సవంగా జరుపుకుంటున్నాం. వీరు శాసన పరిశోధకులు. అన్నింటికి మించి సవర భాషకు లిపిని, వ్యాకరణాన్ని, నిఘంటువును తయారు చేసిన ఘనులు. 22.01.1940న మరణించేవరకూ సవర భాషా సేవ చేస్తూనే ఉన్నారు.

గిడుగు రామమూర్తి 1880లో మెట్రిక్ ఉత్తీర్ణులైన తరువాత విశాఖపట్నం కలెక్టర్ ఆఫీసులో గుమస్తా పని కోసం నెలకు 15 రూపాయల జీతం, విజయనగరం దగ్గర కోనాడలో నెలకు 25 రూపాయల జీతం, మన్యం ప్రాంతం పర్లాకిమిడిలో 30 రూపాయలు జీతంతో పనిచేశారు. ఎక్కడ పని చేస్తావని అడగ్గా 5 రూపాయలు ఎక్కువ ఇస్తారనే ఉద్దేశంతో పర్లాకిమిడిలో చేరతానన్నారు రామమూర్తి. వారి ఈ నిర్ణయమే ప్రపంచానికి మొదటి సవర భాషావేత్తను అందించింది.

పర్లాకిమిడిలో ఉద్యోగంలో చేరినప్పటి నుంచి అక్కడ ప్రతి శనివారం జరిగే సంతలో గిరిజనులైన సవరలను చూస్తుండేవారు. వారి ఆకారం, వేషం, భాష అన్నీ వేరుగా కన్పించాయి. వారు లెక్కలు తెలియని అమాయకులు, నిరక్షరాస్యులు. సంతలో వర్తకులు వీరిని ఏ విధంగా మోసగిస్తున్నారో చూశారు. తన అభిరుచి కనుగుణంగా శాసన పరిశోధన చేస్తూ విజ్ఞాన సముపార్జన చేస్తూ కాలం గడపాలా? లేక సవరల అభివృద్ధికి కృషి చేయాలా అని ఆలోచించారు. రామమూర్తి గారిలోని మానవత్వం మేలుకొంది. అమాయకులు, నిరుపేదలు అయిన సవరల జీవితాలను మెరుగు పరచాలను కొన్నారు. వారికి చదువు నేర్పాలనుకున్నారు. వారికి వ్యవహార జ్ఞానం కల్పించాలనుకున్నారు. అందుకు తాను ముందుగా సవరలతో స్నేహం చేయాలి. అందుకోసం సవర భాష నేర్చుకొన్నారు. భాషాశాస్త్రం చదువుకున్నారు. ప్రభుత్వం సవరల కోసం పాఠశాలలు స్థాపించి వారి మాతృభాషలో విద్యాబోధన చేసి, వారిని జన జీవన స్రవంతిలోనికి తెచ్చేవరకు రామమూర్తి కృషిని కొనసాగించారు.

శబర అన్న పదాన్ని జాతి వాచకంగానూ, భాషావాచకం గానూ కూడా వాడుతున్నాం. శబర జనులు మాట్లాడే భాష సవర భాష. తెలుగువారు 'సవర' అంటే, ఓడ్రులు 'శబరో' లేక 'స' ఓర" అంటున్నారు. గిడుగు రామమూర్తి "A Manual of the SO:RA (or Savara) Language" లో 'స' 'ఓర' అన్నదే సరైన ఉచ్చారణ అని అభిప్రాయ పడ్డారు. నేడు సవరలు శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలోని తూర్పు కనుమల్లోనూ, ఒరిస్సాలోని కోరాపుట్, కలహండి, మయూర్‌భంజ్, బాలాసోర్, కటక్, గంజాం, గజపతి జిల్లాల్లోను ఎక్కువగా కనిపిస్తున్నారు.

రామమూర్తి తెలుగు, ఒరియా వచ్చిన 'తవుడు' అనే వ్యక్తిని గురువుగా పెట్టుకొని సవర భాష నేర్చుకుంటూ ఉండేవారు. 1884 నాటికి కొంత భాష అలవడింది వీరికి. ఆ ఏడాదిలో జరిగిన ఓ సంఘటన రామమూర్తి పట్టుదలను పెంచింది. తవుడు గురువు సవర భాష చెపుతూ ఉండగా ఇద్దరు సవర బాలురు కట్టెలు, కొండచీపుళ్లు పట్టుకొని వచ్చారు. వాటిని కొని డబ్బులిచ్చిన తరువాత రామమూర్తి కోరిక మేరకు ఆ బాలురు కాసేపు కూర్చున్నారు. రామమూర్తి వారితో సవర భాషలో మాట్లాడారు. వీరి మాటలకు ఆ బాలురు నవ్వడం ప్రారంభించారు. వచ్చిన సవర బాలురకు ఒకడికి తెలుగు, మరొకనికి ఒరియా కొంచెం తెలుసు. ఛీ ఛీ, ఇవి అసలైన సవర మాటలు కావు, కాపు సవర (తెలుగు పదాలు కలసిన సవర) డొంబొసోర (ఒరియా పదాలు కలిసిన సవర) అని పరిహసించారు. దానితో రామమూర్తి తన మూడు సంవత్సరాల కృషి వృథా అయిందని బాధ పడ్డారు. తరువాత కొండపై నున్న మాళువా సవరలను తెప్పించుకొని తిండి, బట్ట, డబ్బు ఇచ్చి భాష నేర్చుకున్నారు.

సవరలతో స్నేహం చేయడమంటే అదో విన్యాసం. వారు నాగరికులను నమ్మరు. స్నేహం కుదిరితే ప్రాణం ఇస్తారు. స్నేహానికంగీకరించిన సవరలు తేనె, పసుపు, అల్లం, రెండు కొండచీపుర్లు పట్టుకు వస్తారు. వారికి మనం రెండు ఎర్రని కుచ్చుటోపీలు, రెండు కట్టల చుట్టలిచ్చి భోజనం పెట్టాలి. తరువాత వారు గడీ జోన్ (స్నేహితుడు నా) గడీనమ్ (స్నేహితుడు నీ) అని చెప్పి చీపురు పుల్లలను మూడుమార్లు విరిచి పడవేస్తారు. "నేను నీ స్నేహితుడను, నీవు నా స్నేహితుడవు" అని పరస్పరం ఆత్మీయతను ప్రకటించుకోవడం దీన్ని వాళ్లు నేస్తం కట్టడం అంటారు (గిడుగు రామమూర్తి జీవిత చరిత్ర (రచయిత, మనుమడు) జి.వి.రామమూర్తి).

అయితే తవుడు గురువు వద్ద నేర్చుకున్న డొంబొసోరే అంటే ఒరియా తెలుగు పదాలు కలిసిన

గిడుగు రామమూర్తి

ంచిన ఆధునిక అగస్త్యుడు

పండితులయ్యారు.

రామమూర్తి సవర భాష నేర్చుకోవడం కోసం భాషాశాస్త్రాన్ని చదివారు. ఇంగ్లీషు, సంస్కృతం, తెలుగు వ్యాకరణలతోపాటు గ్రీకు, లాటిన్ వ్యాకరణాలు చదివారు. ఆయన మేధస్సు ముందు ప్రపంచ భాషాశాస్త్రవేత్తలు తలలు వంచవలసిందే. 1890 నాటికే సవర భాషలో డల్‌లూ గమజ్ గు-అరి-నేబఞజి (చెట్లు రోదిస్తున్నాయి) మొదలైన మాళువ సవరలు పాడిన పాటలను రాసుకున్నారు. వీటిని బడిపిల్లల చేత పాడించేవారు. అయితే ఈ కృషికి రాజావారి తోడ్పాటు గానీ, ప్రభుత్వ సహాయంగానీ లభించలేదు. ఆయన తమ సొంత ధనాన్ని వెచ్చించి పర్లాకిమిడి ప్రక్కన గల గ్రామాల్లో గ్రాంటు బడులు పెట్టి గ్రాంట్ కోసం ప్రయత్నించారు.

1894లో గవర్నర్ పర్లాకిమిడి రాగా వారిని సన్మానించి సవరల విద్యాభివృద్ధి కోసం ప్రభుత్వం వారు బడులు పెట్టవలసిందిగా కోరుతూ ఒక మెమోరాండం సమర్పించారు. కాని ఆ సభకు వచ్చిన గంజాం కలెక్టర్ మెకార్ట్నీ గవర్నర్ భోజన సమయంలో ఇలా వివరించాడు ''రామమూర్తి పంతులు పిచ్చివాడు, స్థిమితంగా జీవిస్తున్న సవరలకు లేనిపోని ఆశలు కలిగించి ప్రశాంతమైన సవర దేశంలో విప్లవం పుట్టించదలచాడు. అతడు సవర దేశం వెళ్లడానికి వీలులేదని శాసించదలచాను" అని గవర్నర్ అనుమతిని కోరాడట. కానీ దానికి గవర్నర్ సుముఖత వ్యక్తం చేయలేదట.

1900లో "పొట్టిగాడు" అనే సవర వానికి తిండి, బట్టపెట్టి కొంతకాలం అతడికి చదువు చెప్పి, రోజుకు పావలా తన సొంత సొమ్ము ఇచ్చి సవర పాఠశాలను ప్రారంభించారు. తరువాత కొందరు సవరలను ఉపాధ్యాయులుగా తయారుచేసి పల్లె బడులకు పంపారు. బడిపిల్లల హాజరు తీసుకోవడం పాఠశాలల పనితీరును గురించి కూడా రాసుకొనే వారు. సవర గ్రామాల చిట్టాను తయారు చేసుకున్నారు. భాష నేర్పే ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులు నిర్వహించారు. తరువాత ఉపాధ్యాయుల శిక్షణ పాఠశాల ప్రారంభించారు.

అటవీశాఖ అధికారిగా వెల్ష్‌మెన్ 1908లో పర్లాకిమిడి వచ్చారు. ఏజన్సీ ప్రాంతాల్లో పనిచేసే ప్రభుత్వ ఉద్యోగులు సవర భాష నేర్చుకోవాలనే నిబంధన ఉంది. కాబట్టి రామమూర్తి దగ్గర వెల్ష్‌మన్ అంతర్జాతీయ ధ్వని లిపి ద్వారా చాలా తక్కువ సమయంలోనే సవర భాష నేర్చుకోగలిగాడు. తరువాత ఆయన మొదటి ప్రపంచ యుద్ధంలో ప్రాణాలు కోల్పోయాడు.

1929లో సెరంగోలో సవర భాషా బోధనకు ఒక పాఠశాలను మద్రాసు ప్రభుత్వం ప్రారంభించగా దానికి వెల్ష్‌మెన్ పేరును రామమూర్తి సలహా మేరకు పెట్టారు. వెల్ష్‌మెన్ తరువాత 1921లో సవర భాషను అంత శ్రద్ధగా నేర్చుకున్నవారు ఫ్రెంచ్ దేశానికి చెందిన మిస్. మన్రో. ఆమె అరణ్యాలకే పరిమితమైన సవరలకు బాహ్య ప్రపంచాన్ని చూపారు.

చివర్లో రామమూర్తి సవర మాన్యుయల్ మిస్ మన్రోకు అంకితమిస్తూ ఇలా రాశారు. "నా కృషిని ఎంతగానో ప్రశంసించిన నా మిత్రురాలు మిస్.ఎ.సి. మన్రోగారికి రుణపడియున్నాను. సోర భాషలో మాట్లాడటానికి ఆ భాషలో మత బోధన చేయడానికి కొంతకాలం వారు నా వద్ద సోరభాషను అభ్యసించారు. నా సోర భాషాజ్ఞానాన్ని మరింత మెరుగు పరుచుకోవడానికి అది నాకు ప్రోత్సాహమిచ్చింది. నా భాషాజ్ఞానాన్ని అందరికీ అందుబాటులోనికి తెచ్చారు. ఆమె వలె ఇతరులు కూడా సోరలకు మేలు జరిగే విధంగా ఈ భాషాజ్ఞానాన్ని ఉపయోగిస్తారని నా ఆశ" అన్నారు.

"అనాదిగా రుషులకు జన్మభూమి అయిన ఈ భారత క్షేత్రంలో ఇప్పటికీ రుషులు అవతరిస్తూనే ఉన్నారు. రుషితుల్యులైన అటువంటి మహానుభావుల్లో ఒకరు శ్రీ గిడుగు రామమూర్తిగారు" అన్నారు చారిత్రక నవలా రచయిత నోరి నరసింహశాస్త్రి. 'ఆంధ్ర భాషారసాన్ని పుక్కిలించి ఉమిసిన ఆధునిక అగస్త్య మహర్షి ఆయన' అన్నారు చరిత్రకారుడు మల్లంపల్లి సోమశేఖరశర్మ.

అనాదిగా రుషులకు జన్మభూమి అయిన ఈ భారత క్షేత్రంలో ఇప్పటికీ రుషులు అవతరిస్తూనే ఉన్నారు. రుషితుల్యులైన అటువంటి మహానుభావుల్లో ఒకరు శ్రీ గిడుగు రామమూర్తిగారు అన్నారు. చారిత్రక నవలా రచయిత నోరి నరసింహశాస్త్రి.

భాష కొంత ఉచ్చారణ తేడానే గాని అది రామమూర్తి గారికి సవర భాష లిపి తయారీలో బాగా ఉపయోగ పడింది.

సోర భాష అభివృద్ధికి నోచుకోని భాష. దానికి గుర్తించదగిన ప్రామాణికత లేదు. ఒక గ్రామానికి మరో గ్రామానికి, ఒక మనిషికి మరో మనిషికి ఉచ్చారణ భేదం కనిపిస్తుంది. సజీవ భాషల్లోనే ఉచ్చారణ భేదాలుంటాయి. రామమూర్తి తాను నేర్చుకున్న భాష గుమ్మ మాండలికమని, ఎక్కువ మంది సవరలు ఈ మాండలీకాన్నే అంగీకరించినట్లు పేర్కొన్నారు. ఈ మాండలికంలోనే రామమూర్తి క్రింది తరగతులకు వాచకాలు తయారుచేశారు. వీరు ఈ భాషను క్షుణ్ణంగా నేర్చుకోడానికి 30 సంవత్సరాలు పట్టింది. పదాలు గుర్తుండడం కోసం నోట్సు రాసుకున్నారు. వాక్య విశ్లేషణ చేస్తూ వ్యాకరణం తయారుచేశారు. సవరలతో నేస్తం కట్టారు. వారి పల్లెలకు వెళ్లారు. వారి కుటుంబ జీవితం చూశారు. వారి విధానం చూశారు, కథలు విన్నారు. వాటిని రాసుకున్నారు. చివరకు గిడుగువారు సవర భాషా

మూలం:

1. గిడుగు దర్శనం, డా॥ అల్లంశెట్టి చంద్రశేఖర్ రావు, పేజి.10, 12, 27 టు 50.

డా. కొశింశెట్టి సత్యనారాయణ
విశ్రాంత ఆచార్యుడు

వీధికుక్కలపై జంతు ప్రేమికుల అతిచేష్టలు!

దేశ రాజధాని ఢిల్లీలో వీధికుక్కల సమస్య తీవ్రత చివరకు సుప్రీంకోర్టు కలుగజేసుకునే స్థాయికి చేరుకోవడంతో ఒక్కసారిగా పతాక శీర్షికల్లో చోటు చేసుకోవడం మొదలైంది. ఇక విశ్లేషణలు, కథనాలు సరేసరి! ఒక సమస్యను చిలవలు పలవలు చేసి అసలు సమస్యను పక్కదోవ పట్టించడంలో మనకు మనమే సాటి అని ఈ వీధికుక్కల సమస్య మరోసారి వెల్లడించింది. ప్రజల సమస్యను మీడియా కథనాల ద్వారా చూసి సూమోటోగా స్వీకరించి సుప్రీం కోర్టు వీధికుక్కలను తరలించమని చెబితే, ఒక్కసారిగా జంతు ప్రేమికులకు ఎక్కడలేని ఆవేశాలు పూనడం ఈ ఎపిసోడ్‌లో విచిత్రం!

జంతువుల పట్ల ప్రేమ ఉండటంలో తప్పులేదు. కానీ వాటివల్ల ప్రమాదం వాటిల్లుతున్నప్పుడు సముచిత పరిష్కారం కనుగొనడం అవసరం. సుప్రీంకోర్టు చూపిన పరిష్కారం నచ్చకపోతే ప్రత్యామ్నాయ మార్గాలను కోర్టులో అప్పీలు చేయడం ద్వారా తెలియజేవచ్చు. ఏకంగా తీర్పును రద్దు చేయాలని కోరడం ద్వారా సమస్యకు ఈ జంతు ప్రేమికులు ఏవిధమైన పరిష్కారం చూపాలనుకుంటున్నారు? దీన్ని రాజకీయం చేసి, మతపరమైన ఉద్వేగాలను రెచ్చగొట్టడం ద్వారా వీరు పావుకునేదేం లేదు. మీడియాలో ప్రచారం తప్ప! వీధికుక్కలు చిన్న బిడ్డలవంటివంటూ కన్నీళ్లు పెట్టుకొని "అతి" చేయాల్సిన అవసరం కూడా లేదు. పైగా కాలభైరవుడంటూ శివుడి పక్కనే వీటి ఫోటోలు పెట్టి సెంటి మెంట్‌ను రెచ్చగొట్టే యత్నాలు! ప్రతి దానికి ఒక పరిమితి ఉంటుందన్నది వీరు గుర్తించకపోవడం విచిత్రం! నీరు ప్రాణాధారమే, అట్లాగని ఏ రిజర్వాయ రో్లనో లేక నదిలోనో దూకితే ప్రాణం పోతుంది. అగ్ని మనకు నిత్యావసరం. అట్లాగని అందులో వేలుపెట్టలేం కదా! వీధికుక్కలు ప్రాణులు! వాటికి హాని కలిగించకూడదు! కానీ వాటిని వీధుల్లో వదిలేస్తే మీదపడి కరుస్తున్నప్పుడు పరిష్కారం కనుగొనలేకుండా ఉండలేం! సుప్రీంకోర్టు కూడా వీటిని ఇతర ప్రాంతాలకు తరలించమన్నది కానీ, చంపమని కోరలేదు కదా! మరి ఎందుకింత రభస?

వీధికుక్కలపై తీర్పు రిజర్వ్

రాజధాని రీజియన్‌లోని జనావాసాలనుంచి వీధికుక్కలను తొలగించాలనే ఆదేశాలను తొలగించాలని వేసిన పిటిషన్లపై ఆగస్టు 14న సుప్రీంకోర్టు విచారణ జరిపింది. ఇరుపక్షాల వాదనలు విన్న ముగ్గురు న్యాయమూర్తులతో కూడిన ధర్మాసనం తీర్పును రిజర్వ్ చేసింది. ఈ నేపథ్యంలో ఇచ్చిన ఆదేశాలను అత్యవసరంగా నిలుపుచేయాలని పిటిషనర్లు కోరగా అందుకు ధర్మాసనం తిరస్కరించింది. జంతుపరిరక్షణ సంస్థల తరపున ప్రముఖ లాయర్లు కపిల్ సిబల్, అభిషేక్ సింఘ్వి వాదించగా, ప్రభుత్వం తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా తమ వాదనలను వినిపించారు. ఈ సందర్భంగా వీధికుక్కలను తరలించడానికి సరైన షెల్టర్లు లేవు, పోనీ ఒకేచోట వుంచితే వాటిలో అవి పోట్లాడుకుంటాయి. ఈ దాడుల్లో అవి మరణిస్తే ప్రాణాంతక వ్యాధులు వ్యాపిస్తాయి కనుక ఈ ఆదేశాలను తక్షణం ఉపసంహరించాలని పిటిషనర్ల తరపున న్యాయవాదులు వాదించారు. అయితే జంతువులను ఎవరూ ద్వేషించడంలేదు. కుక్క కాట్లకు చాలామంది చిన్నారులు మరణించారు. కేవలం స్టెరిలైజేషన్ చేస్తే రేబిస్ వ్యాప్తి ఆగదు. పిల్లలు బయటకు వచ్చి ఆడుకునే పరిస్థితి లేదు. కుక్కలను జనావాసాలనుంచి వేరు చేయడమే లక్ష్యమని సొలిసిటర్ జనరల్ తన వాదనను వినిపించారు.

గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన ఈ ఆదేశాలు ఇంకా ప్రజల్లోకి వెళ్లకముందే అధికారులు కుక్కలను పట్టుకోవడంపై ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఒకపక్క జంతు ప్రేమికుల ఆందోళన, మరోవైపు మనుషులు పడుతున్న బాధ, ఈ రెండింటిని పరిగణలోకి తీసుకోవాల్సి ఉన్నదని ధర్మాసనం పేర్కొంది. ఈ క్రమంలో గత ఉత్తర్వులను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై తీర్పును జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్ మెహతా, జస్టిస్ అంజరియాలతో కూడిన ధర్మాసనం రిజర్వ్ చేసింది. ఆగస్టు 12వ తేదీ నుంచే మున్సిపల్ అధికారులు కుక్కలను తరలించడం మొదలుపెట్టిన నేపథ్యంలో కోర్టు ఈ విధంగా ఆగ్రహం వ్యక్తంచేసి ఉండవచ్చు. అయితే ఇది కోర్టు ఆదేశాల మేరకు కాదని, కేవలం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ముందు తీసుకుంటున్న చర్య మాత్రమేనని మున్సిపల్ అధికారులు వివరణ ఇవ్వడం గమనార్హం.

సూమోటోగా స్వీకరించిన కోర్టు

వీధికుక్కల దాడులు, రేబిస్ బారిన పడి పలువురు మరణించిన సంఘటనలపై మీడియాలో వచ్చిన కథనాలను సుప్రీంకోర్టు సూమోటాగా స్వీకరించింది. ఈ క్రమంలో ఢిల్లీ ఎన్సీఆర్‌లో వీధిలో వున్న కుక్కలన్నింటినీ డాగ్ షెల్టర్‌కు తరలించాలని ఆగస్టు 11న జస్టిస్ జేబీ పార్థీవాలా, జస్టిస్ ఆర్. మహదేవన్‌లతో కూడిన ధర్మాసనం తీర్పు చెప్పింది. ఈ తరలింపునకు ఢిల్లీ ప్రభుత్వానికి ఆరునుంచి ఎనిమిది వారాల గడువు విధిస్తూ, మళ్లీ అవి జనావాసాల్లో కనిపిస్తే సంబంధిత అధికారులపై కఠినచర్యలు ఉంటాయని పేర్కొంది. అంతేకాదు శునకాల తరలింపును అడ్డుకుంటే కఠిన చర్యలుంటాయని జంతు ప్రేమికులను హెచ్చరించింది. దీంతో ఈ తీర్పు సమంజసం కాదంటూ వారు ఆందోళనకు దిగారు. ఇక సోషల్ మీడియాలో రాజకీయ వర్గాలకు చెందినవారు, రాజకీయే తరులు కూడా తమ అభ్యంతరాలను తెలిపారు. సుప్రీంకోర్టు ఆదేశాలు ఆమోదయోగ్యంగా లేవంటూ కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీ వాద్రా, సినీ నటులు జాన్వీ కపూర్, వరుణ్ ధావన్, సినీ నిర్మాత సిద్ధార్థ్ ఆనంద్ వంటివారు తమ అభిప్రాయాలను వ్యక్తం చేయడంతో ఈ సమస్యకు ఎక్కడలేని ప్రాచుర్యం లభించింది. శాస్త్రీయత బాగా అభివృద్ధి చెందిన నేటి కాలంనుంచి దశాబ్దాల వెనక్కు వెళ్లినట్టుగా సుప్రీంకోర్టు తీర్పు ఉన్నదని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. ఏకమొత్తంగా వీధికుక్కలను తరలించడం కేవలం హ్రస్వదృష్టితో కూడిన క్రూరమైన నిర్ణయంగా వర్ణించడంతో సమస్యకు రాజకీయ రంగు పులుముకుంది. మాజీ ఎంపీ వరుణ్ గాంధీ మాట్లాడుతూ క్రూరత్వాన్ని వ్యవస్థీకృతం చేసే నిర్ణయం ఇదంటూ వ్యాఖ్యానించారు. ఆయన మాతృమూర్తి మేనకాగాంధీ సుప్రీంకోర్టు నిర్ణయాన్ని అవాస్తవికమైన, ఆర్థికంగా

సముచితం కాని, హానికారక నిర్ణయంగా అభివర్ణించారు. శునకప్రేమికులు కన్నాట్ ప్లేస్‌లో నిర్వహించిన నిరసన ప్రదర్శనలో "జాగ్రత్త కాలభైరవుడు చూస్తున్నాడు: సుప్రీంకోర్టు తీర్పునకు వ్యతిరేకంగా సంఘీభావం ప్రకటిస్తున్నాం" వంటి ప్లకార్డులను ప్రదర్శించడం ద్వారా ఇది మత, సాంస్కృతిక పరమైన సమస్యగా మార్చే ప్రయత్నం మొదలైంది. చాలామంది ప్రదర్శకులు శివుడు, ఆయన పక్కనే కుక్క ఉన్న ప్లకార్డులను ప్రదర్శించడం గమనార్హం. చిన్న పిల్లల వంటి ఈ కుక్కలను తరలించవద్దంటూ కొందరు జంతు ప్రేమికులు ఏకంగా కళ్లనీళ్లు పెట్టుకోవడం విశేషం. ఈ పరిణామాల నేపథ్యంలో కొందరు ఏకంగా కోర్టును ఆశ్రయించారు. దీంతో సుప్రీంకోర్టు ఆదేశాలను పరిశీలిస్తామని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్. గవాయ్ హామీ ఇచ్చి, కేసును ముగ్గురు న్యాయమూర్తులతో కూడిన ధర్మాసనానికి బదిలీ చేశారు.

దేశంలో 37 లక్షల కుక్కకాటు కేసులు

కిందటేదాది దేశవ్యాప్తంగా 37 లక్షల కుక్కకాటు కేసులు నమోదు కాగా 54 రేబిస్ మరణాలు సంభవించినట్టు పార్లమెంటుకు సమర్పించిన సమాచారం పేర్కొంది. కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ సమాచారం ప్రకారం 2023లో దేశంలో 27.5 లక్షల కుక్కకాటు కేసులు నమోదయ్యాయి. ఇది అధికారిక సమాచారం. నమోదు కాని కేసులు మరెన్నో ఉండవచ్చు. ఈ ఏడాది ఢిల్లీలో ఇప్పటివరకు 26,334 కుక్కకాటు కేసులు నమోదయినట్టు అధికారిక మున్సిపల్ సమాచారం వెల్లడి స్తోంది. ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ ప్రస్తుతం 20 జంతు నియంత్రణ కేం ద్రాలను నిర్వహిస్తోంది. వీటన్నింటిలో ఐదువేల కుక్కలను మాత్రమే ఉంచడం సాధ్యం. కుక్కలను పట్టుకోవడం, వాటిని ఈ కేంద్రాలకు తరలించి, తగిన ఆహారం ఇవ్వడం పెద్ద శ్రమ మాత్రమే కాదు, ఎంతో ఖర్చుతో కూడింది. ముఖ్యంగా కుక్కలను పట్టుకునేవారు, వెటర్నరీ డాక్టర్లు, అంబులెన్స్‌లు, వాటిని నడిపేవారు, ఈవిధంగా ఎంతోమందిని నియమించాలి. ఇదంతా కార్పొ రేషన్‌కు తలకు మించిన భారం. ఇప్పుడు ఎంసీడీ ముందున్న ప్రధాన సమస్య ఇది. సుప్రీంకోర్టు ఆదేశాల నేపథ్యంలో ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ (ఎంసీడీ) కుక్కలకోసం మరిన్ని షెల్టర్లు నిర్మించాలని నిర్ణయించింది. కానీ వీటి నిర్మాణానికి స్థలం కేటా యింపు ఎట్లా అన్నదే ప్రధాన ప్రశ్న. అంతర్జాతీయ ప్రజారోగ్య మార్గదర్శకాలకు కోర్టు ఆదేశాలు విరుద్ధంగా ఉన్నాయని ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ యానిమల్ ప్రొటెక్షన్ ఆర్గనైజేషన్స్ (ఎఫ్ఐఏపీఓ) సీఈవో భారతీ రామచంద్రన్ అభిప్రాయపడ్డారు. నగరంలోని వీధికుక్కలకు స్టెరిలైజేషన్ చేసి, ఇతర ప్రాంతాలకు తరలిస్తే, ఖాళీ అయిన ప్రదేశాల్లోకి ఇతర ప్రాంతాల కుక్కలు వచ్చి చేరతాయని, అందు వల్ల వీధికుక్కల తరలింపు సముచిత పరిష్కారం కాదని జంతుప్రేమికుల వాదన. కుక్కల తరలింపు విషయంలో భాగస్వాములందరినీ సంప్రదించిన తర్వాత తగిన చర్యలు తీసుకుంటామని ఢిల్లీ ప్రభుత్వం పేర్కొంది. సుప్రీంకోర్టు ఆదేశాలను ఆగస్టు 15 నుంచి దశలవారీగా అమలు చేస్తామని స్పష్టం చేసింది.

ఏటా సగటున పదివేల స్టెరిలైజేషన్లు

ఎంసీడీ గణాంకాల ప్రకారం ప్రతినెల సగటున పదివేల వీధికుక్కలను స్టెరిలైజ్ చేస్తున్నారు. ఈ ఏడాది జనవరి నుంచి జూన్ వరకు 65వేల కుక్కలకు స్టెరిలైజేషన్ కార్యక్రమం పూర్తయింది. 2024 ఏప్రిల్ నుంచి 2025 డిసెంబర్ మధ్యకాలంలో నగరంలో 98వేల కుక్కలకు స్టెరిలైజేషన్ నిర్వహించాలన్నది లక్ష్యం. 2023-24లో 79,959 కుక్కలకు, 2022-23లో 59,076 కుక్కలకు స్టెరిలైజేషన్ నిర్వహించినట్టు ఎంసీడీ రికార్డులు తెలుపుతున్నాయి. ప్రస్తుతం నగరం వ్యాప్తంగా 20 స్టె రిలైజేషన్ కేంద్రాలు నడుస్తున్నాయి. యానిమల్ బర్త్ కంట్రోల్ (ఏబీసీ) నిబంధనల కింద వీటిని స్వచ్ఛంద సంస్థలు నిర్వహిస్తున్నాయి. ఈ నిబంధనల ప్రకారం స్టెరిలైజేషన్ పూర్తయిన తర్వాత ఆయా కుక్కలను తిరిగి వాటి ప్రదేశాలకు పంపేయాలి.

రాజస్థాన్, గోవాలు ఆదర్శం

ప్రపంచ ఆరోగ్య సంస్థ గణాంకాల ప్రకారం ప్రపంచ వ్యాప్తంగా నమోదయ్యే రాబిస్ కేసుల్లో 36% భారత్‌లోనే నమోదవుతున్నాయి. ఇక భారత్‌లో నమోదయ్యే కేసుల్లో 30 నుంచి 60శాతం వరకు 15ఏళ్ల లోపు వయస్సు పిల్లలే ఉండటం గమనార్హం. రాజస్థాన్ రాజధాని జైపూర్‌లో జంతు పరిరక్షణ గ్రూపులు గత దశాబ్ద కాలంగా ఏబీసీ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నాయి. దీంతో వీధికుక్కల సంఖ్య సగానికి సగం తగ్గింది. కొత్తగా జన్మించే కుక్కపిల్లల సంఖ్య మొత్తం వీధికుక్కల జనాభాలో 19% నుంచి 2%కు పడిపోయింది. గోవా రాష్ట్రం వీధికుక్కలకు సామూహిక రేబిస్ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని చేపట్టింది. ఇప్పటివరకు 70% కుక్కలకు విజయ వంతంగా వ్యాక్సినేషన్ పూర్తిచేయడం గమనార్హం. బెంగళూరులో కార్పొరేషన్ తీసుకున్న చర్యల వల్ల వీధికుక్కల సంఖ్య 10శాతం వరకు తగ్గింది. అయితే బెంగళూరు శాసనసభలో ఆగస్టు 13న వీధికుక్కలపై ఆసక్తికర చర్చ జరిగింది. ఈ సందర్భంగా జేడీఎస్ ఎమ్మెల్యే ఎస్.ఎస్. బోజేగౌడ మాట్లాడుతూ తాను చిక్కమగళూరు మున్సిపల్ ఛైర్మన్‌గా ఉన్నకాలంలో 2,800 వీధికుక్కలను చంపేయ డాన్ని స్వయంగా పర్యవేక్షించానని చెప్పడంతో సభ్యుల్లో ఒక్కసారిగా ఆగ్రహం వ్యక్తమైంది. చంపిన కుక్కల శవాలను చెట్ల కింద సమాధిచేయడం ద్వారా ఎరువుగా మారే విధంగా చర్యలు తీసుకున్నానని ఆయన వివరించారు. పైగా ఆయన ఈ విషయాన్ని నవ్వుతూ చెప్పడంతో సోషల్ మీడియాలో తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తమవు తున్నాయి. ఆయన్ను ఒక క్రూరుడిగా వర్ణిస్తున్నారు. మొత్తంమీద పరిశీలిస్తే స్టెరిలైజేషన్ ప్రక్రియ ఉత్తమ ఫలితాలిస్తున్నట్టు దేశంలోని ఇతర రాష్ట్రాలు అనుసరించిన విధానాలు వెల్లడిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఢిల్లీ వీధికుక్కల వ్యవహారం ఏవిధంగా పరిష్కారమవుతుందో వేచి చూడాలి!

జమలాపురపు విఠల్‌రావు
సీనియర్ జర్నలిస్ట్

'రాబర్ట్ క్లైవ్ విగ్రహం కూల్చండి!'

లండన్‌లోని విదేశ వ్యవహారాల కార్యాలయం ఎదుట చిరునవ్వులు చిందిస్తూ ఉండే రాబర్ట్ క్లైవ్ విగ్రహాన్ని ఇకనైనా పడగొడితే చాలా మంచిది అని ప్రకటించారు భారతీయ మూలాలు ఉన్న బారోనెస్ డెబొనేర్. లేబర్ పార్టీ ఆమెను పార్లమెంట్ ఎగువ సభకు (లార్డ్స్ సభ) ఎంపిక చేసింది. ఈస్టిండియా కంపెనీ వ్యవహారాలలో క్లైవ్ చేసిన అకృత్యాలను దృష్టిలో ఉంచుకుని ఆ విగ్రహాన్ని కూల్చడం మంచిదని ఆమె అభిప్రాయపడ్డారు. ఆమె పూర్వికులు తమిళనాడు నుంచి ఇంగ్లండ్ వలస వెళ్లారు. ఈమె పూర్తి పేరు థొంగమ్ ఎలిజబెత్ రాషెల్ డెబొనేర్. ఎర్ల్, వైకౌంట్ వంటిదే, పీర్. ఈ పీర్ అనే కులీన కుటుంబ వారసత్వం వీరిది. అందుకే ఈమెను లేబర్ పీర్ అంటారు. 'విదేశ వ్యవహారాల కార్యాలయం ముందు అతడి విగ్రహం ఉండవలసిన అవసరం ఏమున్నదో నాకు అర్థం కాదు. భారత్‌లో బ్రిటిష్ సామ్రాజ్య స్థాపకులలో క్లైవ్ ఒకడు. ఇతడు చెన్నైలో దిగాడు. మా పూర్వికుల స్వస్థలం అదే' అన్నారామె. ఆమె తండ్రి భారత్–శ్రీలంక మూలాలు కలిగిన వారు. తల్లి ఆంగ్ల జాతీయురాలు. డెబొనేర్ ఇటీవల జరిగిన ఎడిన్‌బరో అంతర్జాతీయ పుస్తకోత్సవంలో ప్రసంగించారు. ఈమె గతంలో బ్రిస్టల్ నియోజకవర్గం నుంచి దిగువ సభ ఎంపీగా ఉన్నప్పుడు ఆ నియోజకవర్గంలో ఉన్న ఎడ్వర్డ్ కోల్‌స్టన్ విగ్రహాన్ని ప్రజలు కూల్చివేశారు. 2020 అమెరికాలో జరిగిన బ్లాక్ లైవ్స్ మేటర్ ఉద్యమకాలంలో అది జరిగింది. ఇప్పుడు క్లైవ్ విగ్రహం కూల్చివేత గురించి ఆమె ఆలోచిస్తున్నారన్న మాట. జనం తన పట్ల ప్రదర్శిస్తున్న ఆరాధనకు స్పందన అన్నట్టు అతడు చిరునవ్వులతో ఆ విగ్రహం ఉంది. వాస్తవానికి చరిత్రలో అలా జరగలేదు. అతడి చరిత్ర చదివితే సంతోషంగా ఉండదు. అపారమైన దుఃఖం మిగులుతుంది. వర్తమాన భారత్‌తో మన (బ్రిటన్) సత్సంబంధాలకు ఇది ఉపకరించదు' అన్నారామె. ఆమె మరింత తీవ్రమైన వ్యాఖ్య కూడా చేశారు. బ్రిటన్‌ను ఒక నాగరిక దేశంగా చూడడానికి కూడా అది (ఆ విగ్రహం అలా నిలబడి ఉండడం) సాయపడదని ఆమె చెప్పారు. 17వ శతాబ్దానికే గనులను తవ్వడం భారతదేశానికి తెలుసు. సాంకేతికంగా ఎంతో ముందంజలో ఉండేది. స్వేచ్ఛా వాణిజ్య పేరుతో ఒప్పందాల మీద సంతకాలు వంటి వేవీ లేని కాలంలోనే అక్కడ స్వేచ్ఛావాణిజ్యం జరిగింది. అదంతా దోపిడీ వలస శక్తుల మూలంగా నిలిచిపోయింది.' అని గుర్తు చేశారామె.

రాబర్ట్ క్లైవ్ పేరు అంతా చెబుతారు గానీ, అతడు భారతదేశానికి మిగిల్చిన పెను విషాదం గురించి ఎక్కువమందికి పూర్తిగా తెలియదు. హౌస్ ఆఫ్ లార్డ్స్ సభ్యురాలు డెబోనేర్ అతడేమిటో తెలుసుకునే అవకాశం ఈ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఇచ్చిందని అనుకుందాం. 1725లో ఇంగ్లండ్‌లోని ష్రోప్‌షైర్ అనే కుగ్రామంలో పుట్టిన క్లైవ్, నవంబర్ 22, 1774న బర్కెలీ స్క్వేర్‌లోని తన నివాసంలో చనిపోయాడు. ప్లాసీ యుద్ధం (1757)తో భారత్‌లో బ్రిటన్ సామ్రాజ్యాన్ని విస్తరింప చేసిన వాడని అతడిని



ఫతేపూర్‌లో మరొక సంబాల్

సంబాల్ మందిర్/మసీదు వివాదం తరువాత ఉత్తరప్రదేశ్‌లో అలాంటి వివాదం మరొకటి తెర మీదకు వచ్చింది. ఇంతకాలం దర్గాగా చెలామణి అవుతున్న ఫతేపూర్‌లోని ఆ కట్టడం, ఒకనాటి దేవాలయమని హిందూ సంస్థలు కొన్ని ప్రకటించి, పూజలు ఆరంభించాయి. ఆ గుమ్మటం ఉన్న స్థలం హిందువులదేనని, అక్కడ శివుడు, కృష్ణుడు గుడులు ఉండేవని హిందువులు వాదిస్తున్నారు. కానీ అవి ఔరంగజేబ్ ఫౌజ్‌దారు అబ్దుల్ సమద్, అతడి కొడుకు అబు బకర్‌ల సమాధులని ముస్లింలు వాదిస్తున్నారు. ఆగస్ట్ 11న ఒక హిందూ సంస్థకు చెందిన సభ్యులు అక్కడి ఆ గుమ్మటాన్ని కూల్చారు. ఇది దేవాలయం మీద నిర్మించిన ముస్లిం కట్టడం, అంటే గుమ్మటమని వారి వాదన. సర్దార్ తెహసిల్‌లోని రెడియా ప్రాంతంలోని అబు నగర్‌లో ఉన్న ఈ కట్టడం ప్రస్తుతం జాతీయ సంపదగా నమోదై ఉంది. అయితే మత్‌మందిర్ సంరక్షణ్ సంఘర్ష సమితి నాయకత్వంలో ఇతర హిందూ సంస్థలు, బీజేపీ సభ్యులు కొందరు అది ఆలయమని వాదిస్తున్నారు. అది వేయి సంవత్సరాల నాటి ఠాకూర్, శివాలయమని చెబుతున్నారు. ముస్లింలు చెబుతున్నట్టు ఇది అబ్దుల్ సమద్ సమాధి కాదని, ఇది హిందూ దేవాలయమని, సమద్ సమాధి సదర్ తెహసీల్‌లో ఉందని జిల్లా బీజేపీ అధ్యక్షుడు ముఖ్‌లాల్ పాల్ చెప్పారు. ఈ ఉద్యమానికి ఆయనే నాయకత్వం వహిస్తున్నారు. ఈ కట్టడం గోడల మీద కమలం, త్రిశూలాలు చెక్కి ఉన్నాయని ఆయన అన్నారు. ఈ వాదనను సహజంగానే జాతీయ ఉలేమా సమితి కార్యదర్శి మౌ నసీమ్ ఖండించారు. ఇప్పుడు మనం ప్రతి మసీదు కింద ఒక ఆలయాన్ని చూడవలసిందేనా అని ఆయన ఆగ్రహం కూడా వ్యక్తం చేశాడు.

శ్లాఘిస్తారు. ఎలాంటి దయాదాక్షిణ్యాలు లేని దోపిడీ గాడు అని మరికొందరు విమర్శిస్తారు. హొరేస్ వాల్‌పోల్ అనే అలనాటి రాజకీయవేత్త, క్లైవ్ తన గొంతును తానే కోసుకున్నాడని వ్యాఖ్యానించాడు. మేరీ కోక్ అనే కులీనురాలు అది బలవన్మరణం అని రాసుకుంది. అంటే అతడికి ఎలాంటి చావు రావాలో అలాంటిదే వచ్చిందన్న అభిప్రాయం వ్యక్తమయిందన్న మాట. ఇతడి 19వ ఏట ఈస్టిండియా కంపెనీలో గుమాస్తాగా 1744లో మద్రాస్ (నేటి చెన్నై) వచ్చాడు. అప్పటికి కంపెనీ భారత్‌లో ఒక వాణిజ్య సంస్థ. గుమాస్తాగా అడుగు పెట్టినా క్లైవ్ బుర్ర మాత్రం భారతదేశ వాతావరణాన్ని సులభంగానే గ్రహించింది. ఇక్కడున్నదంతా అనైక్యత. మిగిలిన పాశ్చాత్య వాణిజ్య సంస్థల మధ్యనే కాదు, భారతదేశంలోని సంస్థానాల మధ్య కూడా సఖ్యత లేదు. వీటి మధ్య క్లైవ్ ప్రతిభ బాగా రాణించింది. ఫ్రెంచ్ ఈస్టిండియా కంపెనీ మద్దతు ఉన్న చందా సాహెబ్‌కు చెందిన ఆర్కాట్‌ను క్లైవ్ గెలిచి ఇంగ్లండ్ ప్రభుత్వం దృష్టిలో పడ్డాడు. ఆరేళ్ల తరువాత బెంగాల్ నవాబు సిరాజుద్దౌలాను ప్లాసీ యుద్ధంలో ఓడించాడు. యాభయ్ వేలు ఉన్న సిరాజ్ సైన్యాన్ని మూడువేల సైన్యంతో క్లైవ్ ఓడించాడు. కొందరు చెప్పినట్టు లంచాలు, కుట్రలతోనే ఇక్కడ గెలిచాడన్నదే చారిత్రక వాస్తవం. మీర్జాఫర్ ఉదంతం ఇందులోదే. 1744లో ఇంగ్లండ్ వీడిన క్లైవ్ 1760లో కోట్లకు పడగలెత్తిన వ్యక్తిగా స్వదేశానికి చేరాడు. బెంగాల్ నవాబు నుంచి 2,34,000 పౌండ్లు గుంజుకుని పట్టు కెళ్లాడు. అలాగే సంవత్సరానికి 30,000 పౌండ్లు ఆదాయం వచ్చే జాగీర్‌ను కూడా పొందాడు. కానీ 1765 నాటికి బెంగాల్ ఆర్థిక వ్యవస్థ మొత్తం కుప్ప కూలింది. అందుకు కారణం క్లైవ్ దోపిడీ. అలహాబాద్ ఒప్పందం ద్వారా ఈస్టిండియా కంపెనీ బెంగాల్, బిహార్, ఒడిశాలలో దివానీ హక్కులు పొందింది. అంటే సుంకాల వసూళ్లు. 1767 నాటి ఒక ఎముకల పోగులా మిగిలిన బ్రిటిష్ ఆర్థిక వ్యవస్థకు రక్త మాంసాలు కూర్చి నవనవలాడేటట్టు చేసిన వాడు క్లైవ్. అదంతా బెంగాల్ నుంచి దోచుకుపోయి అక్కడ పోసినదే.

క్లైవ్ స్వదేశం వెళ్లిన తరువాత వచ్చిన 1769– 1773 నాటి మహా దుర్భిక్షం కూడా అతడి నిర్వాకమే. ఎడ్మంట్ బర్క్ వంటి నిజాయితీ కలిగిన బ్రిటిష్ రాజనీతిజ్ఞులు ఇతడి ధనదాహాన్ని తూర్పార పట్టారు. బ్రిటన్ ధనదాహానికి ఇతడు ప్రతీక అని చెప్పారు. నల్లమందు అధికంగా తీసుకోవడంవల్ల శక్తి నశించి, ఒత్తిడి పెరిగి తన గొంతును తానే కోసుకున్నాడు. ఈ విషయాన్ని చాలా ఆలస్యంగా ఇంగ్లండ్ అంగీకరించింది.

పూరీ ఆలయానికి బెదిరింపులు

"ఈ ఆలయాన్ని ఉగ్రవాదులు నాశనం చేస్తారు"– ఇవీ ఇటీవల ప్రపంచ ప్రఖ్యాత పూరీ జగన్నాథ్ ఆలయం గోడల మీద కనిపించిన రాతలు. దీనితో పూరీ పట్టణంలో ఉద్రిక్తత, భయం నెలకొన్నాయి. 12వ శతాబ్దానికి చెందిన ఈ ఆలయం భద్రత విషయంలో కూడా ప్రశ్నలు తలెత్తాయి. పశ్చిమ పరిక్రమ మార్గంలో గోడల మీద ఈ రాతలు కనిపించాయి. బాలిసాహికి ప్రవేశ ద్వారానికి సమీపంగా ఉండే ఈ మార్గంలోనే ఎక్కువ మంది భక్తులు స్వామివారి దర్శనానికి వెళతారు. కాబట్టి ఎక్కువ మందిని భయపెట్టాలనే ఉద్దేశంతోనే ఈ రాతలు రాసినట్టు అర్థమవుతుంది. బుధిదేవి ఆలయం మీద రెండు చోట్ల ఇలా రాశారు. ఆ ప్రాంతంలో అలంకారం కోసం ఏర్పాటు చేసిన విద్యుద్దీపాలను కూడా దుండగులు ధ్వంసం చేశారు. సీసీటీవీ పరిధిలో, అత్యంత కట్టుదిట్టమైన భద్రత కలిగిన ఈ ప్రాంతంలో ఆ రాతలు ఎలా వచ్చాయన్నదే ఇప్పుడు అందరినీ వేధిస్తున్న, కలవర పెడుతున్న అంశం. ఈ తెంపరితనం మీద ఇప్పటికే దర్యాప్తు ప్రారంభించారు. వార్త తెలిసిన వెంటనే తమ బృందం రాతలు కనిపించిన ప్రదేశంలో తనిఖీ చేసి కొన్ని ఆధారాలు చేజిక్కించుకుందని, దుండగుల కోసం అన్వేషణ ఆరంభమైందని వారు దొరికిన తరువాత వారి ఉద్దేశం ఏమిటో బహిర్గతం చేస్తామని అన్నారు పూరీ ఎస్‌పీ పినాక్ మిశ్రా.

ఆగస్ట్ 15పై తొలి తపాలాబిళ్ల, కథా కమామిషు

ఆగస్ట్ 15, 1947 తేదీ అంటే ప్రతి భారతీయుడికి ఒక కంట నీరు, మరొక కంట ఆనందం నింపిన రోజు. శతాబ్దాల బానిసత్వం తరువాత భారత్‌లో స్వతంత్ర పతాకం ఎగరడం నిజంగానే గర్వించదగినది. ఒక అద్భుత ఘట్టం. అదే సమయంలో విభజన విషాదం తారస్థాయికి చేరుకున్న మాట వాస్తవం. అనేక మంది శరణార్థుల ఆర్తనాదాలు నిజం. అయినా ఆనాటి వేదుకలను, కొన్ని ఆనందాలను ఒకసారి తలుచుకోవచ్చు. అందులో ఒకటి తొలి స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా విడుదల చేసిన స్మారక తపాలా

బిళ్ల. ఇది కేవలం ఒక స్మారక చిహ్నం కాదు. భారత్ స్వతంత్ర దేశమైందని, సార్వభౌమాధికార దేశంగా నిలిచిందని, ఇది సమైక్య భారతమని ప్రపంచానికి చాటడం కూడా.

నవంబర్ 21,1947న స్వతంత్ర భారతం ఉనికిని గుర్తు చేస్తూ తపాలా బిళ్ల విడుదలయింది. అంటే స్వాతంత్ర్యం వచ్చిన మూడు నెలలకి. నీలాకాశంలో ఎగురుతున్న మూడు రంగుల జెండా ఆ బిళ్ల మీద ముద్రించారు.అలాగే జైహింద్ నినాదం కూడా. ఆ నినాదమే స్వాతంత్ర్య సమరోద్యమానికి మహా మంత్రంగా పని చేసింది. అటు విభజన గాయాలు బాధ ఇంకా పచ్చిగానే ఉన్నప్పటికి చాలామంది ఆ తపాలా బిళ్లను చూసి సాంత్వన పొందారు. ఆ తపాలా బిళ్ల ధర మూడున్నర అణాలు. అంటే దాదాపు 20 పైసలు. నాసిక్ సెక్యూరిటీ ముద్రణాలయంలో అచ్చువేశారు. బ్రిటిష్ ఇండియాలో దేశానికి కావలసిన తపాలా బిళ్లలను అక్కడే ముద్రించేవారు. భారత రాజ్యాంగం తొలి ప్రతికి అద్భుతమైన భారతీయ పురాణ చిత్రాలను అందించిన నందలాల్ బోస్ ఈ స్టాంప్‌కు రూపకల్పన చేశారు.

ఆ పాతిక పుస్తకాలు కశ్మీర్‌లో నిషిద్ధం

తప్పుడు కథనాలతో, వేర్పాటువాదానికి మద్దతుగా ఉన్న 25 పుస్తకాలను జమ్ముకశ్మీర్ ప్రభుత్వ యంత్రాంగం నిషేధించింది. ఇందులో అరుంధతీ రాయ్ రచన 'ఆజాదీ' ఒకటి. సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పనిచేసిన జస్టిస్ ఏజీ నూరానీ, సుమంత్రా బోస్, ఆయేషా జలాల్ రచనలు కూడా ఇందులో ఉన్నాయి. ఈ పుస్తకాలన్నీ వేర్పాటువాదాన్ని ప్రోత్సహిస్తూ భారత సార్వభౌమాధికారానికి బెడదగా ఉన్నాయని అధికార యంత్రాంగం వెల్లడించింది. భారతీయ న్యాయ సంహిత 152,196, 197 సెక్షన్ల మేరకు ఈ పుస్తకాలను నిషేధించినట్టు హోంశాఖ వివరించింది. ఇది లెఫ్టినెంట్ గవర్నర్ అధీనంలో ఉండే శాఖ. భారతీయ సురక్షా సంహిత (2023) ప్రకారం ఇవి జప్తు చేయదగిన పుస్తకాలని కూడా యంత్రాంగం తెలియచేసింది. కశ్మీర్ సహా ఆ ప్రాంతం మొత్తంలో ఈ పుస్తకాలు ఎవరి దగ్గరా ఉండరాదు, విక్రయించరాదు, పంచిపెట్టరాదు. ది కేస్ ఫర్ ఫ్రీడమ్ (తారిక్ అలీ, పంకజ్ మిశ్రా), ఇండిపెండెంట్ కశ్మీర్ (క్రిస్టోఫర్ స్నెడెన్), ముజాజిద్‌కి అజాన్ (ఇమామ్ హసన్ అల్ బన్నా) కూడా నిషిద్ధ గ్రంథాలలో ఉన్నాయి. ఈ పుస్తకాలు యువతలో ఉగ్రవాదులే కథానాయకులని భావన కల్పించడానికి, తాము బాధితులమని చెప్పుకుంటూ గడపడానికి దోహదపడుతున్నాయి. యువతను ఉగ్రవాదం వైపు నడిపించడానికి, హింసను ప్రేరేపించడానికి ఒక పద్ధతి ప్రకారం కథనాలు రాసి ప్రచారం కల్పిస్తున్నారని నిఘా వ్యవస్థల వద్ద విశ్వసనీయమైన సమాచారం ఉంది. తప్పుడు కథనాలతో, సమాచారంతో ఉండే ఈ రచనలన్నీ రహస్యంగా చేరుతున్నాయి. అందులోని వ్యాఖ్యానం వాస్తవిక, చారిత్రక పరిస్థితులను మరుగుపరుస్తున్నది. ఇలా యువతను తప్పుదోవ పట్టిస్తూ రాష్ట్రంలో హింసను ప్రేరేపిస్తున్న రచనలలో ఇవీ ఉన్నాయని నిఘా వ్యవస్థలు సమాచారం అందిస్తున్నాయి.

యూపీ అసెంబ్లీలో సమాజ్‌వాదీ పార్టీ కంగుతిన్న వేళ..

ప్రస్తుతం జరుగుతున్న ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ వర్షాకాల సమావేశాలలో ఒక ఆసక్తికర సన్నివేశం చోటు చేసుకుంది. తన పార్టీ సభ్యుల మెదళ్లు మొద్దుబారిపోయే రీతిలో సమాజ్‌వాదీ పార్టీ సభ్యురాలు పూజా పాల్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ మీద ప్రశంసల వర్షం కురిపించారు. ఆతిక్ అహ్మద్ అనే రాజకీయనాయకుడు/మతోన్మాది/హంతకుడు/గూండా ఉండేవాడన్న సంగతి గుర్తుండే ఉంటుంది. ఇతడిని 2013లో యోగి ప్రభుత్వ హయాంలో పోలీసులు ఎన్‌కౌంటర్ చేసి తుదముట్టించారు. ఇతడి మీద ఉన్న 160 క్రిమినల్ కేసులలో ఒకటి రాజుపాల్ హత్య కేసు. ఈ రాజుపాల్ భార్య పూజ. ఆతిక్ అహ్మద్‌ను మట్టిలో కలిపేసి నా భర్త ఆత్మకు శాంతి చేకూర్చినందుకు ధన్యవాదాలు అన్నారు పూజ. రాష్ట్రంలో శాంతి భద్రతలు అమోఘం అంటూ యోగిని కొనియాడారామె. దీనితో ఆ ప్రతిపక్ష సభ్యురాలి వ్యాఖ్యకి అధికార పక్షం వారు బల్లలు చరిచి హర్షం వ్యక్తం చేశారు. ఏ ఇతర ముఖ్యమంత్రి కూడా ఇంత సత్కార్యం చేయగలిగేవారేకాదని కూడా ధైర్యంగా చెప్పారామె. నా భర్తను అన్యాయంగా చంపిన ఆతిక్ మీద ఎవరైనా చర్య తీసుకుంటారేమోనని ఎదురు చూశాను. ఆఖరికి యోగి ఆ పని చేశారు, నాకు న్యాయం చేశారని ఆమె నిర్మొహమాటంగా చెప్పారు. గూండాగిరిని ఏ మాత్రం సహించకుండా సంఘ వ్యతిరేక శక్తులను మట్టుపెడుతూ, శాంతిభద్రతలను కాపాడుతున్న యోగి, నాలాగే ఎందరో మహిళల ఆక్రోశానికి తగిన సమాధానం ఇచ్చారని పూజాపాల్ చెప్పారు. ఈ రోజు రాష్ట్రం మొత్తం ఆయన కేసి నమ్మకంతో చూస్తున్నదని అన్నారామె. ఆతిక్ అహ్మద్ ఎన్‌కౌంటర్ అయినందుకు ఆనాడు సమాజ్‌వాదీ పార్టీ కంటికి మింటికీ ఏకధారగా దుఃఖించింది. అతడు లోక్‌సభకు వెళ్లాడు. ఆ రాష్ట్ర అసెంబ్లీలో కూడా కూర్చున్నాడు. ఇండిపెండెంట్ రాజకీయవేత్తగా జీవితం ప్రారంభించిన ఈ గూండాను సమాజ్‌వాదీ పార్టీ, బహుజన సమాజ్ పార్టీ, అప్నాదళ్ (కామెరావాది వర్గం) తమ తమ అవసరాల కోసం పెద్ద నాయకుడిని చేశాయి. రేపిస్ట్ అయినా, పచ్చి నెత్తురు తాగే వాడే అయినా, గూండా అయినా ముస్లిం అయితే చాలు నెత్తిన పెట్టుకుని పూజించే సమాజ్‌వాదీ కూడా ఇతడిని పార్టీ నుంచి బహిష్కరించింది. ఇతడు చేసిన తప్పు మామూలుది కాదు మరి! ముస్లింలు పరమ పవిత్రంగా భావించే ఒక మసీదులోనే లైంగిక అత్యాచారానికి పాల్పడిన కొందరికి ఆతిక్ ఆశ్రయం ఇచ్చాడని తేలడం, దీనితో జనంలో గగ్గోలు మొదలు కావడంతో ఇక తప్పక సమాజ్‌వాదీ ఆతిక్‌ను బయటకు గెంటింది. ఇతడు జైలు నుంచి నామినేషన్ వేసినా గెలిచేవాడు. ఎక్కువ అలాగే గెలిచాడు. ఇతడి తమ్ముడు, కొడుకు కూడా ఆతిక్‌కు తగినవారే. ఈ ఇద్దరినీ కూడా ఉత్తరప్రదేశ్ పోలీసులు ఎన్‌కౌంటర్‌లో లేపేశారు. మార్చి, 2023లో ఎన్‌కౌంటర్ చేసినప్పుడు ఇతడి కుటుంబం నుంచి స్వాధీనం చేసుకున్న ఆస్తి రూ. 11,684 కోట్లు. ఒక నిరుపేద గుర్రబ్బండి తోలే వ్యక్తి కుమారుడు ఆతిక్ ఇంత ఆస్తి సంపాదించేడంటే నమ్మశక్యంగా ఉండదు. అయినా నిజం. కొసమెరుపు.. పూజను పార్టీ నుంచి గెంటేశారు.

సతీసహగమనం చరిత్ర గుట్టు ఇదేనా?



భారతదేశ చరిత్ర ఔన్నత్యం గురించి తెలిసినా, చిరకాలం వలస దేశంగా ఉంచాలనుకుంది ఇంగ్లండ్. మీరు బానిసత్వంలోకి రావడానికి మీ గతమే కారణమన్న అభిప్రాయం కలగచేయడానికి చాలా చేశారు. ఆర్యుల రాక సిద్ధాంతం అందులో ఒకటి. ఇవే కాకుండా కొన్ని దురాచారాలను చూపించి మీ గతమంతా వాటితోనే నిండి ఉందన్న వాదన లేవదీశారు. సతీసహగమనం అలాంటి వాటిలో ఒకటి. నిజంగానే సతి అనే దురాచారం ఎంతో ఘోరమైనది. అమానుషమైనది. కానీ ఇది ఇంగ్లిష్ ప్రభుత్వం చూపించిన స్థాయిలో బ్రిటిష్ ఇండియాలో ఉందా? లేదనే అంటున్నారు సతీశ్ ఝుంఝున్‌వాలా, ఆనంద్ ముఖర్జీ. సతీ సహగమనం అచారం పేరుతో భారతీయ చరిత్ర నిండా ఆంగ్లేయులు కమురు కంపును నింపారని ఆ ఇద్దరు రచయితలు తేల్చారు. 'సతి: ది మిత్ ఆఫ్ విడో బర్నింగ్ ఇన్ బ్రిటిష్ ఇండియా' అనే పుస్తకంలో పలు వివరాలు ఇచ్చారు. సతి ఆచారం గురించి బ్రిటిష్ వారు ఇచ్చిన కథనాలను ఈ పుస్తకం సవాలు చేసింది. సతి ఆచారం గురించి బ్రిటిష్ ఇండియాలో అతిశయోక్తులు చెప్పారని, వివరాలను వక్రీకరించారని ఆ రచయితలు పేర్కొన్నారు. రాజా రామ్మోహన్ రాయ్ ఉద్యమం మేరకు విలియం బెంటింక్ ఈ దురాచారాన్ని నిషేధించాడని చరిత్ర చెబుతోంది. ఈ నిషేధానికి కావలసిన ఆధారాలను వారు పురాణాల నుంచి, జానపద కథల నుంచి తీసుకున్నారని రచయితలు చెబుతున్నారు.యాజ్ఞవల్క్య, మనుస్మృతులను కూడా సంప్రదించినట్టు చెప్పుకున్నారు. నిజానికి ఆ రెండు స్మృతులు సతి ఆచారాన్ని మత అనివార్యతగా పేర్కొనలేదు. సతి ఆచారం గురించి ఈ రెండు స్మృతులు గట్టిగా చెప్పి ఉంటే, వితంతువులకు నిబంధనలు చెప్పవలసిన ఏం ఉంటుందని రచయితలు ప్రశ్నించారు. ఆ రెండు స్మృతులు భర్త పోయిన స్త్రీలు సహగమనం చేయడం కంటే వారు సన్యాసం స్వీకరించడం లేదా పునర్ వివాహం చేసుకోవచ్చునని కూడా సూచించా యంటారు ఆ ఇద్దరు రచయితలు. కాబట్టి సతి గురించి ఇంగ్లిష్ అధికారులు చేసిన వక్రీకరణలను ఈ ఇద్దరు పూర్తిగా నిరాకరించారు. దీని ఉద్దేశం ఒకటే– రాజకీయ కారణం అని కూడా తేల్చారు. 1815–1828 మధ్య కలకత్తా నగరంలో వందలాది సతీ సహగమనాలు జరిగాయని చెప్పడాన్ని కూడా ఈ పుస్తకంలోని రెండో అధ్యాయం సవాలు చేసింది. ఆ గణాంకాలను బట్టే 1829లో సతీ సహగమన నిషేధ చట్టం తీసుకువచ్చారని చెబుతారు. ఆ రెండు సంవత్సరాల మధ్య వందలాది సహగమనాలు జరిగాయనడమే అతిశయోక్తి అని, సరైన ఆధారాలు కూడా లేవని ఆ రచయితలు చెప్పారు. అలాంటి చట్టం ఒకటి తీసుకురావడానికి ఈ కథలన్నీ అల్లారని వారు వాదించారు. ఏ విషయం గురించి భారతీయులకు చెప్పాలన్నా మొదట ఆంగ్లేయులు సతి గురించి ప్రస్తావించేవారని చెప్పే పలు ఆధారాలను వారు ప్రస్తావించారు. వలస పాలన కొనసాగింపును అడ్డుకోకుండా భారతీయుల గతమంతా అనాగరికమే అని చెప్పడానికి ఇదంతా వ్యూహాత్మకంగా చేశారని రచయితలు ఆరోపించారు. భారతదేశంలో జరిగిన చిట్టచివరి సతీ సహగమనం అంటూ 1987 నాటి రూప్ కన్వార్ ఉదంతాన్ని కూడా రచయితలు తీసుకువచ్చారు. అప్పుడే సతీ ఆచారాన్ని, సతీమాత పేరుతో పూజలు ఆరాధనలు జరపడం ప్రభుత్వం నిషేధించింది. నిజానికి సతీమాత ఆరాధన అనేది ఇటీవలి ఆచారం కానేకాదని సతీశ్ ఝుంఝున్‌వాలా వాదిస్తున్నారు. రాజస్థాన్‌లో ఈ ఆరాధన ఉంది. కానీ ఇది శతాబ్దాలుగా ఉందని అన్నారు. అక్కడ ఉన్న ఒక సతీమాత ఆలయానికి ఆయన ధర్మకర్త కూడా. అంతిమంగా రచయితలు కోరినది ఒకటే. వలస పాలకులు రాసిన చరిత్రను పునఃపరిశీలన చేసుకోమనే.

'విభజన నాటి అత్యాచారాల స్మరణ అక్కర్లేదు!'

దేశం కోసం త్యాగం చేసిన వారిని, స్వాతంత్ర్య సమరయోధులని గౌరవించడం కమ్యూనిస్టులకు ఎప్పటికీ చేతకాదు. అలాగే 1947 నాటి విభజన పేరుతో జరిగిన హింసాకాండ వివరాలను దాచి పెడదామని మొదటి నుంచి కుట్ర చేస్తూనే ఉన్నారు. అసలు చరిత్రలో ముస్లిం దండయాత్రలలో జరిగిన ఘోరాల గురించి పాఠ్య పుస్తకాల నుంచి తొలగించిన ఘనత వీళ్లదే. వీళ్ల తొత్తులైన ఆచార్యులు, పండితులది కూడా. ఇప్పటికీ అదే విధానం మార్క్సిస్టులు కొనసాగిస్తున్నారు. ఆగస్ట్ 14వ తేదీని విభజన నాటి అత్యాచారాల సంస్మరణ దినంగా పాటించమని నరేంద్ర మోదీ ఇచ్చిన పిలుపు పాటించరాదని ఆదేశించడం దానికి కొనసాగింపే. విభజన నాటి అత్యాచారాల స్మరణ దినం పాటించమంటూ ఆగస్ట్ 12న గవర్నర్ రాజేంద్ర అర్లేకర్ ఇచ్చిన ఆదేశాన్ని బేఖాతరు చేయవలసిందంటూ కేరళ ప్రభుత్వం ఆదేశించింది. అసలు స్వాతంత్ర్య దినోత్సవం నేపథ్యంలో విద్యాలయాలలో ఎలాంటి కార్యక్రమాలు జరపవలసిన అవసరం లేదన్నదే కేరళ ప్రభుత్వ విధానమని ఆ రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ మంత్రి ఆర్. బిందు విలేకరుల సమావేశంలో నిస్సిగ్గుగా ప్రకటించింది. ఎందుకంటే ఆ జ్ఞాపకాలు మతాల వారీగా జనం విడిపోయే అవకాశం తెస్తాయట. ఈ విషయంలో చర్యలు తీసుకోవలసిందిగా కళాశాల విద్యా విభాగం సంచాలకులకు ఆదేశాలు కూడా ఇచ్చామని మంత్రి చెప్పింది. అయితే ప్రధాని పిలుపు మేరకు ఆగస్ట్ 14 విభజన నాటి అత్యాచారాల దినంగా పాటించాలని గవర్నర్ గత వారమే విశ్వవిద్యాలయాలకు సూచించారు. దీనితో యూనివర్సిటీల నుంచి వాటి పరిధిలోని కళాశాలలకు ఆదేశాలు వచ్చాయి. ఇదే కమ్యూనిస్టు సర్కారుకు ఆగ్రహం తెప్పించింది. వీధి నాటకాల వంటి ప్రక్రియలతో నాటి అరాచకాలను, రక్తపాతాన్ని ప్రజలకు గుర్తు చేయవలసిందని కూడా గవర్నర్ కోరారు. గవర్నర్ ఇచ్చిన ఆదేశాల పట్ల ఇంతకు ముందే ముఖ్యమంత్రి పినరయ్ విజయన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాడు. రాజ్‌భవన్ నుంచి వెళ్లిన ఆదేశాలన్నీ సంఘ పరివార్ అజెండాను అమలు చేయడానికి ప్రయత్నిస్తున్నవేనని విమర్శించారు. అన్నట్టు ఈ విషయంలో కాంగ్రెస్ కూడా కమ్యూనిస్టుల బాటలోనే నడిచింది. విభజన నాటి అత్యాచారాల దినం పాటించవలసిందిగా గవర్నర్ ఇచ్చిన ఆదేశాలను కాంగ్రెస్ నాయకత్వంలోని యూడీఎఫ్ కూడా తీవ్రంగా విమర్శించింది. గవర్నర్ వైఎస్ చాన్సలర్లకు పంపిన ఆదేశాలు కేవలం సంఘ పరివార్ అజెండాకు సంబంధించినవేనని విపక్ష నాయకుడు వీడీ సతీశన్ అన్నారు. అయినప్పటికి గవర్నర్ రెండోసారి కూడా ఆగస్ట్ 14న విభజన నాటి అత్యాచారాల స్మరణ దినంగా పాటించాలని సూచనలు పంపారు. ★

కథ

"శాంతా.. నేను టీ తాగానా?" అడిగాడు సదాశివం. "ఇందాక నేనే కదండీ ఇచ్చాను.." అంది శాంత కుమారి.

"ఏంటోనోయ్ తాగినట్టే లేదు. పాలున్నాయేమో 'టీ' పెట్టరాదూ.." అడిగాడు. "పెట్టరాదు.." అంది శాంత.

"నువ్వెందుకు ఇంత కఠినంగా మారిపోయావు శాంతా..?" అన్నాడు సదాశివం

"మనం కొనేది ఖరీదైన డిలైట్ పాలు. కోడలు పిల్ల నీళ్లు కూడా తక్కువే కలిపేది. ఉదయాన్నే నీకు నాకు టీ, బుజ్జిగాడికి హార్లెక్స్, పెద్దాడికి కాఫీ. కోడలు పిల్ల టీ, కాఫీ తాగదు కాబట్టి సాయంకాలం నీకూ నాకు 'టీ' కి వస్తున్నాయ్" అంది.

"కోడలు పిల్ల టీ తాగక పోతే నేం పాలల్లో బోర్నవిటా వేసుకొని తాగుతుంది గా.." అన్నాడు సదాశివం.

"హుష్.. హుష్.. నోటికొచ్చింది వాక్కండి.." అంది శాంత.

"నా నోరు కప్పెట్టింది చాలు కనీసం 'టీ' డికాషన్ అయినా కలుపుకొని రా.." చెప్పాడు.

"టీ పొడి మాత్రం ఊరకే వస్తుందా?తాజ్‌మహల్ టీ పొడి కేజీ ధర ఎంతో తెలుసా?" అడిగింది.

"టీ పొడి ధర తెలియకుండానే ఇంతకాలం నేను నీతో కాపురం చేశానా?" అన్నాడు సదాశివం.

"మీరు తెచ్చింది అప్పట్లో లూజ్ 'టీ' పొడి, ఇప్పుడు పిల్లాడు తెచ్చేది కంపెనీ 'టీ'పొడి. పొదుపు గానే వాడాలి" అంది.

"సరే.. చిల్లర ఒక పది రూపాయలు పట్రా.. అలా రోడ్డు మీద వరకూ పోయి వస్తా.." అన్నాడు సదాశివం.

"మీరు తప్పిపోతే మిమ్మల్ని వెతకడానికి ఆటోకి మాకు రెండొందలు అవుతుంది.." అంది శాంత.

"నీతో పెద్ద చావొచ్చిపడిందే.." కాస్త కోపంగానే అన్నాడు సదాశివం స్వరం పెంచి.

"కాస్త చిన్నగా మాట్లాడండి మావయ్యా.. పండుగాడు ఇప్పుడే పడుకున్నాడు.." అంది లావణ్య లోపలి నుంచి బయటకు వచ్చి.

"ఎంత చెప్పినా ఈన గారికి అర్థం కాదమ్మా. ఈయన రంధి ఈయనదే" అంది.

కాసేపటి తర్వాత అటుగా తమ పని మనిషి బుజ్జమ్మ పోవడం గమనించింది శాంత. తమ ఇంటికి దగ్గర్లోనే మరో రెండిళ్లల్లో కూడా పని చేస్తూ ఉంటుంది బుజ్జమ్మ. పనులు పూర్తి చేసుకొని వెళ్లేటప్పుడు కనిపిస్తూ కూడా ఉంటుంది. గోడ దగ్గరకు వచ్చి "బుజ్జీ.. బుజ్జీ" అని పిలిచింది.

"ఏంటమ్మగారూ.." అంటూ వచ్చింది బుజ్జమ్మ.

"మీ అయ్యగారికి కాస్త పొలిథిన్ కవర్లో టీ తెచ్చి పెట్టవే.." అంది. "ఎందుకమ్మా.. ఇంట్లో పాలు లేవా?" అడిగింది.

"అవి పిల్లాడికి కావాలి లేవే.." అంది.

"ఏంటోనమ్మా. మీ పొదువు." గొణిగింది. ఇంతకు ముందు అంట్లు తోమి గచ్చుమీద తడి బట్ట వేసేది బుజ్జమ్మ. "నువ్వు అంట్ల వరకు తోము బుజ్జమ్మా.." అంది లావణ్య.

"ఎందుకనమ్మగారూ.." అడిగింది. "ఇంట్లో ఇద్దరం ఆడవాళ్లం ఖాళీగా ఉన్నాం.. ఇల్లు తుడుచుకో లేమా?" అంది.

"ఇలా అందరూ అనుకుంటే మాకెలా పనులు దొరుకుతాయమ్మా.." అంది బుజ్జమ్మ.

"నీకు పని కావాలని మేం శక్తికి మించిన భారం మోయలేంగా? చెప్పు.. గిన్నెలు తోమడం వరకే పరిమితం అవుతావా?అవి కూడా మమ్మల్నే చేసుకోమంటావా?"అంది.

"అంతమాటనకండి అమ్మగారూ! నా కడుపు కొట్టకండీ." అంది.

"మా ఒక్కళ్ల వల్ల మీకేం కడుపు నిండదు లేవే" అంది లావణ్య.

"నాలుగిళ్లల్లో పని చేస్తేనే కదమ్మా..మాకు ఒక వదివేలు వచ్చేది.." అంది బుజ్జమ్మ. అది గుర్తుకొచ్చింది ఇద్దరికీ. ఇరవై రూపాయలు ఇచ్చింది శాంత. "స్పెషల్ 'టీ' తేనా అమ్మా.." అడిగింది.

"మామూలుది చాలు లేవే.." అంది.

"స్పెషల్ 'టీ' అంటే అప్పుడే 'టీ' పొడి వేసి ఫ్రెష్‌గా జలీల్ పెట్టి ఇస్తాడమ్మా. నార్మల్ టీ అంటే అదే టీ పొడిలో వేడి నీళ్లు పోసి ఇస్తాడు. రంగు రుచి వాసన అవేవి ఏవీ ఉండవ్. చిక్కదనం కూడా ఉండదు.." అంది.

తనతో వాదించలేక "ఏదో ఒక టీ తీసుకు రావే.." అంది.

"సరే అమ్మగారూ.." అంటూ వెళ్లింది.

బుజ్జమ్మ వెళ్లాక లోపలికి వచ్చి "బుజ్జీని పంపాలే టీ కోసం కాస్త ఓపిక పట్టయ్యా.."అంది.

"బయట ఏ 'టీ'పొడి వాడుతారో?" గొణిగాడు

మతిమరుపు మనిషి

శరత్ చంద్ర



సదాశివం.

"ఇక మీ రాచరికం అలవాట్లు ఆపండి" అంది.

''టీ తాగడం రాచరికమా?'' అన్నాడు సదాశివం.

"టీ తాగడం రాచరికం కాదు. మీలా రెండు మూడుసార్లు తాగడం మనలాంటి వాళ్ల ఇళ్లల్లో రాచరికంతో సమానమే" అంది.

''అవేం మాటలు శాంతీ..'' అన్నాడు. "వాస్తవంలోకి రండి.." అంది.

"తిండి విషయంలో ఎప్పుడైనా రాజీపడ్డామా? పిల్లల కెరీర్ విషయంలో కాంప్రమైజ్ అయ్యామా? మన ఆర్థిక పరిస్థితి బావోలేక పోయినా పెద్దోడు దొరబాబులా ఉన్నాడు కాన్వెంట్ చదువులు చదివిద్దాం అంటే నీ మాటలు కాదన్నానా?" అన్నాడు.

"ఏం మీకు మాత్రం అప్పుడు లేదా?" అంది.

"ఉందనుకో...గవర్నమెంట్ స్కూల్స్ బావున్నాయ్ కదా అని అందరూ అంటున్నా నిన్ను సంతోషపెట్టా లనే కాన్వెంట్ చదువులు చదివించా. కాకపోతే ఆ రోజుల్లో ఖర్చుకి వెనుకాడలేదని చెప్పడం నా ఉద్దేశ్యం" అన్నాడు.

"సరే..మీ ఉద్దేశ్యం మడిచి చొక్కా జేబులో పెట్టండి.." అంది వ్యంగ్యంగా, అంతలోకి బుజ్జమ్మ ఒక పొలిథీన్ కవర్లో 'టీ' దాంతోపాటు రెండు పేపర్ కప్పులు కూడా తెచ్చింది.

"మీరు కూడా తాగుతారా అమ్మా.." అడిగింది.

"నాకొద్దు.." అంది శాంత.

"మీరు కూడా తాగుతారేమోనని రెండు కప్పులు తెచ్చానమ్మా. జిలానీ స్పెషల్ టీ చేసిచ్చాడు. ఫ్రెష్‌గా టీ పొడి కూడా వేసి కాసిచ్చాడు."అంది 'టీ' కప్పులో వంచుతూ.

"ఆ టీ నువ్వు తాగేయ్ బుజ్జమ్మా.." అంది.

"నాకెందుకు లేమ్మా.." అంది బుజ్జమ్మ.

"దాన్నెందుకు ఒత్తిడి చేస్తావ్. మిగతా టీ గ్లాసులో పోసి పెట్టు, తర్వాత కాగబెట్టుకొని తాగవచ్చు కదా.."అన్నాడు సదాశివం.

"కాచి ఇస్తావుంటే సాయంత్రం దాకా తాగుతూనే ఉంటారు." అని బుజ్జమ్మ వైపు తిరిగి "బుజ్జీ నువ్వు తాగేయ్" అంది.

"సరే అమ్మగారూ" అని బుజ్జమ్మ 'టీ' తన గ్లాసులో ఒంపుకుంది.

''కోడలు గారు లోపల ఉన్నారామ్మా..'' అడిగింది.

"అవును.. పిల్లాడ్ని నిద్ర పుచ్చుతుంది."అంది.

"ఇల్లు తుడవడం నేను ఆపేసినప్పటినుంచి మీకు పని ఎక్కువైనట్టు ఉంది అమ్మగారూ.." అంది శాంతి మొఖంలోని అలసట చూస్తూ.

"అదేం లేదు. నా ఇంట్లో పని నేను చేసుకోవడం శ్రమ ఎందుకవుతుందే పిచ్చి మొద్దా..."అంది శాంత.

"మీకు నడుము నొప్పి కదా అమ్మగారూ.. అందుకే అడిగా.." అంది. సదాశివం వింటూ "నువ్వు అంట్లు తోమడం మానేస్తే ఆ డ్యూటీ కూడా మీ అమ్మగారి మీదే పడుతుందే" అన్నాడు నవ్వుతూ.

"అమ్మగారి చేతి గోర్లు అంట్లుతోమితే ఖరాబు అవుతుంటాయి కదా అయ్యగారూ.. ఆ మధ్య నేను రాకపోతే రెండు రోజులు తోమిందంట. మురికంతా గోళ్లలో చేరి తెగ ఇబ్బంది పడింది.." అంది. అటు ఇటు చూస్తూ

"ఇక నువ్వు బయలుదేరు.." చెప్పింది శాంత.

"తాగుతూ ఎలా వెళతానమ్మా. తాగనీయండి.." అంది.

మళ్లీ లావణ్య బయటకువచ్చింది. బుజ్జమ్మతో బయట నుండి 'టీ' తెప్పించు కున్నారని అర్థమైంది.

"బయట నుండి టీ తెప్పించుకొని డబ్బులు హోటల్ వాళ్లకి ధారపోయడం ఎందుకు? కాసేపు అయితే లంచ్ టైమ్ అవుతుంది కదా అత్తయ్యా.." అంది. "అప్పుడే లంచ్ చేయడం నాకు అలవాటు లేదు కదమ్మా." అన్నాడు సదాశివం కోడల్ని చూస్తూ.

"డబ్బులేం చెట్లకి కాయవు కదా మావయ్యా? వృథా చేయకండి.." అంది లావణ్య.

పరిస్థితి అర్థమై అక్కడ్నించి జారుకుంది బుజ్జమ్మ.

"ఏం మనిషో ఈయన చెప్పింది వినడు.." అంది.

"పప్పు తాళింపు వేసావా అత్తయ్యా?.." అడిగింది.

ఇద్దరూ లోపలికి వెళ్లిన వైపుచూస్తూ “ఉదయం టిఫెన్ తర్వాత టీ తాగలేదు కదా.. ఏంటి తను నేను ‘టీ’ తాగాను అని అంటుంది.” అనుకున్నాడు సదాశివం. వంట చేస్తున్న శాంత కళ్లల్లో నీళ్లు తిరిగాయ్. భర్త అలవాటు శాంతకు తెలుసు. ఇంట్లో ఉంటే ప్రతి రెండు గంటలకి ‘టీ’ అడుగుతాడు. అతడికి వచ్చిన జబ్బు తనకో వరమైందని మొదటిసారి భావించింది. ఉదయం పాల పాకెట్ కట్ చేస్తుంటే.. “పిల్లాడికి పాలు తగ్గుతున్నాయ్. కాస్త టీలో పాలు తగ్గించండి అత్తయ్యా..” అంది.

“వేస్తానమ్మా..” అంది శాంత.

“ఆయన వచ్చే టైమ్ అవుతుంది. ఫ్రిజ్‌లో బంగాళాదుంపలు ఉన్నాయ్.. తాళింపు కూడా చేయండి. మీరు బాగా చేస్తారు కదా” అంది.

“నే చేసేస్తాలే అమ్మా..” అని వంటగదిలోకి వెళ్లింది శాంత.

ఇద్దరూ లోపలికి వెళ్లిన వైపుచూస్తూ “ఉదయం టిఫెన్ తర్వాత టీ తాగలేదు కదా.. ఏంటి తను నేను ‘టీ’ తాగాను అని అంటుంది.” అనుకున్నాడు సదాశివం. వంట చేస్తున్న శాంత కళ్లల్లో నీళ్లు తిరిగాయ్. భర్త అలవాటు శాంతకు తెలుసు. ఇంట్లో ఉంటే ప్రతి రెండు గంటలకి ‘టీ’ అడుగుతాడు. అతడికి వచ్చిన జబ్బు తనకో వరమైందని మొదటిసారి భావించింది. ఉదయం పాల పాకెట్ కట్ చేస్తుంటే.. “పిల్లాడికి పాలు తగ్గుతున్నాయ్. కాస్త టీలో పాలు తగ్గించండి అత్తయ్యా..” అంది.

“సరేలేమ్మా..” అంది. ‘టీ’ తాగకపోతే ఏమౌవుతుందిలే అని అసలు టిఫిన్ చేశాక ‘టీ’ నే పెట్టలేదు.

* * *

“కాసేపటి క్రితమేగా తిన్నది. మళ్లీ ప్లేటులో తెచ్చావ్..” అన్నాడు సదాశివం. “మీ మతిమండా.. మీరెప్పుడు తిన్నారు? ఇప్పుడేగా తేవడం” అంది శాంత. “అసలు అల్జీమర్ జబ్బు నీకొచ్చినట్టుంది. నా ఆకలి నాకు తెలీదా?” అన్నాడు.

అప్పుడే అక్కడికొచ్చిన లావణ్య “తిన్నాను కదా అని మావయ్యగారు అంటున్నారు కదా అత్తయ్యా? ఆకలయితే మళ్లీ అడుగుతారులే..” అంది.

“ఇవి ఖరీదైన బియ్యం కదమ్మా.. రాత్రికి ఎవరూ ఈ అన్నం తినరు. వీధి కుక్కలకి వేయాలి. మీ మావయ్య నైట్ చపాతీలే కదా తింటారు.” అంది. “పర్వాలేదత్తయ్యా.. ఆ రొట్టె ఆపేసి అన్నమే పెట్టండి. ఒక రోజుకేం షుగర్ పెరిగిపోదులే..” అంది.

“ఈయనకి షుగర్ పెరిగిపోతే లేనిపోని సమస్యలు వస్తాయమ్మా. వాటికి పెట్టే ఖర్చులు మనకి తడిసి మోపెడవుతాయి.” అంది.

“అదీ నిజమే.. ఏదోలా మీరే కన్విన్స్ చేయండి..” అంది.

సాయంత్రం అవుతుండగా సదాశివం స్నేహితుడు రామచంద్రం వచ్చాడు. పడుకొని ఉన్న మిత్రుడి దగ్గరకు వచ్చి “ఏంట్రా సదా! పడుకొని ఉన్నావ్? ఒంట్లో బాగాలేదా?” అడిగాడు.

“అదేం లేదురా.? ఏంటి సంగతులు?” అడిగాడు. అప్పుడే అటుగా వచ్చిన శాంతను చూసి.. “నాకేం ‘టీ’ పెట్టవద్దమ్మా. నేనూ సదా అలా బయటకు వెళ్లి వస్తాం” అన్నాడు.

“బ్రతికించారు..” అనుకుంది శాంత.

“ఇప్పుడు బయటకు ఎందుకు లేరా?” అన్నాడు సదాశివం.

“లెగరా..మీ ఇంటి పక్కన పార్కు ఉంది కదా. కాసేపు నడుద్దాం” అన్నాడు.

“సరే పదా..” అన్నాడు సదాశివం. సదాశివం కాస్త దూరంగా ఉన్న చెప్పులు స్టాండ్ దగ్గరకి వెళ్లడంతో తన బొడ్లో ఉన్న యాభయ్ రూపాయలు ఇచ్చి “ఆయనకి టిఫిన్ చేయించండి..” అంది.

“నా దగ్గర ఉన్నాయి లేమ్మా..”అన్నాడు.

“పర్వాలేదు ఉంచండి. ప్రతిసారి బయటకు తీసుకెళ్లి మీరే కదా ఖర్చు పెడతారు..” అంది. అయిష్టంగానే తీసుకున్నాడు. బయటకొచ్చాక “అరే... శేషమ్మ పునుగులు బాగా చేస్తుంది కదా. ఒక ప్లేటు తిని వెళదాం” చెప్పాడు.

“సరే పదా.. ఆకలిగానే ఉంది”అన్నాడు సదాశివం.

వాళ్లని చూసి శేషమ్మ రెండు ప్లేట్లలో వేడివేడి పునుగులు ఇచ్చింది. సదాశివం ఆవురావురమని తిన్నాడు. “ఏంట్రా మధ్యాహ్నం లంచ్ చేయలేదా?” అడిగాడు.

“చేసానురా.. షుగర్ ఎక్కువై ఆకలేస్తుందేమో..” చెప్పాడు.

“టిఫిన్ చేసాక ‘టీ’ తాగి వెళదాం” చెప్పాడు రామచంద్రం.

“మళ్లీ తాగుదాం పార్కుకి వెళ్దాం పదా..” అన్నాడు సదాశివం. పార్కులోకి వెళ్లిన మిత్రులిద్దరికి కేరింతలు కొడుతూ ఆడుకొనే పిల్లలు కన్పించారు.

“రాఘవని పార్కులోకి తీసుకెళ్లరా అని చెబుతాను. వాడు పని ఉంది నాన్నా అని కంప్యూటర్లోకి తల దూరుస్తాడు.”అన్నాడు.

“ఇప్పుడు సాఫ్ట్‌వేర్ కంపెనీలు ఎంప్లాయిస్ రక్తం పిండుకుంటున్నాయ్. మా గవర్నమెంట్ ఉద్యోగాల్లో చూడు ఐదుకల్లా బయటకు వచ్చేస్తాం” అన్నాడు. రామచంద్ర ప్రావిడెంట్ ఆఫీస్‌లో పని చేసి ఆ మధ్యే రిటైర్ అయ్యాడు.

“సండే అన్నా తీసుకు పోవచ్చు కదా” అన్నాడు రామచంద్ర.

“చిన్నప్పుడు వాడిని పార్కులోకి తీసుకొచ్చి జారుడుబండ, రంగులరాట్నం అన్నీ ఆడించే వాడిని” చెప్పాడు

“చెప్పు.. రంగులరాట్నం తిరుగుతావా?” అడిగాడు రామచంద్రం నవ్వుతూ, “వద్దులే విరిగిపోతుంది..”అన్నాడు నవ్వుతూ.

“మీ చిన్నోడు కేశవ ఫోన్ చేస్తున్నాడా?” అడిగాడు రామచంద్రం.

“నెలకోసారి వాళ్ల అమ్మకే చేస్తాడు”చెప్పాడు.

“వాడి ఫ్యామిలీ ఎలా ఉంది?” అడిగాడు రామచంద్రం.

“పర్లేదు. డబ్బులు వేయమని రాఘవ వాడితో గొడవ పడుతూ ఉంటాడు.” చెప్పాడు సదాశివం.

“పాపం రాఘవ ఒక్కడే మిమ్మల్ని భరించడం కష్టమే కదా..” అన్నాడు రామచంద్ర.

“అవును. నాకు, శాంత మందులకే నెలకు పదివేల వరకూ ఖర్చవుతుంది. ఎలాగూ తిండి తిప్పలు తప్పవు కదా” అన్నాడు సదాశివం.

“అన్నీ సంగతులు బాగానే గుర్తుంటున్నాయి కదా? మరి నీకు అల్జీమర్ సమస్య ఉందంటాడేంటి మీవాడు” అడిగాడు రామచంద్ర.

“వాడు అనడం కాదు.. మెడికల్ రిపోర్ట్స్ అలా చెబుతున్నాయి. కొందరి ముఖాలు గుర్తొస్తే పేర్లు గుర్తు రావు. ఈ మధ్య శాంత ‘టీ’ ఇచ్చాను అంటుంది. నా కసలు గుర్తే వుండట్లేదు.

అందుకే మళ్లీమళ్లీ అడుగుతుంటాను. ఈ రోజు ఒక విచిత్రం జరిగింది “అంటూ ఆగాడు సదాశివం.

“ఏంటది..?”అడిగాడు రామచంద్ర.

“భోజనం చేయలేదని శాంత అంటుంది. చేశానని నేను అంటాను ” చెప్పాడు.

“నిజమేంటి..?” అడిగాడు.

“తెలీదు”అన్నాడు సదాశివం.

“నిజం ఏంటంటే నువ్వు లంచ్ చేయలేదు..” అన్నాడు నవ్వుతూ..

“గుర్తుంది కానీ శాంతికి చిన్న ట్రీట్‌మెంట్ ఇచ్చాను..” అన్నాడు నవ్వుతూ. “శాంతకి నువ్వు తప్ప ఎవరున్నారు? నువ్వు కూడా బాధ పెడితే ఎలా?”అడిగాడు.

“మరి ‘టీ’ ఇవ్వకుండా ఇచ్చానని చెప్పవచ్చా..?” అడిగాడు కోపంగా. “ఇంటి కష్టాలు ఆడవాళ్లకే తెలుస్తాయి..”అన్నాడు రామచంద్ర.

“ఎన్ని కష్టాలు ఉన్నా.. నిజాలే చెప్పాలి” అన్నాడు సదాశివం.

“సర్లే పదా.. టీ తాగి వెళదాం..”

ఇద్దరూ టీ తాగి ఇంటిదారి పట్టారు. ఇంటికి వెళ్లాక సదా వాష్ రూంకి వెళ్లడం చూసి, "నువ్వు అబద్దం ఆడుతున్న విషయం సదా గుర్తు పట్టాడు.." చెప్పాడు రామచంద్ర.

"నేనేం చెయ్యగలను అన్నయ్యా.. ఈయన కోసమే రాఘవ దగ్గర డబ్బులు తీసుకొని దాచి ఖర్చు చేస్తున్నా. కోడలు పిల్లతో అన్ని విషయాలపై గొడవ పెట్టుకోలేను కదా..?" అంది.

"మీ వదిన అన్ని విషయాలు చెప్పిందమ్మా.. "చెప్పాడు.

"ఇక నా కష్టాలు చెప్పుకోడానికి ఎవరు ఉన్నారు అన్నయ్యా.." అంది. రామచంద్ర భార్య సుమతితో శాంతకి మంచి స్నేహం. ఆ రోజు ఉదయం సుమతితో "ఈయన అలవాట్లు ప్రాణానికి వస్తున్నాయి సుమతీ! పిల్లాడికి పాలు సరిపోవడం లేదు. ఈయన గారు ఇస్తే రోజుకు నాలుగు సార్లైనా 'టీ' తాగుతారు". అంది.

"పిల్లాడికి తల్లి పాలే బలం కదా ఎందుకు ఇవ్వడం లేదు మీ కోడలు..?" అడిగింది సుమతి.

"కారణాలు తను ఎక్కడ నాకు చెబుతుంది? అందం పోతుందని ఇవ్వడం లేదో.. పాలు సరిగ్గా పడక ఇవ్వడం లేదో తెలీదు. పిల్లాడికి పోతపాలే అలవాట య్యాయి.."

సుమతికి ఏం మాట్లాడాలో తోచలేదు. సదాశివం ఒక ప్రింటింగ్ ప్రెస్‌లో పని చేసేవాడు. అప్పట్లో అచ్చు యంత్రాలే ఉండేవి. అక్షరాలు పేర్చి ప్రింట్ చేసేవాళ్లు. సదాశివం మంచి కంపోజర్. కదలకుండా పని చేసేవాడు. వర్క్ డిస్టర్బ్ కాకూడదని గంటకో రెండు గంటలకో 'టీ' తెప్పించేవాడు ఓనర్ నారాయణ అప్పట్నించి 'టీ' అలవాటు అలా స్థిరపడింది. కాలక్రమంలో యంత్రాలు మారాయి. కంప్యూటర్ల ద్వారా డి.టి.పి.చేసే రోజులు రావడంతో ఆ పని మానుకోవల్సి వచ్చింది. పిల్లలు రాఘవ, కేశవ ఇద్దరూ కాలేజీ చదువులకు రావడంతో మరో పని చేతకాక ఇనుప లేత్ వర్క్‌లో పనికి కుదిరాడు. అక్కడ కూడా పని నిరాఘాటంగా కొనసాగడం కోసం 'టీ' అలవాటు కొనసాగింది. పిల్లల చదువుల తర్వాత సెటిల్ అయ్యారు గానీ సదాశివం సెటిల్ కాలేదు. కొడుకులకు పెళ్లిళ్లు అయ్యాయి. పోషణకు పిల్లల మీద ఆధారపడే పరిస్థితి. అల్జీమర్ పలకరించింది అతడ్ని. పెద్దకొడుకు రాఘవ ఒక ప్రైవేట్ కంపెనీలో చేరాడు. రెండోవాడు ఉద్యోగం పేరుతో బెంగళూర్ వెళ్లాడు. గింజుకొని.. గింజుకొని నెలకి ఐదువేలు వేస్తుంటాడు. "మీ ఒక్కడిదేనా పేరంట్స్ బాధ్యత.. "అని లావణ్య గుంజు కుంటూ దెప్పుతూ ఉంటుంది. సదాశివం, శాంతి ఇద్దరూ గమనిస్తూనే ఉంటారు.

* * *

"ఏంటన్నయ్యా.. నువ్వు చెప్పేది.." అడిగాడు కేశవ.

"అవున్రా.. నాన్న తప్పి పోయాడు.." చెప్పాడు రాఘవ.

"ఎలా జరిగింది అన్నయ్యా అమ్మ ఎప్పుడూ నాన్నను కనిపెట్టుకొనే ఉంటుందిగా.."అడిగాడు.

"నాన్నకి 'టీ' ఎక్కువ తాగే అలవాటు ఉంది కదా? 'టీ' పెట్టి ఇవ్వమన్నాడట. ఇందాకే కదా తాగావ్ అందట అమ్మ. 'టీ'తాగే పిచ్చి ఆపుకోలేక అమ్మ నిద్ర పోతున్న సమయం చూసి బయటికి వెళ్లాడు. మళ్లీ తిరిగి రాలేదు" చెప్పాడు.

"కంప్లైంట్ ఇస్తేనే కదా అన్నయ్యా పోలీసులు వెదకగలరు.. " అన్నాడు. "సరే" సని పోలీస్ కంప్లైంట్ ఇచ్చాడు రాఘవ. సదాశివం ఫొటోలు కూడా ఇచ్చాడు. అవి పాతవి. ఈ మధ్య కాలంలో సదాశివం ఫోటోలు ఏవీ తీసుకోలేదు.

మనవడి ఫంక్షన్లో కూడా ఫొటోలు ఏవీ తీసుకోలేదు. సదాశివం స్నేహితుడు రామచంద్ర మిత్రుడ్ని ఊరంతా వెతికాడు.ఒక రోజు అలిసిపొయ్యి

"లావణ్యా.. అమ్మ చేతికి కొంచెం డబ్బులు ఇచ్చిపెట్టు. నాన్నకు ఏమైనా అవసరం ఉంటే చూసుకుంటుంది గదా? నా పనుల్లో నేను ఉంటాను కదా?" అన్నాడు. రెండుమూడు సార్లు "కొంచెం డబ్బులు కావాలిరా.." అని తల్లి అడగ్గానే "నన్ను అడగడం ఎందుకమ్మా? నా జేబులో ఉంటాయి కదా తీసుకెళ్లు" చెప్పాడు. శాంత ఇబ్బందిగా చూస్తుంటే.. "నువ్వు నిద్రపోయేప్పుడు నీ కొంగుకు కట్టిపెట్టుకున్న డబ్బుల్ని ఎన్నిసార్లు విప్పి తీసుకు వెళ్లాను కదామ్మా! నీ కొడుకు దగ్గర నీకు మొహమాటం ఏంటి" అనేవాడు..

వచ్చిన రామచంద్రని చూసి. "ఎన్ని రోజులు వెతుకుతారు అన్నయ్యా వది లేయండీ.."అంది శాంతి.

అప్పటికి సదాశివం ఇల్లు వదిలి వెళ్లి పది రోజులు అవుతుంది.

"వాడు వెళ్లాక ఎలా ప్రశాంతంగా ఉండగలుగు తున్నావమ్మా..?" అడిగాడు రామచంద్ర. "రోజూ అబద్దాలు చెప్పే శ్రమ తగ్గింది అన్నయ్యా.. "అంది శాంత.అర్థం కానట్టు చూశాడు రామచంద్ర.

లోపలి నుండి బయటకు వచ్చిన లావణ్య.. "రామచంద్ర అంకుల్‌కు 'టీ' పెట్టుకురానా అత్తయ్యా..?" అడిగింది.

"అన్నయ్య 'టీ' తాగడం మానేశారటమ్మా.." చెప్పింది.

ఆశ్చర్యంగా చూశాడు రామచంద్ర. శాంత మాటలు అర్థమై.. "అవునమ్మా టీ మానేశాను.." చెప్పాడు.

"ఇక మీరు శ్రమ పడి వెదక్కండి అన్నయ్యా.. పిల్లలు పోలీస్ కంప్లైంట్ ఇచ్చారు కదా?" అంది. "సరే" అని పైకి లేచి "సదా సమాచారం ఏం తెలిసినా చెప్పమ్మా.."అన్నాడు. రామచంద్ర వెళ్లిన వైపే చూస్తుండి పోయింది శాంత. ఒక రోజు రాత్రి భర్త అన్న మాటలు ఆమె చెవుల్లో గింగిర్లు తిరిగాయి. "చిన్నోడి కంటే పెద్దోడే మంచోడు. మనల్ని కళ్లల్లో పెట్టి చూసుకుంటున్నాడు. చిన్నోడి చదువుల కోసం అయిన అప్పులు కూడా వాడే తీరుస్తున్నాడు. చిన్నోడికి అంత బాధ్యత తీసుకొనే స్వభావం లేదు. పెద్దోడి జీవితం బావుండాలి. అమ్మగా ఎప్పటికీ నీ మద్దతు వాడికే ఉండాలి. కోడలి పిల్ల కాస్త పొదుపరి. మనలాగాఉంటే కుదరదు కదా? కాస్త పొదుపు చేస్తేనే కదా వాళ్ల పిల్లలకు కాస్త మిగిలించి ఇవ్వగలరు. మనలా కాదు కదా? నువ్వేం ఆ అమ్మాయిని అపార్థ చేసుకోకు. వాడి దృష్టికి ఏమీ తీసికెళ్లకు" ఇదీ సదాశివం ఇచ్చిన సందేశం.

తర్వాత శాంత నోరు కుట్టేసుకుంది. కోడలి గురించి ఎప్పుడూ ఏమీ బయటకు చెప్పలేదు. ఇంటి పనంతా తానే చేసేది. "పెద్దోడా ఇల్లు తుడవడానికి ఒక మనిషిని చూడరా.. నాకు నడుములు పట్టేస్తున్నాయ్.." అని చెప్పాలనుకుని ఆగిపోయింది. రెండుమూడుసార్లు ''లావణ్యా.. అమ్మ ఎక్కడ తుడుస్తుంది? " అన్నాడు రాఘవ.

"పిల్లాడు పాలుతాగాక నేనే వచ్చి తుడుస్తానని చెప్పానండీ. మీ అమ్మ గారు ఊరుకుండే మనిషి కాదు కదా? పైగా శుచీ, శుభ్రత ఎక్కువ.."అంది. రాఘవ భార్యని ఆ రోజు ఎగాదిగా చూశాడు.

"లావణ్యా.. అమ్మ చేతికి కొంచెం డబ్బులు ఇచ్చిపెట్టు. నాన్నకు ఏమైనా అవసరం ఉంటే చూసుకుంటుంది గదా? నా పనుల్లో నేను ఉంటాను కదా?" అన్నాడు. రెండుమూడుసార్లు "కొంచెం డబ్బులు కావాలిరా.." అని తల్లి అడగ్గానే "నన్ను అడగడం ఎందుకమ్మా? నా జేబులో ఉంటాయి కదా తీసుకెళ్లు" చెప్పాడు.

శాంత ఇబ్బందిగా చూస్తుంటే.. ''నువ్వు నిద్రపోయేప్పుడు నీ కొంగుకు కట్టిపెట్టుకున్న డబ్బుల్ని ఎన్నిసార్లు విప్పి తీసుకు వెళ్లాను కదామ్మా! నీ కొడుకు దగ్గర నీకు మొహమాటం ఏంటి " అనేవాడు..

"అమ్మ దగ్గర కొడుక్కి వున్న స్వేచ్ఛ కొడుకు దగ్గర అమ్మకి ఉంటుందా? అందులోనూ పెళ్లైన కొడుకు దగ్గర" స్వగతంగా అనుకునేది.

"నీకైమైనా అవసరాలు ఉంటే లావణ్యకు చెప్పమ్మా.. చూసుకుంటుంది.." అనేవాడు. రెండు మూడుసార్లు అడిగినప్పుడు....

"అసలు చేతిలో డబ్బులు నిలవడం లేదు అత్తయ్యా.. ఆయన ఇవ్వడం అయిపోవడం వెంటవెంటనే జరుగుతున్నాయి. ఆయన జీతంలో సింహ భాగం కొత్తగా మనం తీసుకోబోయే ఫ్లాట్‌కే పోతున్నాయి. మీ చిన్నబ్బాయి ఒక నెల పంపితే మరో నాలుగు నెలలు పంపడు. సర్లే! ఈసారి తీసి పెడతాను ఎంత అవసరమో చెప్పండి" అంది గానీ తాను తీసి పెట్టింది లేదూ తనకి ఇచ్చిందీ లేదు.

అల్జీమర్ సమస్య రాకముందు భర్త మొహమాట పడుతున్నాడని తానే డబ్బులు ఖర్చుకు తీసి ఇవ్వడానికి ట్రై చేసేది. ఒకసారి ఎవరితోనో ఫోన్లో మాట్లాడుతుంటే విన్నది. బహుశా వాళ్ల అక్కయ్య అయ్యి ఉంటుంది. "మా అత్త బాగా దుబారా అక్కా!మామయ్య అవసరాల పేరుతో తీసుకుంటుంది. ఆ డబ్బులు ఏం చేసు కుంటుందో అసలు తెలుసుకోలేం."అంది. అవతల నవ్వుతున్న శబ్దం తనకి విన్పిస్తూనే ఉండేది. చెల్లి పిల్లలు "పెద్దమ్మా ..." అని ఆప్యాయంగా వస్తే.. కనీసం జాకెట్ ముక్క కూడా తీసివ్వడానికి డబ్బులు లేని పరిస్థితి శాంతది.

* * *

ఒక నెల గడిచింది సదాశివం జాడలేదు. శాంత బాగా కుంగిపోయింది. అన్నం కూడా సహించడం లేదు.

"నువ్విలా బెంగ పెట్టుకుంటే ఎలా అమ్మా? నాన్నను వెతికిస్తున్నాం కదా?" అన్నాడు రాఘవ. చిన్న కొడుకు కేశవ కూడా ఒకసారి వచ్చి సముదా యించ బోయాడు. తృణీకారంగా చూసింది కేశవను.

"ఎలాగోలా అడ్రస్ తెలుసుకొని మావయ్య వస్తార్లే అత్తయ్యా.." అంది లావణ్య. పిల్లాడు నానమ్మ మీదికి దూకాడు. "వీడికి నాన్న పేరే పెట్టాను కదమ్మా. వీడిలో నాన్నను చూసుకోమ్మా.." అన్నాడు రాఘవ. కొడుకుని నిర్వికారంగా చూసింది.

"మావయ్య వెళ్లి పోవడం మీరిలా కావడంతో ఈయన పూర్తిగా మనశ్శాంతి కోల్పోయారు అత్తయ్యా. ఈ మధ్య డ్యూటీకి కూడా సరిగ్గా పోవడం లేదు." దిగాలుగా చెప్పింది లావణ్య.

కొడుకు వైపు చూస్తూ.. "నాకేం కాదు.. లేరా నువ్వు డ్యూటీకి వెళ్లు" చెప్పింది శాంత.

"నిన్న రాత్రి నాకో విషయం ఈయన చెప్పారు అత్తయ్యా.. "అని భర్త వైపు చూసింది.

"ఏంటి..?" అన్నట్టు చూసింది శాంత

"కొత్తగా తీసుకుంటున్న ఇల్లు మీ కోసమేనట అత్తయ్యా. మనం అద్దె ఇంట్లోనే ఉండి అమ్మా.. నాన్న ప్రైవసీగా ఉంటారు కొత్త ఇల్లు ఇద్దాం అన్నారు. నేనేం కాదనలేదు" చెప్పింది లావణ్య.

"మీ నాన్న లేని ఇల్లు నాకు ఎందుకురా" అంది

రైల్వే స్టేషన్‌కు వెళ్లి కన్పించిన రైలు ఎక్కాను. అది పోయినంత దూరం వెళ్లాను. నన్ను గమనించిన ఒక పెద్దమనిషి ఎక్కడికి వెళ్లాలని అడిగాడు. జీవితం ముగించాలని 'కాశీ'కి అని చెప్పాను. ఏమను కున్నాడో ఏమో తానే దగ్గరుండి ఒక రైలు ఎక్కించాడు. కాశీలో దిగాక మళ్లీ ఎక్కడికి ఎలా పోవాలో తెలియలేదు. గంగలో మునకేశాను. కడుపు లోకి నీళ్లు వెళ్లాయి. కళ్లు మూతలు పడ్డాయి. కళ్లు తెరిచాక హాస్పిటల్ బెడ్ మీద ఉన్నాను.

శాంత.

"వెదుకుతున్నాం కదా అమ్మా! నాన్న ఎక్కడున్నా త్వరలో పోలీసులు పట్టుకుంటారు. తమ్ముడు పేపర్లో ప్రకటనలు కూడా ఇచ్చాడు" చెప్పాడు రాఘవ. "అసలు ఆయన భూమి మీద ఉన్నారో లేదో.." మనసులో అనుకుంటూ పైకే అనేసింది.

మరో నెల గడిచింది. సదాశివం జాడలేదు. శాంతి తీవ్రంగా జ్వరానికి లోనైంది. పిల్లాడికి ఇనెక్షన్ సోకుతుందన్న భయంతో లావణ్య అత్తగారి దగ్గరకి రాలేదు. రాఘవే తల్లికి దగ్గరగా ఉండి చూసుకుంటు న్నాడు.

తనకి జ్వరం వస్తే రాత్రింబవళ్లు మేల్కొని తల్లి సేవలు చేసిన రోజులు గుర్తుకొచ్చాయి అతడికి. వాలు కుర్చీవేసుకొని అందులోనే పడుకున్నాడు రాఘవ. ఎందుకో భయం అన్పించి తమ్ముడికి ఫోన్ చేశాడు. విషయం విని."పి.ఎఫ్ పెట్టాను అన్నయ్యా.. డబ్బులు చేతికి రాగానే అమ్మకి పూర్తిగా బాడీ చెకప్ చేయిద్దాం. మీ మరదలు వసుంధర కూడా పాజిటీవ్‌గానే ఉంది. నువ్వేం బెంగపెట్టుకోకు పైసలు తీసుకొని మేం వచ్చేస్తాం.." చెప్పాడు. సరిగ్గా అదే సమయంలో ఒక మెసేజ్ వచ్చింది. అది తల్లి ఫోన్‌కు. అప్రయ త్నంగా ఫోన్ చేతికి తీసుకొని మెసేజ్ ఓపెన్ చేశాడు.

"బావున్నావా శాంతీ.. ఇంట్లో నుండి బయటకి వచ్చాక మళ్లీ వెనక్కి రాబుద్ధి కాలేదు. మన ఇద్దరి పోషణ పిల్లలకు కష్టం అన్పించింది. నీ కన్నా ఇంట్లో పని వుంది. నాకేం పని ఉంది.? నేను 'టీ' అడిగినప్పు డల్లా ఇందాకే తాగావ్ కదా? అని నువ్వు అనడం 'అబద్దం' అని నాకూ తెలుసు. నాకూ అబద్దం ఆడాలి అన్పించి 'అన్నం' తిన్నా కదా.. అని కొన్నిసార్లు చెప్పాను. చెల్లుకి చెల్లు అయ్యింది కదా? నేను భోజనం చెయ్యకుండా మతిమరుపు పేరుతో నటిస్తున్నానని అర్థమై.. నన్ను ఎలా కన్విన్స్ చేయాలో తెలియక ఒకసారి రామచంద్రని పిలిపించి నాకు నువ్వు టిఫెన్ ఏర్పాటు చేయడం నాకు తెలుసు. మన ఇద్దరిని భరించడం పిల్లలకు కష్టం అని నాకూ అర్థమైంది. అందుకే బయటకు వచ్చేశాను. రైల్వే స్టేషన్‌కు వెళ్లి కన్పించిన రైలు ఎక్కాను. అది పోయినంత దూరం వెళ్లాను. నన్ను గమనించిన ఒక పెద్దమనిషి ఎక్కడికి వెళ్లాలని అడిగాడు. జీవితం ముగించాలని 'కాశీ'కి అని చెప్పాను. ఏమను కున్నాడో ఏమో తానే దగ్గరుండి ఒక రైలు ఎక్కించాడు. కాశీలో దిగాక మళ్లీ ఎక్కడికి ఎలా పోవాలో తెలియలేదు.

గంగలో మునకేశాను. కడుపులోకి నీళ్లు వెళ్లాయి. కళ్లు మూతలు పడ్డాయి. కళ్లు తెరిచాక హాస్పిటల్ బెడ్ మీద ఉన్నాను. కొన ఊపిరితో ఉన్న తెచ్చి హాస్పిటల్‌లో చేర్చారట. ఇక్కడే నా కథ మరో మలుపు తిరిగింది.

నా పక్క బెడ్ మీద ఉన్న వ్యక్తిది ప్రింటింగ్ ప్రెస్సేనట. అందులోనూ అతడు తెలుగు వాడు. ఏదో ఫుడ్ పాయిజన్ అయ్యి అతడు కూడా ఆ హాస్పిటల్లో నే చేరాడు. నాకు గుర్తు ఉంది చెప్పాక నన్ను తనతో తెచ్చేసుకున్నాడు. వైద్యంకూడా చేయించాడు. తెలుగు డి.టి.పి నేర్పించడమే కాకుండా ప్రూఫ్‌రీడర్‌గా పెట్టుకున్నాడు. ఇరవై వేలు జీతం ఇవ్వడానికి సిద్ధమయ్యాడు. శాంతీ.. నేను వచ్చి నిన్ను తెచ్చేసుకుంటాను. కోడలు దయతో 'టీ' తాగాల్సిన పని లేదు. నో ప్రాబ్లమ్ లీటర్ పాలు తీసుకో మనం కట్టేదాం.

నేను అడిగేది రోజుకు రెండు మూడుసార్లే కదా?మాటి.. మాటికి చెయ్యడానికి నీకు ఇబ్బంది అయితే ప్లాస్కో వాడుదాం. ప్రతి సారి టీ ఫ్రెష్‌గా పెట్టివ్వమని వేధించనులే. మన ఖర్చులూ ఇంటి అద్దెకు పోను ఐదారు వేలు మిగుల్తాయి. పెద్దాడి ఫోన్ నెంబర్‌కు ఫోన్ పే చేద్దాం. పాపం వాడికి చాలా అప్పులు ఉన్నాయి కదా? ఆఖరిగా ఒక మాట ఈ మెసేజ్ చూసిన వెంటనే డిలీట్ చెయ్యి. రాఘవ చూస్తే బాధ పడతాడు– నీ సదాశివం రాఘవ కళ్లలో నీళ్లు తిరిగాయి.

మంచం మీద వున్న తల్లిని చూస్తూ.. "అమ్మా.. అమ్మా.." అని కదుపుతూ.. "నాన్న బతికి ఉన్నా డమ్మా.. వస్తున్నాడమ్మా.." అని తట్టి లేపాడు. తల్లిలో ఎంతకీ కదలిక లేకపోవడంతో "అమ్మా.. "అని పెద్దగా అరిచాడు. ఆ కేకకు పక్క గదిలో ఉన్న లావణ్య ఒక్క ఉదుటన బయటకు వచ్చింది. అప్పటికే ఆమెకి అర్థమైంది. తన అత్తగారు లోకం విడిచి పోయారని.

వచ్చేవారం కథ..

కలకానిది విలువైనది

– జె. రమాదేవి

భారతగడ్డపై మరోసారి కామన్వెల్త్ గేమ్స్..

క్రీడాప్రపంచంలో మూడో అతిపెద్ద క్రీడోత్సవం కామన్వెల్త్ గేమ్స్‌కు మరోసారి ఆతిథ్యమివ్వటానికి భారత్ సన్నాహాలు ప్రారంభించింది. మరో ఐదేళ్లలో జరిగే 2030 గేమ్స్ ఆతిథ్య రేస్‌లో నిలిచింది.

ప్రపంచంలోనే అత్యధిక యువజన జనాభా కలిగిన భారత్... ప్రధానంగా క్రీడారంగంపైన దృష్టి కేంద్రీకరించింది. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని భారత ప్రభుత్వం క్రీడారంగంలో సమూల మార్పులతో పాటు స్థిరత్వం కోసం క్రీడాపాలనా బిల్లును తీసుకురావడంతో పాటు 2036 ఒలింపిక్స్‌తో సహా పలు అంతర్జాతీయ క్రీడోత్సవాలను నిర్వహించడం ద్వారా తన సత్తాను ప్రపంచానికి చాటి చెప్పడానికి చర్యలు చేపట్టింది. 2036 ఒలింపిక్స్‌కు ఆతిథ్యమివ్వటానికి పోటీలో దిగడంతో పాటు, 71 దేశాలు తలపడే కామన్వెల్త్ గేమ్స్‌కు మరోసారి ఆతిథ్యమివ్వాలని నిర్ణయించింది. 2030 కామన్వెల్త్ గేమ్స్‌ను నిర్వహించడం ద్వారా తన నిర్వహణ సామర్థ్యాన్ని, ప్రపంచ ప్రమాణాలతో కూడిన అత్యాధునిక క్రీడామౌలిక సదుపాయాలను ప్రపంచం ముందు ఉంచాలని నిర్ణయించింది.

భారత ఒలింపిక్స్ సంఘం ఆమోదం

మరో ఐదేళ్లలో జరిగే కామన్వెల్త్ గేమ్స్‌ను భారత గడ్డపైన నిర్వహించాలన్న ప్రభుత్వ ఆలోచనకు భారత ఒలింపిక్స్ సంఘం సానుకూలంగా స్పందించింది. ఆతిథ్యం కోసం మిగిలిన దేశాలతో పాటు భారత్ సైతం బరిలో నిలవటానికి ఆమోదం తెలిపింది. 71 దేశాలకు చెందిన 7వేల మంది అథ్లెట్లు తలపడే కామన్వెల్త్ గేమ్స్‌ను అత్యంత సమర్థవంతంగా నిర్వహించగలిగితే, 204 దేశాలకు చెందిన 10వేల మంది అథ్లెట్లు పోటీపడే 2036 ఒలింపిక్స్ నిర్వహించే అవకాశాన్ని సైతం దక్కించుకోవచ్చునని ఆశపడుతోంది. గతంలో 2010లో నిర్వహించిన కామన్వెల్త్ గేమ్స్‌తో పలు రకాల అపవాదులను మూటగట్టుకొన్న భారత్ 2030 గేమ్స్‌ను మాత్రం ఎలాంటి వివాదాలకు తావులేకుండా నిర్వహించాలన్న పట్టుదలతో ఉంది.

మూడో అతిపెద్ద క్రీడలు

అంతర్జాతీయస్థాయిలో నాలుగేళ్లకోమారు జరిగే అంతర్జాతీయ క్రీడోత్సవాలు పలు రకాలు. వీటిలో ఒలింపిక్స్ మాత్రమే అతిపెద్ద క్రీడలుగా గుర్తింపు పొందాయి. ఆసియాఖండ స్థాయిలో జరిగే ఆసియాక్రీడలు కేవలం 45 దేశాలకే పరిమితమైతే, 71 దేశాలు పోటీపడే అలనాటి బ్రిటీష్ పాలిత దేశాల కామన్వెల్త్ గేమ్స్‌ను మూడో అతిపెద్ద క్రీడలుగా పరిగణిస్తున్నారు. రవి అస్తమించని ఒకనాటి బ్రిటీష్ పాలిత దేశాల నడుమ నాలుగేళ్లకోసారి జరిగే క్రీడల పండుగే కామన్వెల్త్ గేమ్స్. 1934లో బ్రిటీష్ ఎంపైర్ గేమ్స్ పేరుతో ప్రారంభమైన ఈ క్రీడలు కాలానుగుణంగా తన పేరును, రూపురేఖలను మార్చుకొంటూ వచ్చాయి.

1934-1950 మధ్యకాలంలో బ్రిటీష్ ఎంపైర్ గేమ్స్ పేరుతో జరిగిన ఈ క్రీడలను 1954 నుంచి 1966 వరకూ బ్రిటీష్ ఎంపైర్ కామన్వెల్త్ గేమ్స్‌గా పిలిచారు. ఆ తర్వాత 1970-1974 మధ్యకాలంలో బ్రిటీష్ కామన్వెల్త్ గేమ్స్‌గా పేరు మార్చారు. చివరకు 1978 నుంచి కామన్వెల్త్ గేమ్స్ గా పేరు ఖాయం చేశారు. 1934 నుంచి 2022 వరకూ జరిగిన మొత్తం 22 కామన్వెల్త్ గేమ్స్‌లో ఇంగ్లండ్, స్కాట్లాండ్, ఆస్ట్రేలియా, కెనడా లాంటి దేశాలు మాత్రమే ఆధిపత్యం చెలాయిస్తూ వచ్చాయి. కామన్వెల్త్‌కే జనాభాపరంగా అతిపెద్ద దేశంగా ఉన్న భారత్ మాత్రం పతకాల పట్టికలో మొదటి రెండుస్థానాలలో నిలవటానికి పోరాటమే చేస్తూ వస్తోంది.

గోల్డ్ కోస్ట్ గేమ్స్‌లో పతకాల పంట

ఆస్ట్రేలియాలోని గోల్డ్ కోస్ట్‌లో ముగిసిన 2018 కామన్వెల్త్ గేమ్స్‌లో భారత్ అంచనాలకు మించి రాణించి పతకాల పట్టిక మూడోస్థానంలో నిలవడం ద్వారా సరికొత్త రికార్డు నెలకొల్పింది. మొత్తం 221 మంది అథ్లెట్లతో 15 క్రీడాంశాలలో పోటీకి దిగిన భారత్ 26 స్వర్ణాలతో సహా 66 పతకాలు సాధించింది. ఆస్ట్రేలియా, ఇంగ్లండ్ తర్వాతి స్థానాలలో నిలిచింది. గ్లాస్గోలో ముగిసిన 2014 కామన్వెల్త్ గేమ్స్‌లో కేవలం 15 స్వర్ణాలు మాత్రమే సాధించింది. భారత్ 2018 గేమ్స్‌లో 26 స్వర్ణాలతో సహా మొత్తం 66 పతకాలతో పతకాల పట్టికలో మూడోస్థానంలో నిలిచింది.

అహ్మదాబాద్ వేదికగా

2030 గేమ్స్ కు ఆతిథ్యమిచ్చే అవకాశం వస్తే అహ్మదాబాద్ నగరం వేదికగా పోటీలు నిర్వహించాలని భారత్ భావిస్తోంది. న్యూఢిల్లీతో పాటు భువనేశ్వర్ నగరాన్ని సైతం ప్రత్యామ్నాయ వేదికలుగా భారత క్రీడా మంత్రిత్వశాఖ నిర్ణయించింది. 2026 కామన్వెల్త్ గేమ్స్ క్రీడాంశాలలో చోటు దక్కని షూటింగ్, కుస్తీ, విలువిద్య అంశాలతో పాటు కబడ్డి, ఖోఖో, యోగా లాంటి దేశవాళీ క్రీడాంశాలను భారత గడ్డపై మరోసారి జరిగే క్రీడల్లో నిర్వహించాలని భావిస్తున్నారు. కామన్వెల్త్ గేమ్స్‌ను నిర్వహించే అవకాశం భారత్‌కు మాత్రమే దక్కాలని, అత్యుత్తమ స్థాయిలో గేమ్స్‌ను నిర్వహించడం ద్వారా 2036 ఒలింపిక్స్‌కు సైతం భారత్ వేదికగా నిలవాలని కోరుకొందాం.

కృష్ణారావు చాప్పరపు
సీనియర్ జర్నలిస్ట్, 84668 64969

ఆ దీపం వెలుగులో మనం నడుద్దాం!

ప్రమీలాతాయికి హైదరాబాద్‌లో ఘన నివాళి

హైదరాబాద్: ఇటీవల మాధ్యమాల ద్వారా రాష్ట్ర సేవికా సమితి పూర్వ ప్రముఖ సంచాలిక వందనీయ ప్రమీలా తాయి మేధే ఇక లేరన్న విషాద వార్త సేవికలకు చేరింది. అంతా దిగ్భ్రాంతికి గురయ్యాం. పెద్ద దిక్కును కోల్పోయామని సమితి తెలంగాణ ప్రాంత కార్యవాహిక శ్రీపాదరాధ నివాళి ఘటించారు. హత్యకాండ అనంతరం చేపట్టిన సేవా కార్య క్రమాలలో, ఇంకా సమితిద్వారా నిర్వహించిన అనేక కార్యక్రమాలు చూస్తే ఆమె సఫల నాయకత్వం ఎంత గొప్పదో మనకు అర్థమవుతుంది. ప్రమిలాతాయిజీ నిత్య ప్రేరణ కేంద్రంగా మనకందరికీ నిలిచిపోయి నారు. ఆ రకంగా వారు ఎప్పటికీ స్మృతులలో నిలిచే ఒక ప్రేమ ఆత్మీయత వాత్సల్యపూర్ణమైన అనుభూతి కలిగేది. ఏ పని చేసినా కూడా దానికి ఒక పద్ధతి ఉండేది అని అన్నారు. ఈరోజు తాయి భౌతికంగా లేరు కానీ, అందరి మనసులలో ఉన్నారు. భరతమాత పాదాల దగ్గర ఒక పుష్పంగా మిగిలి పోయారు. మనం సమితి కార్యక్రమాన్ని ఇంకా ముందు తీసుకుపోయి, మాతృమూర్తుల నిర్మాణం జరిగితే అది మనం వారికి సమర్పించేటటువంటి నిజమైన నివాళి అని అరుణ చెప్పారు.

రాష్ట్ర సేవికాసమితి అఖిల భారత ప్రముఖ కార్యవాహిక అన్నదానం సీతా గాయత్రి ప్రసంగిస్తూ,

వేదికపై డాక్టర్ అరుణ, శ్రీపాద రాధ, ప్రసంగిస్తున్నవారు అన్నదానం సీత, పాల్గొన్న సేవికలు

ప్రమీలాతాయి శ్రద్ధాంజలి కార్యక్రమం ఆగష్టు 17న భాగ్యనగర్‌లోని జాగృతి భవనంలో జరిగింది.

రాధ ప్రసంగిస్తూ, ప్రమీలాతాయి అప్రయత్నం గానే రాష్ట్ర సేవికా సమితికి దగ్గరయ్యారు. బాల్యం నుంచి రాష్ట్ర సేవికాసమితి సేవలో ఉండటం వల్ల ప్రముఖ సంచాలకులందరితో వారు కలిసి చాలా దగ్గరగా పనిచేశారు. ఇంకా 1990లో కశ్మీర్ ఉద్యమ సమయంలోనూ 2000,2001లో గుజరాత్‌లో భూకంపంవచ్చినప్పుడు, పంజాబ్‌లో మోగ ఉంటారు. ఈనాడు భౌతికంగా లేకపోయినా ఆమె మిగిల్చిన స్ఫూర్తి ఒక దీపంగా వారి చూపుతూనే మనకి మార్గదర్శనం చేస్తూ ఉంటారని రాధ చెప్పారు.

తెలంగాణ ప్రాంత సంచాలిక డాక్టర్ మాగంటి అరుణ మాట్లాడుతూ, ఇది చాలా బాధా తప్త హృదయాలతో జరుపుకుంటున్న కార్యక్రమం. మన మధ్యలో ఒక అత్యున్నతమైన వ్యక్తి, ఆదర్శమూర్తి, మాతృమూర్తి ప్రమీలాతాయి మనకి ఇక లేరంటే అది తట్టుకోలేనంతగా బాధించే విషయం. వారిని చూస్తే వందనీయ ప్రమీలాతాయి సేవికలందరికీ ఆఖరి సారిగా రాసిన ఉత్తరాలలోని రెండు విషయాలను వారికి మాట ఇచ్చిన తర్వాత కూడా పాటించలేక పోయాం. సభాముఖంగా నేను ఆ విషయాన్ని వినమ్రంగా తెలియజేస్తున్నాను. నాకోసం ఎవరు ఎదురు చూడవద్దు ఇది వారివాక్యం. ఎన్నోసార్లు అంటే వారికి మనసుకు అనిపించినప్పుడు చెయ్యి పట్టుకొని చెప్పేవారు. పర్యటన మానుకుని రావద్దు అనేవారు. ఎప్పుడు వెళ్తున్నావ్, ఎప్పుడు వస్తున్నావ్ అని పర్యటనకి వెళ్లేటప్పుడు అడిగేవారు. 25 జూలై పర్యటనకి బయలుదేరుతూ యథావిధిగానే వారిని కలవడానికి వెళ్లాను. ఎప్పుడు వస్తున్నావని అడిగారు. ఎనిమిది రోజుల్లో వచ్చేస్తాను అన్నాను. అప్పుడు వారు నా చేయి గట్టిగా పట్టుకున్నారు. ఏంచెప్పలేదు. ఆ స్పర్శతోటే అర్థం అయింది. ఎందుకంటే ఈసారి గురుపూజ ఉత్సవానికి వీల్‌చైర్‌లో కూర్చుని వచ్చే స్థితిలేదు. అయినప్పటికి ఇవాళ పౌర్ణమి ధ్వజానికి పూజచేస్తారా అని చిత్రాతాయి అడుగుచూ మనం జీవిస్తున్నది ఇందుకేకదా! వస్తానులే అని చెప్పి వచ్చారు. ఆ రోజే ఆఖరి ధ్వజప్రణామం. ఆఖరి రోజువరకు ప్రార్థన మానలేదు. వారు మంచం మీద పడుకొని శాఖప్రార్థన జరుగుతూఉంటే, గొంతు కలి పారు. దేశమంతటా కార్యకర్తలందరి కోరిక కనీసం ఒక్కసారి వారి సంస్మరణను మనం చేసుకోవాలి అని తన గొప్ప అనుభవాన్ని సభ ముందు ఉంచారు.

ప్రముఖ సంచాలిక బాధ్యత నుంచి ముక్తి అయిన తర్వాత 12 ఏళ్లపాటు ఒక సేవికగా సక్రియంగా ఉండడం, నాకు తెలిసి సర్‌సంఘచాలకులు ఎవరు

ప్రమీలా తాయి రాసిన లేఖలో కొన్ని విషయాలు

ప్రియమైన సేవికులకు సస్నేహ నమస్కారం. 2005, మార్చి ఒకటవ తేదీన నేను ఒక అభివాదన లేఖను రాశాను. అప్పుడు నాకు ప్రముఖ సంచాలిక బాధ్యత ఉంది. బాధ్యత మారినతర్వాత మరొక లేఖను ఈరోజు అనగా జనవరి 23 2013వ తేదీన నేతాజీ సుభాష్‌చంద్రబోస్ జయంతి నాడు తిరిగి రాస్తున్నాను. గత ఐదారు రోజులుగా జరుగుతున్న అస్థిర రాజకీయ పరిస్థితులు, డిసెంబర్ 16వ తేదీన జరిగిన రాక్షసమైన క్రూరమైన సిగ్గుతో తలదించుకోవలసిన సంఘటనల కారణంగా సమాజంలో అనేక రకాల భావోద్వేగములు కలుగుతున్నాయి. మనం అనేక రకాలైన కార్యక్రమాల ద్వారా సమితి కార్యాన్ని ముందుకు తీసుకువెళ్లవలసిన అవసరం కనిపిస్తున్నది. మనల్ని, మన సంఘటనను ఈ విధ్వంసక తుపాను,సునామీలనుండి రక్షించుకోవాలి. నా ఈ ఆవేదన మీ అందరి వేదన కూడా. సమాజ జీవనాన్ని సత్యాన్వేషణలోనూ ధర్మబద్ధంగా నీతి నియమాలకు అనుకూలంగా చేయడం, సంఘటన సూత్రంలో బంధించి ఉంచడమే మన జీవనకార్యం. దీనిని సఫలీకృతం చేద్దాం. మీ క్షమాశీలత కారణంగానే ఈరోజు వరకు పని చేయగలిగాను. చాలా ఎక్కువ పని చేయలేకపోయాను కానీ చేసిన దానికి సంతృప్తి కలిగినది. నేను చేసినంతవరకు ప్రామాణికంగా చేశాను. ఇది నా భాగ్యం. ఇంకొక విషయం. ఎక్కడా నా చిత్రపటం పెట్టకూడదు. ఒకవేళ పెట్టవలసి వస్తే ఓంకారం లేదా భారత మాతఫోటోపెట్టవచ్చు. ప్రచారికలు అందరూ పరస్పర సమన్వయంతో కార్యాన్ని ముందుకు తీసుకు వెళ్లగలరు. ఇది మీ అందరిపై ఆధారపడి ఉంది. మరొక్కసారి మీ అందరిని క్షమించమని కోరుతున్నాను. ఇంకా మంచి పనిచేసే అవకాశం వచ్చే జన్మలో కూడా ఇవ్వమని భారతమాతను వినమ్రంగా ప్రార్థిస్తున్నాను.

కూడా ఆ బాధ్యత తర్వాత అంతకాలం జీవించ లేదు. అలా వారితో సహవాసం నాకు లభించింది. మేమెవరైనా ప్రచారికులుగా రావాలంటే ఇంటికివెళ్లి మాట్లాడే బాధ్యత ప్రమీలాతాయికే ఉండేది. శిక్షావర్గకి వచ్చి, ఒకరోజు మా ఇంటికెళ్లారు. మా అమ్మ నాన్నలతో మాట్లాడడానికి. తిరిగి వచ్చిన తర్వాత ఒక విషయం చెప్పారు నాకు.

వందనీయ మోసేజీకి ఒక చిన్న కోరిక ఉండేది, వారికి అది తీరలేదు కానీ మోసేజీ కళ్లతో ఇవ్వాళ నేను నా దృశ్యం చూశాను అన్నారు. ఏంటి తాయిజీ అని అడిగాను. దక్షిణాది గృహిణులు వేకువ పూజ తరువాత తులసిపూజ చేశాక వాళ్ల మొహంలో ఉండే ప్రసన్నత అద్భుతంగా ఉంటుందనిపిస్తుంది అది చూడాలని మోసేజీ అనేవారు. ఇవాళ నేను మీ ఇంటికి వెళ్లివచ్చాను. నేను గేట్‌తీసి లోపలికి వెళ్తుంటే మీ అమ్మగారు తులసిపూజ చేసి వస్తున్నారు. తనకు కావలసినటువంటి ఆ గృహిణి అమ్మలో కనిపించింది అని చెప్పారు. తాయిజీ ఒక శకకర్త లాగా పనిచేశారు. మోసేజీ ఆలోచనలని పూర్తి దేశవ్యాప్తంగా తీసుకెళ్లారు. వ్యక్తిగత జీవితంలో వారు ఎలాంటి ఆనందం, సుఖం ఆశించకున్నా ఎవరి కోసమైతే కష్టపడి శ్రమ చేసి చదివించి పెంచి పెద్ద చేసిన ఇద్దరు తమ్ముళ్లు యుక్త వయసులో చని పోయారు. ఒక విధంగా చెప్పాలంటే నా అనే ఎవరు పెద్దగా మిగలలేదు. వారు అసలు వ్యక్తిగత జీవితాన్ని గురించి ప్రస్తావించేవారు కాదు. ఎవరినైనా అక్కున చేర్చుకునే హృదయం వారిది అని చెప్పి ముగించారు గాయత్రి.

ఈ కార్యక్రమంలో జాతీయ మానవ హక్కుల కమిషన్ మెంబర్ విజయభారతి, ఎక్కా చంద్రశేఖర్, హైదరాబాద్‌లోని సేవికలు, సమితి కార్యకర్తలు పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు. ★

సంచార తెగల సంక్షేమ సమితి ఆధ్వర్యంలో విద్యా ప్రోత్సాహక పురస్కారం

భాగ్యనగర్: విద్యార్థినీ,విద్యార్థులు ఆత్మస్థయిర్యంతో ఉండాలని, నూన్యతాభావంతో ఉండరాదని ఎస్‌బీఐ సింగపూర్ మేనేజర్ ఫణి శ్రీనివాస్ అన్నారు. డిగ్రీ,పీజీ, ఇంజనీరింగ్, మెడిసిన్ చదివే సంచార తెగల విద్యార్థినీ, విద్యార్థులకు ఆగష్టు 17న భాగ్యనగర్‌లోని పెద్ద అంబర్‌పేట్ సంచార తెగల సంక్షేమ సమితి ఆవాసంలో జరిగిన విద్యా ప్రోత్సాహక పురస్కార కార్యక్రమంలో శ్రీనివాస్ గౌరవ అతిథిగా పాల్గొన్నారు.

వక్తగా ప్రముఖ యూట్యూబ్ ఛానల్ 'రాకాలోకం' ప్రచారకర్త రాకా సుధాకర్ ప్రసంగిస్తూ సంచార జాతుల వారు పూర్వకాలంలో సైనికులు, కళాకారులు, యుద్ధ సామాగ్రి తయారీదారులు అనే నాలుగు వర్గాలుగా ధర్మపరిరక్షకులుగా జీవనం సాగించేవారు. బ్రిటిష్ ప్రభుత్వం వీరిని నేరగాళ్ల వర్గంగా ముద్రవేశారని వాస్తవంగా వారు క్రిమినల్స్ కాదని, అసలైన స్వాతంత్ర్య సమరయోధులని సుధాకర్ అన్నారు. బ్రిటిష్‌వారు అమలు చేసిన 1871 క్రిమినల్ ట్రైబ్స్ యాక్ట్, ఆగష్టు 31,1952 డినోటిఫికేషన్ డే ప్రాముఖ్యతను వివరిం చారు. గౌరవ అతిథిగా విముక్త సంచార జాతుల అభివృద్ధి మండలి తెలంగాణ అధ్యక్షుడు పీటల స్వర్ణకుమార్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సంచార తెగల ప్రాంత సంయోజక్ సిద్ధి రాఘవేంద్ర, ప్రాంతప్రముఖ్ సువీర్, సభ్యులు పాల్గొన్నారు.

వీరముష్టి, బైలు కమ్మరి, మేదరి, బుడబుక్కల, దక్కలి, బేడ బుడిగ జంగం మొదలైన సంచార కులాల నుండి పాల్గొన్న 35 మంది విద్యార్థిని, విద్యార్థులకు నిర్వాహకులు ప్రశంసాపత్రాలు, కాలేజీ బ్యాగులు అందజేశారు. ★

మాతృఛాయ వార్షికోత్సవం

విజయవాడ: 1986లో విజయవాడలో ఒక చిన్న ఇంటిలో ఆరుగురు విద్యార్థులతో ప్రారంభమైన మాతృఛాయ ఆవాసం ప్రస్తుతం 52 మంది విద్యార్థులతో వృత్తి విద్య శిక్షణతో కూడిన విద్యను సొంతభవనంలో అందిస్తున్నది.

ఆవాసంలో పెరిగిన విద్యార్థులు ఇప్పుడు సమాజంలోని వివిధ రంగాలలో ప్రతిష్టాత్మక స్థానాలను దక్కించుకున్నారు.మాతృఛాయ బాలుర ఆవాసం నూతక్కిలో ఈ ఆగస్టు 17న జరిగిన వార్షికోత్సవంలో మకుటం శివ, బైరిశెట్టి మల్లికార్జున రావు, డాక్టర్ కెయస్‌యన్ చారి అతిథులుగా పాల్గొన్నారు. ముఖ్యవక్తగా ఆర్‌ఎస్‌ఎస్ దక్షిణమధ్య క్షేత్రప్రచారక్ భరత్ పాల్గొని మార్గదర్శనం చేశారు.

భక్తాగ్రేసరులు

అప్పయ్య దీక్షితులు

అప్పయ్యదీక్షితులు మొదటి పేరు వినాయక సుబ్రహ్మణ్యశర్మ. ముద్దుపేరు అప్పయ్య. అదే స్థిరపడిపోయింది. 'సర్వవేదుడు'గా ప్రసిద్ధులైన తండ్రి రంగరాజాధ్వరి ఆయన తొలి వేదగురువు. అప్పయ్య ఇరవై ఏళ్ల నాటికే అనేక శాస్త్రాలను ఒంటపట్టించుకున్నారు. వాదప్రతివాదాల్లో మేటి అనిపించుకున్నాడు. దేవ పితృ భూత తృప్తి కోసం క్రమం తప్పకుండా పంచయజ్ఞకర్మ నిర్వహించారు. అనేక గ్రంథాలు రాశారు. అవి భారతీయ తత్వవిచారణలో విలువైన వనరులుగా ఉన్నాయి. వందలాది మంది శిష్యులను తయారు చేశారు. కర్మభక్తిజ్ఞాన మార్గాలకు నెలవుగా, అపరశంకరులుగా మన్ననలు అందుకున్నారు. పాండిత్యంలో తనను ఓడించవచ్చిన ప్రఖ్యాత పండితుడు రత్నఖేట దీక్షితులును దీకొని ఆయన కుమార్తె మంగళనాయకిని వివాహమాడాడు. తమిళనేలపై పుట్టిన ఆయన 'ఆంధ్రత్వం ఆంధ్రభాషాచ.. నాల్పస్య తపసః ఫలమ్' అని తెలుగుభాషను కొనియాడారు.

కథ

విలువైన కానుక

ఒక చిన్న పల్లెటూరులో వినయ్, విశాల్, మంచి స్నేహితులు. ఇద్దరూ కలిసి బడికి వెళ్లేవారు.

వినయ్ ఉన్నతమైన కుటుంబంలో జన్మించాడు, విశాల్ నిరుపేద కుటుంబంలో పుట్టాడు.

వినయ్ ఖరీదైన బట్టలు వేసుకొనేవాడు. ఖరీదైన తిండి తినేవాడు. కానీ విశాల్ మధ్యాహ్నం ఒక్కోసారి భోంచేసేవాడు కాదు.

బడిలో ఒక ప్రత్యేకమైన రోజును ఏర్పాటు చేశారు. ఆ రోజు ఎవరికి తోచిన కానుకలు వారు తెచ్చుకొని ఒకరికొకరు పంచుకొని గౌరవించుకోవాలని ఒక నియమం పెట్టారు.

విద్యార్థులందరికీ అదొక నరదాగా తోచింది. బడిలో ప్రార్థన ముగిసిన తర్వాత అందరూ వరుసగా నిలబడ్డారు. ఇక మిగిలింది ఒకరికొకరు కానుకలు పంచుకోవడం.

వినయ్ పెద్ద చాక్లెట్ బాక్స్ తెచ్చాడు. అవి చాలా ఖరీదైనవి. కొందరు మిఠాయిలు.. మరి కొందరు బిస్కెట్స్ ... ఇలా ఎవరికి తోచినవి

పద్యం

పాలను గలిసిన జలములు
బాల విధంబుననే యుండు బరికింపంగా
బాల చవి జెఱుచు గావున
బాలసుడగువాని పొందు వలదుర సుమతీ

భావం : పాలలో కలిసిన నీళ్లు పాల మాదిరిగానే కనిపిస్తాయి. కానీ ఆ నీళ్లు పాల రుచిని పాడుచేస్తాయి. అలాగే దుర్మార్గుడిని చేరదీస్తే వాడు మంచివానిలా నటిస్తూ మంచి వారిని కూడా చెడగొడుతాడు.

శ్లోకం

అర్థాశ్చైవాది గమ్యన్తే,
సంఘాత్ బల పౌరుషైః ।
బాహ్యాశ్చ మైత్రీం కుర్వన్తి,
తేషు సంఘాత్ వృత్తిషు ॥

భావం : ఎవరి దగ్గర సామూహిక బలం, పురుషార్థాలు ఉంటాయో, వాళ్లకి ఎలాంటి ప్రయత్నం చేయకుండానే అన్ని కోరికలు తీరుతాయి. సంఘబద్ధమైన, అంటే సంస్థతో కలిసి జీవించేవారితో, సంఘానికి బయట ఉన్నవారు కూడా స్నేహం చేస్తారు.

జతపరచండి

ఇక్కడున్న పదాలకు పక్కనున్న పదాల్లో ఏవి సరిపోతాయో కనుక్కోండి.

డాండ్రోలజీ	కీటకాలు
ఎంటమోలజీ	జంతువులస్వభావం
మెట్రోలజీ	చెట్లు
ఎథోలజీ	విత్తనాలు
కార్పోలజీ	తూనికలు, కొలతలు

జవాబులు : డాండ్రోలజీ-చెట్లు, ఎంటమోలజీ-కీటకాలు, మెట్రోలజీ-తూనికలు, కొలతలు, ఎథోలజీ-జంతువులస్వభావం, కార్పోలజీ-విత్తనాలు

నిర్వహణ : నయనశ్రీ

శాస్త్రవేత్తలు



కణాదుడు

పరమాణు రహస్యాన్ని వైశేషిక తత్వచింతన ద్వారా ప్రపంచానికి చాటి చెప్పిన భారతీయుడు, అణు సిద్ధాంతకర్త కణాదుడు. డెమోక్రటీస్ 2400 సంవత్సరాల క్రితం ఈ పరమాణువునే "ఆటమ్"గా పేర్కొన్నారు. విశ్వంలో అణువు అనేది ఒకటి ఉంటుందన్న భావనను ప్రతిపాదించింది, ఆలోచనలు రేకెత్తించిన తొలి శాస్త్రవేత్త కణాదుడు. "కారణం – ప్రభావం" కార్యకారణ సంబంధం వల్లనే సర్వం సంభవమవుతుందని సిద్ధాంతీకరించారు. ఐన్‌స్టీన్ సాపేక్షతా సిద్ధాంతమైన ERmc 2 ప్రతిపాదనకు మూలాలు కణాదుడి సిద్ధాంతంలో ఉన్నాయి. డెమోక్రటీస్ కంటే నాలుగు శతాబ్దాలకు ముందే ప్రకృతిలోని ప్రతి పదార్థం సూక్ష్మకణాల మయం అని ప్రతిపాదించారు కణాదుడు.

జనరల్ నాలెడ్జ్

1. 'ఫ్లైయింగ్ సిక్' అనే బిరుదు కలిగిన భారత మాజీ అథ్లెటిక్ ప్లేయర్?
2. 'లౌడ్ స్పీకర్' కనుగొన్న శాస్త్రవేత్త?
3. నవ్వించే గ్యాస్ అని ఏ రసాయన పదార్థానికి పేరు?

జవాబులు : 1. మిల్కా సింగ్, 2. ఆల్వా ఎడిసన్, 3. నైట్రస్ ఆక్సైడ్

మెదడుకు మేత

ముళ్ల కంచెలో
మిఠాయి పొట్లం..
ఏమిటది?

జవాబు : జాజిపూలు

మంచిమాట

ముఖం మీద చిరునవ్వు
లేకపోతే అందమైన
దుస్తులు వేసుకున్నా
ముస్తాబు కానట్లే

వారు తెచ్చుకున్నారు.

విశాల్ మాత్రం ఖాళీ చేతులతో వచ్చాడు. ఉపాధ్యాయుడు పిలిచి "నువ్వేమీ తీసుకు రాలేదా?" అని అడిగాడు.

"తెచ్చాను సార్, మా నాన్న తీసుకొచ్చాడు" అన్నాడు. అంతలోపే విశాల్ తండ్రి ఒక సంచి తెచ్చి అక్కడ పెట్టాడు.

ఆ కుర్రాడు చాలా పేదవాడు కాబట్టి. సంచిలో ఏమి తెచ్చాడా? అని అందరూ ఆసక్తిగా చూశారు. అందులో నుండి మొక్కలు బయటికి తీశాడు విశాల్ తండ్రి. అందరూ ఆశ్చర్యపోయారు. "మేము పేదవాళ్లం, ఇవి తప్ప వేరే కానుకలు ఇచ్చుకోలేం. ఈ ప్రత్యేకమైన రోజు ప్రతి విద్యార్థి ఒక మొక్క నాటాలని నా కోరిక' అని విశాల్ అనగానే ఉపాధ్యాయులందరూ చప్పట్లు చరిచారు.

"నువ్వు తెచ్చింది మామూలు కానుక కాదు, చాలా విలువైనది, భావితరాలకు పనికి వచ్చే చక్కటి కానుక" అంటూ విశాల్‌ను దగ్గరకు చేరదీసి ఆ రోజు బహుమతికి ఎంపిక చేశారు. విశాల్ చాలా ఆనందపడ్డాడు. ★

వారఫలాలు

25-31 ఆగస్ట్ 2025

సింహంభట్ల సుబ్బారావు
6300674054

మేషం : అశ్విని, భరణి, కృత్తిక 1వ పాదం

రాబడి సంతృప్తికరంగా ఉంటుంది. ధార్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. స్వల్పశారీరక రుగ్మతలు ఇబ్బంది పెట్టవచ్చు. వాహనాలు, ఇళ్లు కొనుగోలు యత్నాలు కలసివస్తాయి. వ్యాపారులు కొత్త పెట్టుబడులు అందుకుంటారు. ఉద్యోగులకు ఉన్నత స్థితి. పారిశ్రామిక, రాజకీయవేత్తల శ్రమ ఫలిస్తుంది. కళాకారులకు కొత్త ఆశలు. 25,26 తేదీల్లో ఆకస్మిక ప్రయాణాలు. ఒత్తిళ్లు. కుటుంబ సమస్యలు. కనకధారా స్తోత్రాలు పఠించండి.

వృషభం : కృత్తిక 2,3,4 పాదాలు, రోహిణి, మృగశిర 1,2 పాదాలు

సన్నిహితులు, సోదరులతో కష్టసుఖాలు విచారిస్తారు. సేవాకార్యక్రమాలలో పాల్గొంటారు. కుటుంబంలో ఒత్తిడులు తగ్గవచ్చు. వ్యాపారుల శ్రమ ఫలిస్తుంది. తగినంతగా పురోగతి. ఉద్యోగులకు విధినిర్వహణ ప్రశాంత వాతావరణంలో గడు స్తుంది. రాజకీయ వేత్తలకు ఒక సమా చారం ఊరట నిస్తుంది. క్రీడాకారులు, వైద్యులకు శుభవార్తలు. 27,28 తేదీల్లో అనుకోని ఖర్చులు. ఆకస్మిక ప్రయాణాలు ఉండవచ్చు. సుబ్రహ్మణ్యాష్టకం పఠించండి.

మిథునం : మృగశిర 3, 4 పాదాలు, ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పాదాలు

రాబడి అవసరాలకు తగి నంతగా దక్కు తుంది. ఆప్తులనుంచి ఆశ్చర్యకరమైన విషయాలు తెలుసుకుంటారు. భూములు, వాహనాలు కొనుగోలు చేస్తారు. వ్యాపారులకు మరింతగా లాభాలు. ఉద్యోగులసేవలు మరింత విస్తృతమవుతాయి. రాజకీయవర్గాలు, పరిశోధకుల యత్నాలలో పురోగతి కనిపిస్తుంది. రచయితలు, క్రీడాకారులు చేజారిన అవకాశాలు దక్కించుకుంటారు. 27,28 తేదీల్లో బంధువిరోధాలు. దత్తాత్రేయ స్తోత్రం పఠించండి.

కర్కాటకం: పునర్వసు 4వ పాదం, పుష్యమి, ఆశ్లేష

ఆలోచనలు పరిపరివిధాలుగా ఉంటాయి. ఆకస్మికప్రయాణాలు. కుటుంబంలో ఒత్తిడులు. విద్యార్థులకు కొంత నిరాశ. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. శారీరకరుగ్మతలు. వ్యాపారులకు పెట్టుబడులు నిరాశపరుస్తాయి. ఉద్యోగులకు హఠాత్తుగా మార్పులు. రాజకీయ, పారిశ్రామిక వేత్తలకు పర్యటనలు వాయిదా. పరిశోధనలు, క్రీడాకారులకు ఒడిదుడుకులు. 28,29 తేదీల్లో శుభవార్తలు. ఆంజనేయ దండకం పఠించండి.

సింహం : మఖ, పుబ్బ, ఉత్తర 1వ పాదం

శుభకార్యాల నిర్వహణకు ఏర్పాట్లు చేసు కుంటారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. వ్యాపారులకు కొద్దిపాటి లాభాలు. ఉద్యోగులు ఉత్సాహంగానే గడుపుతారు. క్రీడాకారులు, కళా కారులకు కొత్త ఆశలు చిగురించి ముందడుగు వేస్తారు. రాజకీయవేత్తలకు కొత్త పదవులు రావచ్చు. 30,31 తేదీల్లో మానసిక ఆందోళన. ఆస్తి వివాదాలు. దక్షిణా మూర్తి స్తోత్రాలు పఠించండి.

కన్య : ఉత్తర 2, 3, 4 పాదాలు, హస్త, చిత్త 1,2 పాదాలు

దీర్ఘకాలిక సమస్యల నుంచి గట్టెక్కుతారు. దైవ కార్యాలలో పాల్గొంటారు. వ్యాపారులు విస్తరణ కార్య క్రమాలు చేపడతారు. ఉద్యోగులకు వ్యిధి నిర్వహణ ఆశాజనకంగా ఉంటుంది. పారిశ్రామిక వేత్తలు, కళా కారులు అనుకున్న విజయాలు సాధిస్తారు. రచయితలు కొత్త ఆశలతో ముందడుగు వేస్తారు. 26,27 తేదీల్లో అనారోగ్యం. స్నేహితులతో తగాదాలు. హయగ్రీవ స్తోత్రాలు పఠించండి.

తుల : చిత్త 3,4 పాదాలు, స్వాతి, విశాఖ 1,2,3 పాదాలు

పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. ఇంటి నిర్మాణ యత్నాలు సానుకూల. ప్రత్యర్థులను సైతం ఆకట్టు కుంటారు. వ్యాపారులకు మరింత ఉత్సాహ. ఉద్యో గులకు ప్రోత్సాహకరంగాఉంటుంది. పారిశ్రామిక, రాజకీయవర్గాలకు విశేష ఆదరణ. వైద్యులు, శాస్త్ర వేత్తలు సత్తా చాటుకునే సమయం. 29,30 తేదీల్లో బంధువులతో విభేదాలు. కుటుంబంలో గందర గోళం. నవగ్రహస్తోత్రాలు పఠించండి.

వృశ్చికం : విశాఖ 4వ పాదం, అనూరాధ, జ్యేష్ఠ

భూ వివాదాల నుంచి గట్టెక్కుతారు. ధార్మిక కార్య క్రమాలలో పాల్గొంటారు. కొత్త కాంట్రాక్టులు. పాత విషయాలు గుర్తుకువస్తాయి. వ్యాపారులకు కొత్త పెట్టు బడులు అందుతాయి. విస్తరణ కార్యక్రమాలలో పాల్గొంటారు. క్రీడాకారులు, కళాకారులకు ఉత్సాహ వంతంగా ఉంటుంది. 28,29 తేదీల్లో కుటుంబంలో ఒత్తిడులు. ప్రయాణాలు. శ్రీరామస్తోత్రాలు పఠించండి.

ధనుస్సు : మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1వ పాదం

అనుకున్న ఆదాయం సమకూరి అవసరాలు తీరతాయి. విద్యార్థుల యత్నాలలో కొంత పురోగతి. ఇంటి నిర్మాణయత్నాలు కలసివస్తాయి. కష్టానికి తగ్గ ఫలం. వ్యాపారులు భాగస్వాములతో కొత్త ఒప్పం దాలు. పారిశ్రామిక వేత్తలకు కొత్త ఆశలు. క్రీడా కారులు, రచయితలకు అంచనాలు నిజమవుతాయి. 25,26 తేదీల్లో మానసిక ఆందోళన. వృథా ఖర్చులు. దేవీస్తోత్రాలు పఠించండి.

మకరం : ఉత్తరాషాఢ 2,3,4 పాదాలు, శ్రవణం, ధనిష్ఠ 1, 2 పాదాలు

ఆదాయం మెరుగ్గా ఉంటుంది. దూరపు బంధు వులతో సంభాషిస్తారు. దైవకార్యాలలో పాల్గొంటారు. వ్యాపారులు ముందడుగు వేసి లాభాలు సాధిస్తారు. కొత్తపెట్టుబడులు సమకూరతాయి. ఉద్యోగుల పురోగతి. రాజకీయవేత్తలు, కళాకారులు గతంకంటే కొంత మెరుగైన పరిస్థితులలో గడుపుతారు. క్రీడా కారులు సత్తా చాటుకుంటారు. 25,26 తేదీల్లో సోద రులతో కలహాలు. అంగారక స్తోత్రాలు పఠించండి.

కుంభం : ధనిష్ఠ 3,4 పాదాలు, శతభిషం, పూర్వాభాద్ర 1,2,3 పాదాలు

సన్నిహితులు, సోదరులతో మరింత సఖ్యత నెల కొంటుంది. ఏ కార్యక్రమం చేపట్టినా విజయవంతమే. వ్యాపారులకు లాభాలు దక్కి మరింత విస్తరిస్తారు. ఉద్యోగులు సమర్థతతో విధులు చక్కబెడతారు. పారిశ్రామిక, రాజకీయవేత్తలకు సంతోషకరమైన సమాచారం. పరిశోధకులు, రచయితలకు ఒత్తిడులు తొలగుతాయి. 27,28 తేదీల్లో దూరప్రయాణాలు. శ్రీకృష్ణస్తోత్రాలు పఠించండి.

మీనం : పూర్వాభాద్ర 4వ పాదం, ఉత్తరాభాద్ర, రేవతి

కొత్త కాంట్రాక్టులు కొన్ని దక్కించుకుంటారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. బంధువుల ద్వారా ధనలాభ సూచనలు. వాహనయోగం. వ్యాపారులు ఆశించిన లాభాలు అందుకుంటారు. ఉద్యోగులకు విధుల్లో ఆటంకాలు అధిగమిస్తారు. రాజకీయవేత్తలకు విశేష గుర్తింపు లభిస్తుంది. కళాకారులు, రచయితలకు మంచి గుర్తింపు. 29,30 తేదీల్లో స్నేహితులతో కలహాలు. కుటుంబంలో ఒత్తిడులు. ఆదిత్యహృదయం పఠించండి.

పదరసం-528



ఆధారాలు

అడ్డం

1. ..గణపతిం భజే..ముత్తుస్వామి కీర్తన (3)
4. పార్వతి (2)
6. శుభం (3)
7. నీలాపనిందతో కలగేది..కలవరం (7)
8. గిరి తనయ (3)
10. వినాయకుడి యజ్ఞోపవీతం (3)
15. సత్యప్రమాణ వరసిద్ధి వినాయక క్షేత్రం (5)
17. పార్వతీపతికి ఇష్టమైన దళమట (3)
18. గణపతి జన్మనక్షత్రం (2)
21. ఈ మహాప్రాణి తలను గణేశ్‌కు అమర్చారు (2)
24. జమ్మి.. అటు నుంచి (2)
25. వెలగ (3)
26. శివసతి తరబడింది (3)

నిలువు

1. దక్షిణ హస్తానికి వ్యతిరేకం...(2)
2. త్రిశూలం... శివుని ఆయుధం (4)
3. సాత్రాజిత్ సంపాదించిన హారం (6)
5. రేగుచెట్టు.. ఒక క్షేత్రం (3)
9. మహాభారతానికి మరో పేరు (2)
11. గణపతి చెవులు ఇలాంటివి. కింద నుంచి (2)
12. విష్ణుదేవుడి వాహనం (4)
13. గణనాథుని అర్చించే పత్రి రకాల సంఖ్య (1)
14. నెమలి వాహనదేవుడు (5)
16. స్తుతి...కింద నుంచి (2)
18. అడ్డం ఇరవై ఒకటే (2)
19. దూర్వారం...గణపతికి అతి ఇష్టమైన పత్రి అట (3)
20. రావి చెట్టు (3)
22. శివయ్యను స్మరిద్దాం (2)
23. గుజ్జురూపుడిని చూసి నవ్వినవాడు (2)

పదరసం - 527 సమాధానాలు

1 వం	ద	2 నం	■	3 ని	4 శ	■	5 ఆ	ల	6 స్యం
దే	■	7 ద	8 శ	■	తం	■	ము	■	ద
మా	■	9 కం	క	10 ణం	■	11 వ	క్ష	■	నం
12 త	13 న	■	14 ము	ర	ళి	■	15 మా	ద్రి	■
16 రం	జ	నం	■	శ	■	17 బా	ల్య	■	18 వీ
■	రా	■	19 క	■	■	20 స	ద	21 నా	లు
22 పా	న	23 శా	ల	■	24 బా	ట	■	25 నా	నా
వు	■	26 ర	వ	ళి	■	■	27 న	డు	మా
■	28 సుం	ద	రం	■	29 అ	తి	వ	■	■
30 అం	కం	■	■	31 దు	త్త	■	32 తి	మి	రం

సినిమా రంగానికి కష్టకాలం!

ఓ పక్క పదిహేను రోజులుగా జరుగుతున్న సినీ కార్మికుల సమ్మె, మరో పక్క విడుదలైన ప్రతి చిత్రం పరాజయం కావడం... సగటు సినిమా ప్రేక్షకులను మెప్పించలేకపోతున్న దర్శక నిర్మాతలు... కార్మికుల కష్టానికి తగ్గ వేతనాలు ఇవ్వలేమంటున్న ఫిల్మ్ ఛాంబర్ కార్య వర్గం... వెరసి సినిమా రంగానికి ఇప్పుడు కష్టకాలం దాపురించినట్లయింది!.

తెలుగు ఫిల్మ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్‌లోని 24 యూనియన్ల కార్మికులు చేస్తున్న సమ్మెకు ఇవాళో, రేపో పరిష్కారం దొరక్క మానదు. ఫిల్మ్ ఛాంబర్, నిర్మాతల మండలి, సంబంధిత శాఖల మంత్రులు, చిరంజీవి వంటి వారంతా తమ వంతు కృషి చేసి దీనికి ఓ పరిష్కారం ఆలోచిస్తారు. మధ్యేమార్గంగా ఏదో ఒక నిర్ణయంతో సమ్మె విరమణ జరిగిపోతుంది. షూటింగ్‌లు తిరిగి మొదల వుతాయి. కానీ అది కాదు ఇప్పుడు ప్రధాన సమస్య. భారమైన సినిమా నిర్మాణం!

ఈ యేడాది ప్రథమార్ధంలో విడుదలైన సినిమాల విజయం వేళ్ల మీద లెక్కపెట్టదగింది. ద్వితీయార్ధంలో ఆ లోటు తీరుతుందని, స్టార్ హీరోల సినిమాలు అన్నీ ఒకదాని వెనుక వస్తున్నాయి కాబట్టి అంతా బాగుంటుందని సినిమా రంగానికి చెందిన వారు కలలు కన్నారు. 'తమ్ముడు'తో నితిన్ తిరిగి సక్సెస్ ట్రాక్ ఎక్కుతాడని అనుకున్నారు. పవన్ కళ్యాణ్ నటించిన 'హరిహర వీరమల్లు' విజయ సంకేతానికి నాంది పలుకుతుందని భావించారు. 'కింగ్ డమ్'తో విజయ్ దేవరకొండ ఎలాగైనా హిట్ అందుకుంటాడని నమ్మారు. కానీ వారందరి కలలు కల్లలు అయిపోయాయి. చిత్రం ఏమంటే... ప్రథమార్ధంలో చిన్న సినిమాలు కొన్ని విజయం సాధించాయి. కానీ గత నెలా పదిహేను రోజులుగా ఆ తరహా సినిమాలు సైతం ఆడటం లేదు. ఇలా వచ్చి అలా వెళ్లి పోతున్నాయి.

ప్రముఖ నిర్మాణ సంస్థలు నిర్మించిన సినిమా లకూ దిక్కులేకుండా పోయింది. భారీ ప్రచార ఆర్భాటాల నడుమ వచ్చిన 'హరిహర వీరమల్లు', 'కింగ్ డమ్' పరాజయంతో సినిమా రంగం కుదేలైపోయింది. ఆగస్ట్ 1న వచ్చిన విజయ్ సేతుపతి, నిత్యా మీనన్ డబ్బింగ్ మూవీ 'సార్ మేడమ్'ది అదే పరిస్థితి. ఇలాంటి సమయంలోనూ ఆగస్ట్ 15న వస్తున్న రెండు అనువాద చిత్రాలు 'కూలీ, వార్ 2' ఘన విజయం సాధిస్తాయని అంతా అనుకున్నారు. కారణం 'కూలీ' రజనీకాంత్ నటించిన సినిమా. పైగా దానిని డైరెక్ట్ చేసింది పరాజయమే ఎరుగని లోకేశ్ కనకరాజ్! రజనీకి తోడుగా తెలుగు వాడైన నాగార్జున అందులో విలన్‌గా నటించాడు. అంతేకాదు... సపోర్టింగ్ ఆర్టిస్టుల జాబితా చాలానే ఉంది. సో... 'కూలీ' రజనీకాంత్ గత చిత్రం 'జైలర్' స్థాయిలో బాక్సాఫీస్ బరిలో దుమ్ము రేపుతుందని అనుకున్నారు. తమిళనాట ఈ సినిమా కలెక్షన్స్ ఘనంగా ఉన్నాయనే ప్రచారం జరుగుతున్నా... వాస్తవానికి తెలుగులో ఈ సినిమా డిజాస్టర్‌గా మిగిలిపోయింది. నాగార్జున చేయాల్సిన పాత్రే ఇది కాదని తెలుగు వాళ్లు తేల్చేశారు.

ఇక 'వార్ -2' సినిమా కోసం బాలీవుడ్ వెళ్లిన ఎన్టీఆర్ ప్రయత్నం కూడా బెడిసి కొట్టింది. హృతిక్ రోషన్ పక్కన హీరో కాని హీరో పాత్ర చేసి ఎన్టీఆర్ తేలిపోయాడని లోకం కోడై కూస్తోంది. ఇటు నాగార్జున, అటు ఎన్టీఆర్ తీసుకున్న నిర్ణయాలు సరైనవి కావని విమర్శకులు అంటున్నారు. సరైన కథాబలం లేని సినిమాలలో ఎంత పెద్ద స్టార్స్ నటించినా ఉపయోగం లేదని ఈ రెండు సినిమాల ఫలితాలు నిరూపించాయని చెబుతున్నారు. చిత్రం ఏమంటే... ఈ రెండు సినిమాల తెలుగు హక్కుల్ని ఫ్యాన్సీ రేటుకు మన నిర్మాతలు కొనుగోలు చేసి... ఇప్పుడు భారీ నష్టాన్ని చవిచూస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆగస్ట్ నెలాఖరులో వినాయక చవితి కానుకగా రావాల్సిన రవితేజ 75వ సినిమా 'మాస్ జాతర' వస్తుందా? రాదా? అనే సందిగ్ధ పరిస్థితి ఏర్పడింది.

చీకటిలో చిరుదివ్వె 'మహావతార్ నరసింహ'

భారీ బడ్జెట్ సినిమాలు, స్టార్ హీరోల చిత్రాలు, కంటెంట్ బేస్డ్ మూవీస్ వరుసగా పరాజయాల బాట పట్టగా... దేశవ్యాప్తంగా చీకటిలో చిరుదివ్వెగా నిలిచిన ఏకైక చిత్రం 'మహావతార్ నరసింహ'. కన్నడంలో రూపుదిద్దుకున్న ఈ యానిమేషన్ సినిమా వివిధ భారతీయ భాషల్లో అనువాదమై దేశవ్యాప్తంగా జూలై 25న విడుదలైంది. ప్రారంభంలో పిల్ల కాలువ మాదిరిగా మొదలైన ఈ సినిమా ప్రస్థానం ఇప్పుడు మహానదిని తలపిస్తోంది.

గడిచిన ఇరవై రోజులలో ఈ సినిమా దాదాపు రూ. 250 కోట్ల గ్రాస్ వసూలు చేసింది. కేవలం రూ. 15 కోట్లతో నిర్మితమైన ఇది ఈ స్థాయి వసూళ్లు చేయడం ఓ రికార్డ్. భారతీయ సినిమా రంగంలో ఓ యానిమేషన్ మూవీ ఇంత భారీ విజయాన్ని అందుకోవడం ఇదే మొదటిసారి. నాలుగో వారంలోకి అడుగుపెట్టిన తర్వాత కూడా దేశ వ్యాప్తంగా ప్రధాన నగరాల్లో వారాంతంలో ఈ సినిమాకు 70 నుంచి 80 శాతం ఆక్యుపెన్సీ ఉండటం విశేషం. కనుచూపు మేరలో చెప్పుకోదగ్గ సినిమాలు ఏవీ లేకపోవడంతో అతి త్వరలోనే 'మహావతార్ నరసింహ' రూ.500 కోట్ల గ్రాస్‌ను వసూలు చేసేస్తుందని సినీ వ్యాపార వర్గాలు చెబుతున్నాయి. మరి మనవాళ్లు ఈ అనుభవాల నుంచి పాఠాలు నేర్చుకుంటారో లేదో చూడాలి.

– అరుణ, సీనియర్ ఫిల్మ్ జర్నలిస్ట్

జాతీయ భావాలను మేల్కొల్పే ఉత్తమ సాహిత్యం
మీరు తప్పక చదివి, పదిమందిచే చదివించదగిన పుస్తకాలు



వెల : ₹.300/-



వెల : ₹.100/-



వెల : ₹.400/-

వెల : ₹.200/-



వెల : ₹.150/-



వెల : ₹.499/-



వెల : ₹.50/-



వెల : ₹.200/-



వెల : ₹.300/-



వెల : ₹.100/-

వెల : ₹.499/-

వెల:₹.49/-



వెల :₹.450/-



వెల : ₹.499/-



వెల : ₹.125/-

పై పుస్తకములకు మరియు క్రొత్త, పాత నవయుగ భారతి ప్రచురణలకై సంప్రదించండి

ఫోన్ ద్వారా మీకు కావలసిన పుస్తకాలు తెలియజేయండి! రిజిష్టరు పోస్టులో అందుకోండి!!

సాహిత్య నికేతన్ : కేశవనిలయం, బర్కత్‌పురా. 040-27563236, 9290127329, 8179163138

వై.ఎం.ఐ.ఎస్. బిల్డింగ్, సిబిఐ ఆఫీస్ రోడ్, కోఠీ, హైదరాబాద్. 9440589722,

From: JAGRITI Telugu Weekly
Jagriti Bhavan, H.No.3-4-228/4/1, Lingampally,
Kachiguda, Hyderabad-500027; email: jagritiweekly@gmail.com

Publishing on Every Thursday; Posting on Every Friday & Saturday
Postal Regn. No. HSE/1052/2024-2026; RNI Regd. No. 3270/57.
Volume : 77 Issue : 44

G. PULLA REDDY
DEGREE & P.G. COLLEGE

(Affiliated to Osmania University)

MEHDIPATNAM, HYDERABAD - 28

Ph : 23513154

English Medium **Estd 1994** Co-Education

(A College Striving for Excellence in Quality Education)

COURSES OFFERED

B.Sc (M.S.Cs) (M.P.Cs) (M.E.Cs)

B.B.A

B.Com (Computers Applications)

M.Sc (Mathematics) (Physics)

WE HAVE : ✦ Well Equipped Labs & Library ✦ Qualified & Experienced Faculty ✦ Well Furnished Classrooms ✦ Campus Placements

For Details contact office between *10.00 A.M. & 5.00 P.M*

PRINCIPAL

Posting at BPC-IV Patrika Channel, Nampally, Hyd-01